ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 354 పేజీలు: 8+16 వెల: 6.50

ఆసుపత్రి నుంచి సైఫ్ అలీఖాన్ డిశ్చార్జి 5
మెఘా ఇంజినీరింగ్ 15 వేలకోట్ల పెట్టుబడులు 7

## వలసదారులపై ట్రంప్ కొరడా

### జన్మతః పౌరసత్వ చట్టం రద్దు

### ప్రవాస భారతీయులు సహా ఆందోళనలో 30 దేశాల ప్రజలు



**వాషింగ్టన్,జనవరి 21:** వలసదారులకు అమెరికా గడ్డపై పిల్లలు పుడితే ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం లభిస్తుంది. ఇపుడు అధ్యక్షుడుగా డొనాల్డ్‌ట్రంప్ పదవీస్వీకారంచేసిన వెంటనే మొట్టమొదటి చర్యగాజన్మతహా పౌరసత్వ హక్కు చట్టాన్ని రద్దుచేసారు. అక్రమ వసలదారులకు అమెరికాలోపుట్టే పిల్లలకు లభించే ఈ పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించదని ట్రంప్ స్పష్టంచేసారు. అయితేట్రంప్ తీసుకున్న ఈనిర్ణయం ప్రవాసభారతీయులపై ఎలాంటి ప్రభావంచూపిస్తుందని చట్టసవరణ సాధ్యమవుతుందా అన్నది ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రపంచంలోని 30కిపైగా దేశాలు ఈ చట్టాన్ని అమలుచేస్తుంటే ఇపుడు ట్రంప్ వచ్చినవెంటనే ఈ చట్టం రద్దుచేయడాన్ని పాలకవర్గాల్లోనే విమర్శలకు దారితీసింది. 1868లో చేసిన 14వ రాజ్యాంగసవరణ ఆధారంగా శరణార్థుల పిల్లలకు అమెరికా జన్మతఃపౌరసత్వాన్ని అందిస్తోంది. ఇప్పటివరకూ ఈప్రక్రియ నిరాఘాటంగాసాగింది. ట్రంప్‌జారీచేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో ఇపుడుబ్రేకులు పడానడయి. ట్రంప్ ఉత్తర్వులప్రకారం బిడ్డకు జన్మనిచ్చే సమయానికి తల్లితండ్రులు అమెరికా పౌరులు కాకపోయినా ఒకవేళ తండ్రి చట్టబద్ధంగా అమెరికాలో ఉన్నప్పటికీ >>2

తొలి పది ఫైళ్ల సంతకాలపై విమర్శల వెల్లువ 7

## భారీ ఎన్‌కౌంటర్ మరో 27 మంది మావోయిస్టులు హతం

### వణుకుతున్న ఛత్తీస్‌గఢ్ - ఒడిశా సరిహద్దులు

### మృతుల్లో అగ్రనేతలు చలపతి, బాలన్న, పలువురు కేంద్ర కమిటీ సభ్యులు

### మావోయిస్టు రహిత భారత్‌ను చూస్తాం: అమిత్‌షా



ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఓ మావోయిస్టు

**చర్ల, జనవరి 21, (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులు పరేషాన్‌లో పడ్డారు. వరుస ఎన్‌కౌంటర్లతో సతమతం అవుతున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 2026 కల్లా మావోయిస్టులను పూర్తిగా నిర్మూలిస్తామని ప్రకటించారు. అందుకు అణుగుణంగానే దండకారణ్యంతోపాటు మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో నిత్యం విస్తృత కూబింగ్ జరుగుతుంది. ప్రతిరోజు ఏదో ఓప్రాంతంలో ఎదురుకాల్పులు ఎన్‌కౌంటర్ల వార్తలు దేశ వ్యాప్తంగా సంచలనం కలిగిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వచర్యలు చూస్తుంటే ప్రభుత్వనిర్ధేశిత సమయంలోపే మావోల రహిత సమాజం చూడవచ్చా అన్న సందేహాలు సర్వత్రవ్యక్తమవుతున్నాయి. చత్తీస్‌గఢ్, ఒరిస్సా సరిహద్దులో భారీఎన్‌కౌంటర్ చత్తీస్‌గఢ్ ఒరిస్సా సరిహద్దులోని గరియాబంధ్‌జిల్లా అటవి ప్రాంతంలో ఆదివారం సాయంత్రం నుండి మంగళవారం వరకు మూడురోజులుపాటు >>2

లొంగిపోయిన నక్సలైట్లకు ప్రత్యేక కాలనీ 7

## పార్లమెంటు చట్టాలతో ప్రజాస్వామ్యం బలోపేతం

### అఖిల భారత స్పీకర్ల సదస్సులో గడ్డం ప్రసాద్ కుమార్



మంగళవారం పాట్నాలో జరిగిన అఖిలభారత స్పీకర్ల సదస్సులో గడ్డం ప్రసాద్ కుమార్, గుత్తా సుఖేందర్ రెడ్డి తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి21:** రాజ్యాంగ స్పూర్తికి అనుగుణంగా నడుచుకుంటూ తెలంగాణ ప్రజల సంక్షేమానికి ఉపయోగపడే చట్టాల రూపకల్పనకు కృషి చేస్తున్న తెలంగాణ శాసనసభ్యులను అభినందిస్తున్నట్లు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పేర్కొన్నారు. మనమందరం రాజ్యాంగ విలువలను పాటిస్తూ ఇదే విధమైన స్పూర్తిని కొనసాగిస్తూ ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పాట్నాలో జరుగుతున్న 85వ ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ (ఏఐపిఓసి) ఆయనహాజరయ్యారు. రాజ్యాంగ ఆవిర్భావం జరిగి 75 వసంతాలు అయిన సందర్భంగా రాజ్యాంగ విలువలబలోపేతానికి పార్లమెంట్, శాసనసభల తోడ్పాటు అంశంపై మంగళవారం ప్రసంగించారు. భారత రాజ్యాంగాన్ని అనుసరించి పార్లమెంట్ రూపొందించిన చట్టాలు దేశంలో ప్రజాస్వామ్య బలోపేతానికి తోడ్పడుతున్నాయి. తద్వారా దేశ ప్రజల హక్కులు రక్షించబడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం, వస్తు సేవలపన్నులతోపాటుగా విద్య, వైద్యం, సామాజిక న్యాయంవంటి అంశాలలోపార్లమెంట్ రూపొందించిన చట్టాలు ఈ దేశ పౌరులకు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, సమన్యాయం, సమానత్వంలు ప్రాథమిక అంశాలుగా రూపొందించిన భారతదేశ రాజ్యాంగం గత 75 సంవత్సరాలుగా ఈ దేశ ప్రజలకు >>2

## తెలంగాణలో యూనిలివర్ పెట్టుబడులు




మంగళవారం దావోస్‌లో యూనిలివర్ సిఇఒ హీన్ షూమేకర్‌తో చర్చలు జరుపుతున్న సిఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు

### కామారెడ్డిలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్

### బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్ ఏర్పాటుకు ఓకే

### దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో తొలి ఒప్పందం

### సంస్థ సిఇఒతో సిఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు

### దావోస్‌లోని తెలంగాణ పెవిలియన్‌లో సందడే సందడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి21:** పెట్టుబడులను ఆకర్శించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం స్విట్జర్‌లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం 55వ వార్షిక సదస్సులో అత్యంత కీలకమైన సమావేశాలకు సర్వసన్నద్ధమైంది. ఇందులో భాగంగా దావోస్‌లోని తెలంగాణ పెవిలియన్‌లో సందడి నెలకొంది. తెలంగాణ రైజింగ్ నినాదంతో రెండో రోజు (మంగళవారం) అనేక ఉత్తేజకరమైన, పెట్టుబడులకు ఆశాజనకమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ పెవిలియన్‌తో యూనిలివర్ ఇన్‌కార్పోరేషన్ (భారత్‌లో హిందుస్తాన్ లీవర్) కంపెనీ గ్లోబల్ సీఈవో హీన్ షూమేకర్, ఆ కంపెనీ చీఫ్ సప్లయ్ చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో సమావేశమయ్యారు. తెలంగాణలో వ్యాపార అవకాశాలు, పెట్టుబడులకు ఉన్న సానుకూలతలను చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతం అయ్యాయి. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసింది. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలివర్ ఒప్పందం కుదుర్చుకుంది. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్‌ను ఏర్పాటుకు అంగీకరించింది. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. మొత్తంగా తెలంగాణలో రెండు తయారీయూనిట్లను ఏర్పాటు చేసేందుకు యూనిలివర్ కంపెనీ ముందుకొచ్చింది. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలో పేరొందిన యూనిలీవర్ మన దేశంలో హిందూస్తాన్ లివర్ పేరిట వ్యాపార వ్యవహారాలు నిర్వహిస్తోంది. ఈ చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తెలంగాణలో ఉన్న వ్యాపార అవకాశాలనువివరించారు. దక్షిణభారత దేశంలో అన్ని రాష్ట్రాలకు తెలంగాణ వారధిగా ఉంటుందని, అనుకూల వాతావరణంతో పాటు తూర్పు పడమరన ఉన్న మిగతా రాష్ట్రాలకు ముఖద్వారంగా ఉంటుందని అన్నారు. పెట్టుబడులకు, పరిశ్రమల ఏర్పాటకు రాష్ట్రంలో ఉన్న అనుకూలతలను వారితో పంచుకున్నారు. తెలంగాణలో వినియోగ వస్తువులకు భారీ మార్కెట్ ఉందని, సులభతర వ్యాపార విధానాలు అదనపు బలంగా ఉంటాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2050 విజన్‌తో రాష్ట్ర ప్రభుత్వం >>2

## ఇక ప్రైవేట్ రాకెట్ తయారీ

### రూ.500 కోట్లతో స్కైరూట్ కంపెనీ ముందుకు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 21:** తెలంగాణలో ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో స్కైరూట్ కంపెనీ ఒప్పందం చేసుకుంది హైదరాబాద్‌కు చెందిన అంతరిక్ష సాంకేతిక రంగంలోని కంపెనీ స్కైరూట్ ఏరో స్పేస్‌తో దావోస్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేశారు. దావోస్‌లోని తెలంగాణ పెవీలియన్‌లో తెలంగాణ రైజింగ్ నినాదంతో రెండో రోజు పెట్టుబడులకు ఆశాజనకమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. స్కైరూట్‌తో కుదిరిన ఒప్పందం ప్రకారం తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్‌చ, టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు స్కైరూట్ కంపెనీ దాదాపు రూ.500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఒప్పందం పట్ల తన ఆనందం >>2

## కాళేశ్వరంలో నిబంధనలకు పాతర!



### ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావును గుచ్చిగుచ్చి ప్రశ్నించిన జస్టిస్ ఘోష్

### చాలా అంశాలకు తగిన రికార్డులు లేవని సమాధానం



**హైదరాబాద్, జనవరి21,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూచికత్తుపైనే బ్యాంకుల కన్సార్డియం కాళేశ్వరం కార్పొరేషన్‌కు అప్పులు ఇచ్చారని ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. మంగళవారం కాళేశ్వరం విచారణ కమిటి జస్టిస్ పిసిఘోష్ ముందు ఆయన హాజరై ఆయనమాట్లాడుతూ ఏటా రూ.13819 కోట్ల రూపాయలు వడ్డీతో పాటు అసలు కలిపి రుణాలు ఇచ్చిన సంస్థలకు తిరిగి చెల్లిస్తున్నామని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.7382 ప్రిన్సిపల్ అమోంట్‌కు రూ.6519కోట్ల వడ్డీ చెల్లించామని చెప్పారు. జస్టిస్ పిసిఘోష్ బడ్జెట్ కేటాయింపులపై కాళేశ్వరం కార్పొరేషనన ఆదాయ సమపార్జన మార్గలు వాటికి ఏర్పాటు చేసుకున్న నిబంధలు వంటి విషయాలపై ప్రశ్నలు వేసి సమాచారం రాబట్టేందుకు జస్టిస్ ప్రయత్నించారు. కొన్ని సందర్భాలలో ఐఎఎస్ అధికారి రామకృష్ణరావు సమర్పించిన అఫిడవి ట్‌ను కాగ్ నివేదికతో సరి చూసుకొంటూ జస్టిస్ పిసిఘోష్ పలు ప్రశ్నలు వేశారు. ప్రాజెక్టుకోసం 9 నుంచి 10.5 శాతం వడ్డీరేటుతో బ్యాంకుకన్సా ర్డియంలు ఇచ్చాయని ఆయన తెలిపారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఆదాయం సమకూర్చుకోవడానికి పారిశ్రామిక అవసరాలు తీర్చడం ద్వారా చేపడుతుందని ఆయన జస్టిస్ పిసిఘోష్ అడిగిన ప్రశ్నకు వివరించారు. రూ.7కోట్ల ఆదాయం ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టు నీటి నుంచి వచ్చిందని ఆయన తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధించిన ఆర్థిక పరమైన అంశాలు మంత్రిమండలిలో చర్చించకుండా, జివోలు రూపొందించకుండా అసెంబ్లీలో ప్రాజెక్టుపాలసీలు చర్చకుపెట్టకుండా బిజినెస్‌రూల్స్ పాటించకుండా ఏకక్షపక్షంగా నిర్ణయాలు చేశారా అని రామకృష్ణారావును ప్రశ్నించగా ఆర్థికపరమైన అంశాల్లో రికార్డులు నిర్వహించలేదని రామకృష్ణారావు వివరణ ఇచ్చుకున్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలపై >>2

## తొలి రోజు 4098 గ్రామసభలు సక్సెస్

### కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సిఎం, మంత్రులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి21:** రాష్ట్రంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి ప్రారంభమైన గ్రామ సభల్లో గతంలో ఈ పథకాలకు దరఖాస్తు చేసుకోనివారు కూడా ఇప్పుడు చేసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సహా పలువురు మంత్రులు స్పష్టం చేసారు. 21 నుండి 24 వ తేదీ వరకు జరుగుతున్న గ్రామ సభల నిర్వహణ, ప్రజల స్పందన, నాలుగు పథకాలకు సంబంధించి జిల్లా కలెక్టర్లతో మంగళవారం సాయంత్రం సచివాలయం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిలు ఈ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న ఇందిరమ్మ ఇళ్ల >>2

## కృష్ణానీటివాటా యధాతథం

### 71:29 వాటా కేటాయింపులకు పట్టుబట్టిన తెలంగాణ

### 50:50 నీటి పంపకం అంగీకరించబోమన్న ఎపి

### కృష్ణాబేసిన్‌దాటి నీటి తరలింపుపై అభ్యంతరం వ్యక్తంచేసిన రాహుల్‌బొజ్జా




మంగళవారం జరిగిన కృష్ణా యాజమాన్యబోర్డు సమావేశం

**హైదరాబాద్, జనవరి21,ప్రభాతవార్త:** కృష్ణా నీటివాటా యధాతథంగానే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలు 66:34 నిష్పత్తి ప్రకారం పంచుకోవాలని కృష్ణా నది యాజమాన్య బోర్డు చైర్మన్ అతుల్ జైన్ తెలిపారు. హైదరాబాద్‌లోని జలసౌధలో బోర్డుచైర్మన్ అతుల్‌జైన్ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంకు కెఆర్‌ఎంబి కార్యదర్శి రాయిపురే, సభ్యుడు శంఖుహ తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్‌బొజ్జా, తెలంగాణ ఇఎన్‌సి అనిల్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ ఇఎన్‌సి వెంకటేశ్వరరావు, ఇంజనీర్లు ఇతర ఉన్నతాధికారులు హాజరైనారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి వాటా, బోర్డు నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్వాహణ విషయంలో 2రాష్ట్రాల అభ్యంతరాలను కెఆర్ ఎంబి చైర్మన్ సమక్షంలో ఇరురాష్ట్రాల అధికారులు >>2

## ఘరానా మోసగాడు బుర్హానుద్దీన్ అరెస్టు

### పెద్దనాయకులు తెలుసని చెప్పి పలువురిని నిలువునా ముంచిన వైనం

### కబ్జాలు, బ్లాక్‌మెయిల్‌తో కోట్లల్లో వసూలు

### సిబిఐ, ఇడి అధికారిగా చెలామణి

### చివరికి కటకటాల వెనక్కి



బుర్హానుద్దీన్ (ఫైల్)

**మొయినాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పేరుగాంచిన పెద్ద పెద్ద నాయకులతో ఫంక్షన్‌లలో ఫోటోలు దిగి, ఈడి, ఐఎస్ ఆఫీసర్‌గా చలామణి అవుతు, వివిధ స్టేషన్‌లలో 12 కేసుల్లో ప్రధాన నింధితుడుగా ఉండి, న్యావాధినంటు ఫోటోలతో డిల్లికి రావాలంటు, నేను మీ తరుపున వాధిస్తానంటు, అమాయకులను బురిడి కొట్టిస్తు, మొయినాబాద్‌లో భూకబ్జా కేసులో 9 మందిని భెదిరించిన సంఘటనలో ప్రధాన నింధితుడు, ఓ ఐఎస్ పై ఉన్న కేసును డీల్ చేస్తానంటు 1.5 నగదు వసుళ్ళులకు పాల్పడిన బుర్హానుద్దీన్ అలీయాస్ బురాన్ అనే ఘరానా మోసగాడిని మంగళవారం మొయినాబాద్ పోలీసులు హత్యయత్నం కేసులో ముద్దాయిని అరెస్టు చేసి >>2




ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు మంగళవారం బిజెపి రెండో మేనిఫెస్టో విడుదల చేసిన దృశ్యం

# గ్రామసభలు సక్సెస్

>> మంజూరు, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు దాదాపు రూ.40 వేల కోట్ల రూపాయలు వ్యయం అవుతాయని వెల్లడించారు. దాదాపు పదేళ్ల తర్వాత రాష్ట్రంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నందున ఈ రెండు పథకాలకు అత్యధికంగా దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరి అనేది నిరంతర ప్రక్రియ అని, గతంలో దరఖాస్తు చేయని వారు ఈ గ్రామ సభలలో ఇవ్వొచ్చని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటికే వచ్చిన దరఖాస్తు దారుల్లో ఇల్లు లేని వారు, ఇళ్ల స్థలం ఉండి ఇల్లు లేని వారి జాబితా గ్రామ సభలలో తెలియచేయాలని, మరెవ్వరైనా దరఖాస్తు చేసుకోక పోతే తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్టు వివరించారు. ఇప్పటివరకు రేషన్ కార్డుల జారీకి సంబంధించి అర్హులైన వారి జాబితాను ప్రకటించలేదని, అన్ని దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన పిదప అర్హులైన వారిని ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. నేడు జరిగిన గ్రామ సభలు విజయవంతంగా జరిగాయని, ఇందుకు జిల్లా కలెక్టర్లను అభినందించారు. ఈ నాలుగు పథకాలకు సంబందించి స్వీకరించే దరఖాస్తులలో తప్పనిసరిగా దరఖాస్తుదారుల పేరు, ఆధార్ కార్డు నెంబర్, చిరునామా, ఇంటి అడ్రస్ తదితర వివరాలను తీసుకోవాలని అన్నారు. కాగా, మంగళవారం రాష్ట్రంలో 4,098 గ్రామాలలో గ్రామసభలను విజయ వంతంగా నిర్వహించినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

## విశాఖలో రూ. 800 కోట్లకు పైగా క్రికెట్ బెట్టింగ్

**విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త:** విశాఖలో క్రికెట్ బెట్టింగ్ల హద్దు మీరాయి. నగరంలో గడిచిన కొద్ది రోజులుగా 800 కోట్ల రూపాయలకు పైగా క్రికెట్ బెట్టింగ్ జరిగాయి అంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కొంతమంది పోలీసుల తెరవెనుక సహకారంతో విచ్చలవిడిగా ఈ బెట్టింగుల వ్యవహారం నడిచిపోతోంది. కొద్ది రోజుల కిందట క్రికెట్ బ్యాటింగ్లో ఓడిపోయిన ఒకరి నుంచి బుకీలు 48 లక్షల రూపాయలు డిమాండ్ చేశారు. ఆ మొత్తం చెల్లించకపోతే అసభ్య వీడియోలు బహిర్గతం చేస్తామంటూ వేధించడంతో వారు నగర పోలీస్ కమిషనర్ ను ఆశ్రయించారు. దీంతో బెట్టింగ్ బుక్ ఇలా డొంక కదిలింది. పోలీసులు రంగ ప్రవేశం చేయగా, దీని వెనక పెద్ద మాఫియా ఉన్నట్లు పోలీసులు గమనించారు. ఇందులో పారిశ్రామికవేత్తలు, ప్రముఖ రాజకీయ నాయకులు ఉన్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. దీంతో పోలీసులు యాక్షన్ లోకి దిగారు.

## పార్లమెంటు చట్టాలతో ప్రజాస్వామ్యం బలోపేతం

>> మార్గదర్శనం చేస్తున్నదన్నారు. భారత రాజ్యాంగ విలువలకు, మార్గదర్శకాలకు అనుగుణంగా తెలంగాణ శాసనసభ పనిచేస్తుందన్నారు. తెలంగాణ ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పనలో, వాటిని చట్టాలుగా ఆమోదించడంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఒక మోడల్గా ఉందన్నారు..మెజారిటీ ప్రజలకు సంబంధించిన వ్యవసాయం, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు, సామాజిక పథకాలు, మౌళిక వసతుల కల్పన వంటి కీలక అంశాలకు తెలంగాణ శాసనసభ ప్రాముఖ్యత ఇచ్చిందన్నారు. ముఖ్యంగా రైతుల భూ వివరాలకు ఉపయోగపడే భూ భారతి చట్టం, యువతకు సంబంధించిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వంటి చట్టాల రూపకల్పన ద్వారా తెలంగాణ శాసనసభ మెజారిటీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్నదని సగర్వంగా చెప్పగలనని పేర్కొన్నారు.రాష్ట్ర జనాభాలో మెజారిటీగా ఉన్న రైతుల ప్రయోజనం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం అధిక నిధులను కేటాయిస్తుందన్నారు. రైతు భరోసా పెంపు, రైతు భీమా అమలు ద్వారా రైతాంగానికి అండగా ఉందన్నారు. ప్రభుత్వ గురుకుల, ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మెస్ చార్జీలను భారీగా పెంచిందన్నారు. విద్యార్థులకు అందుతున్న సేవలను పర్యవేక్షించడానికి ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, ఉన్నతాధికారులు తరుచుగా గురుకుల పాఠశాలను తనిఖీ చేస్తున్నారని చెప్పారు. మహిళలను గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ బస్సులలో చిరు ఉద్యోగ, వ్యాపారాలు చేసే మహిళలు, విద్యార్ధినులకు ఉచిత ప్రయాణంతో ఆర్థిక భారం తగ్గిందన్నారు.రూ.500లకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ తో మహిళలకు గృహ నిర్వాహణ సులభమైందన్నారు. ఈ సదస్సుకు స్పీకర్తో పాటు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లేజిస్లేచర్ సెక్రటరీ వి నరసింహా చార్యులు, అధికారులు హాజరయ్యారు.

# వలసదారులపై ట్రంప్ కొరడా

>> శాశ్వత నివాసి కాకపోయినా పుట్టిన పిల్లలకు పౌరసత్వం రాదు. అలాగే తండ్రి శాశ్వత నివాసి అయినా తల్లి తాత్కాలిక వీసాపై నివాసం ఉంటున్నా ఇదే చట్టం వర్తిస్తుంది. అమెరికాలో నివసిస్తున్న ప్రవాసభారతీయుల సంఖ్య వేగంగాపెరుగుతోంది. 2024 చివరి నాటికి 5.4 మిలియన్లమంది ఎన్నారైలు అక్కడ నివసిస్తున్నారు. అమెరికా మొత్తం జనాభాలో సుమారు 1.47శాతంమంది భారతీయులే . వీరిలో 34శాతం మంది అమెరికాలో పుట్టినవారున్నారు. మిగిలినవారంతా వలసదారులే. ఈక్రమంలో ట్రంప్ నిర్ణయం భారతీయులపై ప్రభావం చూపిస్తుంది. తాత్కాలిక వీసాపై అమెరికా వెళ్లి గ్రీన్కార్డుకోసం వేచిచూస్తున్నవారికి పుట్టిన పిల్లలెవరికీ అమెరికా పౌరసత్వం లభించదు. ఈప్రభావం ఇపుడు భారతీయులకే ఎక్కువగా ఉంటున్నది. అమెరికాలో ఇపుడు భారతీయ తల్లితండ్రుల పిల్లలకు ఇప్పటిలా అక్కడి జన్మతఃపౌరసత్వంలభించదు. ఇప్పటికే గ్రీన్కార్డురాకుండా ఉన్న భారతీయ వలసదారులు వారి పిల్లలకు అక్కడి పౌరసత్వం రాకపోతే గ్రీన్కార్డు జారీప్రక్రియ మరింతజాప్యం అవుతుంది. అమెరికాలోజన్మించిన వారికి జన్మతఃపౌరసత్వం రాకపోతే వారికి 21 ఏళ్లు నిండిన తర్వాత తమ తల్లితండ్రులను అమెరికాకు తీసుకొస్తామని ప్రభుత్వానికి దరఖాస్తుచేసుకోలేరు. దీనివల్ల తల్లితండ్రులు భారత్లోపిల్లలు అమెరికాలో ఉండాల్సి వస్తుంది.

చట్టపరంగా చిక్కులు ఎదురవుతాయి. ఇక బర్త్టూరిజం అదృశ్యం అవుతుంది. పిల్లలకు అమెరికా పౌరసత్వం లభించే లక్ష్యంతో ఉన్నతస్థితిలోఉనన అనేకమంది భారతీయ వమిళలు డెలివరీసమయానికి అమెరికా వెళ్లిపోతుంటారు. దీనినే బర్త్ టూరిజం అంటారు. ఇకపై దీనికి బ్రేకులు పడుతున్నాయి. నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాపై అమెరికా వెళ్లిన భారతీయ విద్యార్థులకు జన్మించిన పిల్లలకు అమెరికా పౌరసత్వం అనేది ఇక లభించదు. అమెరికాలో ఉంటున్న విదేశీ విద్యార్థుల్లో ఎక్కువమంది భారతీయులే. ప్రత్యేకంగా ఇంజినీరింగ్, టెక్నాలజీ విబాగాల్లో ఎక్కువగా ఉంటారు. వీరిలో కొందరు ఇతర దేశాలవారిని అక్కడే వివాహంచేసుకుంటారు. ఇలాంటి వారు ఇకపై పిల్లల విషయంలో చాలాసమస్యలు ఎదుర్కొంటారు.

2011లో అమెరికా ఇమ్మిగ్రేషన్ మండలి విదలచేసిన వివరాలప్రకారం జన్మతఃపౌరసత్వం నిలిపివేస్తేప్రభావం అందరిపైనా పడుతుంది. అమెరికా ప్రజలు కూడా తమ పిల్లలు ఈదేశానికి చెందినవారే అని నిరూపించుకోవాలి. ట్రంప్ సంతకాలుచేసినా ఈ చట్టం రద్దుకు న్యాయపరమైన చిక్కులుంటాయి. రాజ్యాంగంలోని నిబంధనలు మార్చాలంటే సుదీర్ఘ ప్రక్రియ ఉంటుంది. అమెరికా రాజ్యాంగానిక సవరించాలంటే హౌస్, సెనేట్లోమూడింట రెండొంతుల మెజార్టీ ఓట్లు అవసరం. తర్వాత రాష్ట్రాల శాసనసభల్లో నాలుగింట మూడొంతులమెజార్టీ ఆమోదించాలి. కొత్త సెనేట్లో డెమొక్రాట్లకు 47 స్థానాలుంటే రిపబ్లికన్లకు 53స్థానాలున్నాయి. మరోవైపు హౌస్లో డెమొక్రాట్లకు 215 స్థానాలు రిపబ్లికన్లకు 220స్థానాలున్నాయి. ఈక్రమంలో రాజ్యాంగసవరణ అంతసులువేమీ కాదు.

# 27 మంది మావోయిస్టులు హతం

>> భద్రతా బలగాలు మావోయిస్టుల మధ్య భీకరపోరు జరిగింది..గరియాబంధ్ అటవి ప్రాంతంలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున సమావేశం అయ్యారన్న పక్కా సమాచారం చత్తీస్గఢ్ ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన డిఆర్జి కోబ్రా 207 సిఆర్ పిఎఫ్ స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ మావోయిస్టులే లక్షం సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.ఈ క్రమంలో మావోయిస్టుల స్థావరాన్ని చుట్టుముట్టి కాల్పులకు దిగారు.దీంతో భద్రతా బలగాలపై మావోలు సైతం కాల్పులు జరిపారు.ఇరువురి మద్య భీకరపోరు సాగింది.కాగా సోమవారం సాయంత్రానికి ఇద్దరు మాహిళా మావోయిస్టులు మృతిచెందగా ఓ జవాన్ కు గాయాలయ్యాయి.గాయపడిన జనాన్ హుటాహుటిన వైద్యా చికిత్సలకు తరలించారు.ఏకదాటిగా జరుగుతున్న కాల్పులతో మంగళవారం నాటికి మరో పద్దెనిమిది చినిపొయారు.ఇప్పటి వరకు ఇరవై మంది మావోయిస్టులు చనిపొయారని మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.ఈ ఆపరేషన్ లో వెయ్యి మందికి పైగా బలగాలు పాల్గొన్నాయి.మృతుల్లో ఐదుగురు అగ్రనేత లుమృతుల్లో ఐదుగురు అగ్రనేతలు ఉన్నట్లు పొలీసు అధికారులు గుర్తించారు.ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ ఇంచార్జీ ఒరిస్సా రాష్ట్ర కార్యదర్శి జైరామ్ ఆలియాస్ చలపతి కేంద్ర కమిటీ సభ్యుడు బాలన్న ( బాలకృష్ణ ) మనోజ్ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డుతోపాటు మరో ఇద్దరు అగ్రనేతలు ఉన్నట్లు సమాచారం కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి స్వస్థలం చిత్తూరు జిల్లా కాగా బాలన్నది వరంగల్ జిల్లా ఎన్ కౌంటర్ లో మృతిచెందిన వారి వివరాలు పొలీసులు గుర్తింపు పక్రియ పూర్తి అయితే మరింత సమాచారం తెలుస్తుంది.ఇప్పటి వరకు అగ్రనేతల వివరాలను రాయ్ పూర్ రేంజి డిఐజి అమ్రేశ్ వెల్లడించగా ఎన్ కౌంటర్ ఘటనను గరియాబంధ్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఒడిశా రాష్ట్రం నువాపాడ ఎస్పీ రాఘవేంద్ర గుండలా ఒడిషా డిఐజీ నక్సల్స్ ఆపరేషన్ ఆఖిలేశ్వర్ సింగ్ కోబ్రా కమాండెంట్ డిఎస్ కథైట్ పర్యవేక్షిస్తున్నారు.కొనసాగుతున్న ఆపరేషన్ మావోయిస్టు లేని ఇండియా గా సూస్తాం : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా2026 కళ్లా మావోయిస్టులను ఎరివేస్తామని మావోయిస్టులే లేని ఇండియాగా చూస్తారని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఎక్స్ లో ట్విట్ చేసారు.ఎన్ కౌంటర్ ఘటనపై ఆయన స్పందించారు.మావోలే లక్షంగా నిరంతరం ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు.సెర్చ్ ఆపరేషన్ లో పాల్గొన్న భద్రతా బలగాలకు అభినందనలు తెలిపారు.పొరు ఉధృతంచత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి..కేంద్ర ప్రభుత్వ సహాకారంతో చత్తీస్గఢ్ లో మావోయిస్టుల ఏరివేత పక్రియ నిరంతరం కొనసాగుతుందని డుబుల్ ఇంజన్ సర్కారుతో 2026 లక్షాన్ని పూర్తిచేస్తామని ఆపరేషన్ లో పాల్గొన్న భద్రతా బలగాలను అభినందనలు తెలుపుతూ మరింత ముందుకు సాగాలని పిలపునిచ్చారు.



మంగళవారం కర్ణాటకలోని బెలగావిలో జరిగిన సమావేశంలో ఖర్గేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ప్రియాంకగాంధీ

# కృష్ణానీటివాటా యధాతథం

>> చర్చించారు. ఈ మేరకు తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు సంబంధిత అంశాలను ప్రతిపాదించాయి. నాగార్జున సాగర్ డ్యాం నిర్వహణ, టెయిల్ పాండ్ లోని నాలుగు టీఎంసీల నీటి వినియోగం. శ్రీశైలం ప్లంజ్ పూల్కు మరమ్మత్తులు, ఆర్డీఎస్ ఆధునీకరణ, జల విద్యుత్ ఉత్పత్తి, సాగర్ ఎడమ కాలువ నష్టాలు, క్రాస్ లెవెల్స్ తదితర అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. అనుమతులు లేకుండాప్రాజెక్టులను నిర్మిస్తున్నారంటూ రెండు రాష్ట్రాలు చేసిన ఫిర్యాదులు, అభ్యంతరాలపై కూడా చర్చలో మాట్లాడారు. రాయలసీమ ఎత్తిపోతల, శ్రీశైలం కుడి కాలువ, ఆర్డీఎస్ కుడి కాలువ సహా ఇతర ప్రాజెక్టులపై తెలంగాణ అధికారులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. పాలమూరు రంగారెడ్డి, నారాయణపేట కొడంగల్, అచ్చంపేట ఎత్తిపోతల పథకాలతో పాటు కల్వకుర్తి సామర్థం పెంపు సహా జల విద్యుత్ ఉత్పత్తిపై ఏపీ ప్రభుత్వం తరపున అధికారులు అభ్యంతరాలను లేవనెత్తారు.టెలిమెట్రిక్ ఏర్పాటుపై ఇరు రాష్ట్రాల అభ్యంతరాలపై కూడా అతుల్జైన్ చర్చించారు. తెలంగాణ టెలిమెట్రిక్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసింది. జలాలు మళ్లింపును కట్టడి చేయడానికి 11చోట్ల వాటిని ఏర్పాటు అత్యంత ప్రాధన్యత కూడుకున్నదని తెలంగాణ కెఆర్ఎంబి చైర్మన్కు వివరించింది.కృష్ణాజలవివాదాలట్రిబ్యునల్ -2లో ఎలాగు తెలంగాణకు క్యాచ్మెంట్ ఏరియా పరిగణలోకి తీసుకొని 71శాతం నీటివాటా కేటాయించబోతుందని అంతవరకు 50శాతం నీటిని కేటాయించాలని నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్బొజ్జ కెఆర్ఎంబి చైర్మన్ అతుల్ జైన్ కోరారు. పరిస్థితిని బట్టి నీటివాటా పెంచుతామని కానీ 50శాతం నీటిని ఇవ్వలేమని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ఇఎన్సి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ కోరుకుంటున్నట్లు కృష్ణానదిలో చెరోసగం నీరు తీసుకోవడం అంగీకరించబోమని ఖరాఖండిగా తెలిపారు. ప్రాజెక్టుల వారిగా నీటిని 66:34శాతంగా పంపిణీ చేయాలని రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఈ నిర్ణయం ఉండాలని ఆయన సూచించారు. టెలిమెట్రిక్ విధానం ఏర్పాటుపై రాష్ట్రప్రభుత్వంకు తెలిపి వారంరోజల తరువాత కెఆర్ఎంబికి నిర్ణయం తెలుపుతామని చెప్పారు. శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించిన కేంద్రప్రభుత్వ సంస్థతో మోడల్ స్టడీస్ చేయించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మోడల్ స్టడీస్ ఫలితాలు వచ్చేవరకు వచ్చే సీజన్కు అవసరమయ్యే అత్యవసర మరమ్మతలు చేపడుతామని ఆంధ్రప్రదేశ్ ఇఎన్సి వెంకటేశ్వరరావు తెలిపారు.కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఏపీలోని విజయవాడకు తరలించాలని ఏపీ ఇఎన్సి వెంకటేశ్వర రావు కోరారు.

హైదరాబాద్లో ఇస్తున్నట్లుగానే అక్కడ కూడా ఉచితంగా కార్యాలయానికి ఉచిత వసతి ఇవ్వాలని బోర్డు చైర్మన్ సూచించారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానున్నట్లు ఏపీ ఇఎన్సి తెలిపారు.

**బేసిన్ అవసరాలు తీరాకే ఇతర బేసిన్లకు నీరు: రాహుల్బొజ్జా**

తెలంగాణలో కృష్ణానది పరివాహక ప్రాంతంకు అనుగుణంగా నీటిని కేటాయించాలని బ్రిజేష్కుమార్ తీర్పు వచ్చేవరకు కనీసం 50శాతం నీటిని కేటాయించాలని బేసిన్ అవసరాలు తీరాకే ఇతర బేసిన్లకు నీరు తరలించాలని కెఆర్ఎంబి చైర్మన్కు తెలిపామని ముఖ్యకార్యదర్శి రాహుల్బొజ్జ వివరించారు. సమావేశం ముగిసినవెంటనే ఆయన విలేకరులతోమాట్లాడినారు. కృష్ణా నదీ జలాల మళ్లింపు విషయాన్ని బోర్డు సమావేశంలో ప్రస్తావించాం. కృష్ణానదీ జలాల్లో 66:34 నిష్పత్తిపై నిరసన తెలిపాం. 66:34 కొనసాగిస్తూనే పరిస్థితుల్ని బట్టి పెంచే ప్రయత్నం చేస్తామని ఛైర్మన్ చెప్పారు. తెలంగాణలో కృష్ణా నదీ పరీవాహక ప్రాంతం 71శాతం ఉంది. పరీవాహక ప్రాంతంలో 71శాతం మేరకు వాటా ఇవ్వాలి. అంతవరకూ కనీసం చెరి సగం నీరు ఇవ్వాలి. 11 ప్రాంతాల్లో టెలిమెట్రీ ఏర్పాటు చేయాలని కోరాం. టెలిమెట్రీ కోసం ప్రభుత్వంతో చర్చించి వారంరోజుల్లో స్పందిస్తామని ఏపీ ఇఎన్సి చెప్పారు.

**నాగార్జున సాగర్పై కేంద్ర బలగాలను తొలగించాలి : ఇఎన్సి అనిల్కుమార్**

నాగార్జునసాగర్ నుంచి సీఆర్పీఎఫ్ బలగాలను ఉపసంహరించుకోవాలని కోరినట్లు తెలంగాణ నీటిపారుదల శాఖ ఇఎన్సి అనిల్ కుమార్ తెలిపారు. అలాగే సమావేశంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతుల అంశాన్ని ప్రస్తావించినట్లు వెల్లడించారు. డ్యామ్ స్లూయిజ్కు అవసరమైన మరమ్మతులు చేస్తామని కేఆర్ఎంబీ హామీ ఇచ్చిందని పేర్కొన్నారు.

# తెలంగాణలో యూనిలివర్ పెట్టుబడులు

>>ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళిక ప్రపంచంలో అత్యుత్తమంగా అందరినీ ఆకర్షిస్తుందన్నారు.దేశంలో యూనిలీవర్ తయారీ కేంద్రాలున్నప్పటికీ.. ఈ కంపెనీ తెలంగాణలో విస్తరించలేదు. దేశంలో అత్యధికంగా విస్తరణ అవకాశాలున్న వాటిపై దృష్టి సారించి, అటువంటి రంగాల్లోనే పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి కంపెనీ ప్రతినిధులతో తన అభిప్రాయాలను పంచుకున్నారు.స్పందించిన యూని లీవర్ సీఈవో తెలంగాణలో పామాయిల్ ఫ్యాక్టరీ, రీ ఫైనింగ్ యూనిట్ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని, కామారెడ్డి జిల్లాలో తగిన స్థలాన్ని కేటాయిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. యూనిలీవర్ బృందం బాటిల్ క్యాప్లను ఉత్పత్తి చేయడానికి కొత్త తయారీ యూనిట్ను ఏర్పాటు చేయడానికి అంగీకరించింది. యూని లీవర్ ఉత్పత్తులు ఎక్కువగా ద్రవ రూపంలో సీసాలలో అమ్ముడవుతున్నాయి. ప్రస్తుతం ఈ బాటిల్ క్యాప్ లను ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఏర్పాటు చేసే యూనిట్ వీటి కొరతను తీర్చనుంది. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎంఓ ప్రధాన కార్యదర్శి వి. శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఇన్వెస్ట్ మెంట్స్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

**సాంబానోవా కంపెనీతో సెమీ కండక్టర్ పెట్టుబడులపై శ్రీధర్బాబు చర్చలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ రెండో రోజున(మంగళవారం) వరుసగా వివిధ కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సమావేశమైంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు సాంబానోవా కంపెనీ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ సూ లే తో చర్చలు జరిపారు. ప్రధానంగా తెలంగాణలో సెమీ కండక్టర్ పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. కాలిఫోర్నియాకు చెందిన సాంబనోవా అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీ. ఏఐ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ అందించటంలో పేరొందిన సంస్థతో జరిగిన చర్చలు సానుకూలంగా ముగిశాయి. తర్వాత సప్లయ్ చైన్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఇనోవేషన్ రంగాల్లో ప్రఖ్యాత కంపెనీ ఎజిలిటీ లాజిస్టిక్స్ వైస్చైర్మన్ తారెక్ సుల్తాన్తో ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధరబాబు భేటీ అయ్యారు.తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించటంతో పాటు రైతుల ఆదాయాన్ని స్థిరంగా పెంచేందుకు ఇస్తున్న ప్రాధాన్యతలను మంత్రి ఈ సమావేశంలో వివరించారు. దావోస్లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వివిధ సదస్సులు, సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం బిజీబిజీగా గడిపింది. ఈసారి సమావేశాల్లో 'ఇండస్ట్రీస్ ఇన్ ఇంటిలిజెంట్ ఏజ్'అనే థీమ్ ను వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎంచుకుంది. శాస్త్ర సాంకేతిక అధునాతన పరిజ్ఞానానికి అనుగుణంగా పారిశ్రామిక వ్యూహాల మార్పు, పెరుగుతున్న ఇంధన అవసరాలు సమకూర్చుకోవాలనే ఇతివృత్తంతోనే రౌండ్ టేబుల్ సమావేశాలు, సెమినార్లు నిర్వహిస్తోంది.ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు, రాష్ట్రాల ప్రతినిధులతో పాటు ఆయా రంగాలు, పరిశ్రమలకు చెందిన నిపుణులు, పారిశ్రామికవేత్తలు దాదాపు మూడు వేల మంది ఈ సదస్సులో పాల్గొంటున్నారు. ఇటీవల అమల్లోకి వచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, పునరుత్పాదక ఇంధనం, పంప్డ్ స్టోరేజీ విద్యుత్తు ఉత్పత్తికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై దేశ విదేశాల్లో పేరొందిన కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. ఇంధన ఉత్పత్తితో పాటు హైదరాబాద్లో ఫోర్త్ సిటీ అభివృద్ధి, ఏఐ ఆధారిత ఐటీ సేవల విస్తరణ, అత్యాధునిక డేటా సెంటర్ల ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టేందుకు సంప్రదింపులు జరుపుతున్నాయి. ఈ నేపథ్యంలో దావోస్లో రెండో రోజున(మంగళవారం) పలు కంపెనీల సీఈవోలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారులు సమావేశమయ్యారు. అమెజాన్, యునిలివర్, స్కై రూట్ ఏరో స్పేస్, సిఫీ టెక్నాలజీస్ కంపెనీల ప్రతినిధులతో వేర్వేరుగా చర్చలు జరిపారు. అనంతరం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సారథ్యంలో వివిధ కంపెనీ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ప్రధానంగా ఐటీ, డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ టీమ్ చర్చలు జరుపుతోంది. ఈ సందర్భంగా పలు ఒప్పందాలు చేసుకోనుంది. గత ఏడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ. 40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్రానికి ఈసారి భారీ పెట్టుబడులు వస్తాయనే అంచనాలున్నాయి.

# బుర్హానుద్దీన్ అరెస్టు

>> రిమాండ్కు తరలించారు, అతని పై వివిధ స్టేషన్లలో ఉన్న కేసుల తీవ్రత దృశ్య రౌడిషీట్ ఓపెన్ చేసామని శంశబాద్ డిసిపి శ్రీనివాస్ అన్నారు, శంషాబాద్ డిసిపి, మొయినాబాద్ సిఐ పవన్కుమార్ రెడ్డి, పత్రికా సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని హత్యయత్నం కేసులో ముద్దాయి బుర్హానుద్దీన్ అలీయాస్ బురాన్ అనే వ్యక్తిని అరెస్టుచేసి తీగ లాగితే డొంక కదిలిందన్నారు, బురాన్ అనే వ్యక్తి పై వివిధ పోలీస్టేషన్లలో 12 కేసుల్లో నిందితుడిగా ఉన్న సయ్యద్ బుర్హానుద్దీన్ అయియాస్ బురాన్ అనేక నేరాలకు పాల్పడ్డాని అన్నారు, హత్యయత్నమ కేసులో అరెస్టుచేసి తీగలాగితే డొంక కదిలిందని నిందితిడి పై ఉన్న కేసుల తీవ్రతదృశ్య అతని పై రౌడిషీట్ ఓపన్చేశామన్నారు, పలువురు రాజకీయ నేతలతో పరిచయాలు ఉన్నట్లు ఫోటోలు దిగి వాటిని చూపించి బెదిరింపులు అమాయకులను బెధిరింపులకు గురిచేశారని, జనవరి 9వ తేదిన మొయినాబాద్ మండలంలోని తొల్కట్ట గ్రామంలో 6 ఎకరాల భూమిలోని అందాజ సమయం 11:30 గంటల సమయంలో హారమాన్ రఫీద్, సయ్యద్ నవాజొద్దీన్, భర్కత్తుల్ల ఖాన్, హసాన్ యాతమ్, సయ్యద్ బురానోధీన్, సోహేల్, ఓమర్ యతిమున్నావర్, మరియు మున్నా వీరందరు కలిసి అక్రమంగా ఫ్మా హౌజ్లో ప్రవేశించి అందులో నిద్రిస్తున్న వారి పై హాకీస్టిక్స్, క్రికెట్ బ్యాట్స్, రాడ్స్, బేస్ బ్యాట్స్తో హత్యాయత్నం దాడిచేసి వారి వాహనాలను ద్వంసం చేస్తు కాంపౌండ్ వాలును కూడ ద్వంసం చేశారన్నారు, ఈ ఘటన పై కేసు నమోదు చేసిన పోలీసులు సయ్యద్ బూరానొద్దీన్ అలియాస్ బూరాన్ను మొయినాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి అతని దగ్గర నుండి టెంజ్కారు, నెం ఎచ్ఆర్26.బికె 8999, ఒక క్రికెట్ బ్యాట్, ఐరన్రాడ్, 25 హాకీస్టిక్స్, స్వాదినం చేసుకొని రిమాండ్కు తరలించామని తెలిపారు, ముద్దాయి పై గతంలో 12 కేసులలో చీటింగ్ కేసులు టిపిడి నేరాలు, అక్రమంగా ఇతరుల భూములలోకి ప్రశేశించి వారిని బయపెట్టడం, నకిలీ పత్రాలను సృష్టించి బ్లాక్మెయిల్ చేయడం వంటి నేరాలకు పాల్పడడం జరిగిందన్నారు, నింధితుని పై గతంలో 12 కేసులు నమోదైనట్లు తెలిపారు, అతని పై ఉన్నటువంటి కేసులు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మైలార్ దేవరపల్లి, నార్సింగి, శంషాబాద్, రాజేంద్రనగర్, మైలార్ దేవరపల్లి, మొయినాబాద్, ఫలక్నామ, శంషాబాద్, రాజేంద్రనగర్, మంజారాహీల్స్లో పలు కేసులు నమోదైనట్లు తెలిపారు, గతంలో జనరల్ అకేషన్స్లో ముఖ్య నేతలతో కలిసి ఫోటోలు దిగి అమయకులను మోసం చేసిన సయ్యద్ బురనుద్దన్ , సిబిఐ, ఈడి, ఐఎస్ ఆఫీసర్గా చలామణిఅవుతున్న ఘరాణకేటు అన్నారు, సెంట్రల్ ఏజెన్సీలను కవచంగా చేసుకొని పెద్ద ఎత్తున మోసాలకు పాల్పడినాడని, నకిలీ ఈడి, నోటీసులు జారీ చేసి మీపై ఈడి కేసులు నమోదైనట్లు విచారణ కొరకు డిల్లీకి రావాలని, మీ తరుపున అడ్వకేట్గా వాదిస్తానని ఎన్నో అవతారాలు చూపించాడన్నారు, తోమ్మిది మందితో మొయినాబాద్లో భూకబ్జా విషయంలో భూ యజమానిని భేధిరించాడు, మరో కేసులో ఓ ఐఎస్ అధికారి పై ఉన్న కేసును డీల్ చేస్తానని 1.5 కోట్లు వసులు చేశాడు, బురాన్ అనే వ్యక్తి పై సైబరాబాద్ పరిధిలో 8 కేసులు హైద్రాబాద్ నగరంలో నాలుగు కేసులు నమోదైనా ఇప్పటి వరకు చర్జీషిట్ దాఖాలు కాలేదని, ఎట్టకేలకు సయ్యద్ బురాన్ పై రౌడిషీట్ ఓపెన్చేసిన రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్, బాధితుల పిర్యాదు మేరకు సయ్యద్ బురనుద్దిన్ పై కేసు నమోదుచేసి రిమాండ్ చేసిన రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్, మొయినాబాద్ సిఐ పవన్కుమార్ రెడ్డి.

## వారం - వర్జ్యం

తేది : 22-01-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
అష్టమి మ.3.19
స్వాతి రా.2.33
వర్జ్యం : ఉ.5.53-7.41
దు.మ.12.04-12.49
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా కొత్త విశేషాలేవీ చోటుచేసుకోవు. ఆరోగ్యం జాగ్రత్త.

**వృషభం:** పాత సమస్యలు కొత్త, కోణంలో తారసపడతాయి. స్త్రీలతో విభేదాలు ఏర్పడవచ్చు.

**మిథునం:**జమా ఖర్చులను ఎప్పటి కప్పుడు సరిచూసుకుంటారు. నేర్పుగా ఆర్థిక సర్దుబాట్లను చేసుకోగలుగుతారు.

**కర్కాటకం :** పుకార్లు ప్రచారంలో ఉంటాయి. వ్యక్తిగత హెూదాకు మాత్రం మచ్చఏర్పడదు.

**సింహం:**ఎడ్డెమంటే తెడ్డెమనే వారితో ముఖాముఖి చర్చించవలసిన రావడం నొప్పిగా పరిణమిస్తుంది

**కన్య :** రాబడి కన్నా ఖర్చులు అధికంగా ఉంటాయి. నూతన కార్యక్రమాలను వాయిదా వేయడం మంచిది.

**తుల :** వస్త్ర వ్యాపారస్తులు, ఫైనాన్స్ రంగంలోని వారు మెలుకువతో వ్యవహరించవలసి ఉంటుంది.

**వృశ్చికం:**మీ మనస్సులోని భావాలను ఇతరులకు తెలియని వ్వకండి. ఉద్యోగస్తులకు అనుకూలం.

**ధనుస్సు:** చిన్న చిన్న వివాదాలు చిలికి చిలికి గాలివానగా మారకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి

**మకరం:** పనులు నిదానంగా సాగినప్పటికీ ప్రయోజనాలు పదిలంగా ఉంటాయి. వస్తు సేకరణ.

**కుంభం:** భగవంతుని మీద భారం వేసి మీ శక్తికి మించిన నిర్ణయాలను అమలుచేస్తారు.

**మీనం :** ఇతరుల అతిజోక్యం వలన కుటుంబ కలహాలు ఏర్పడే సూచనలు. ఉన్నాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## కాళేశ్వరంలో నిబంధనలకు పాతర!

>> అత్యధికభాగం ఆర్థిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ప్రశ్నించింది. ప్రాజెక్టు డిజైన్లుబాధ్యతపై ప్రశ్నించగా అది పూర్తిగా ప్రభుత్వం బాధ్యత అని ఆయనతెలిపారు. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కోర్ కమిటి రికార్డులు లేవని కమీషన్ ముందు చెప్పారు. ప్రాజెక్టును తొందరగా కట్టారు కానీ నిబంధనలు పాతరేశారని జస్టిస్ వ్యాఖ్యానించింది.దాదాపు గంటన్నర పాటు రామకృష్ణారావును కమిషన్ విచారించింది. దాదాపు 24 ప్రశ్నలను రామకృష్ణను కమిషన్ చైర్మన్ పిసి ఘోష్ అడిగారు. గత జూలైలోనే విచారణకు రావాల్సిందిగా రామకృష్ణారావుకు కమిషన్ నోటీసులు ఇచ్చింది. అయితే అప్పట్లో బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఆ ప్రిపరేషన్లో ఉన్నందున విచారణకు రాలేనని రామకృష్ణ చెప్పారు. ఆయనకు కమిషన్ మినహాయింపు ఇచ్చి తిరిగి ఈరోజు విచారణకు రావాలని నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో మధ్యాహ్నం 2 గంటలకు కమిషన్ ఎదుట రామకృష్ణారావు హాజరయ్యారు. 2 గంటలకు ప్రారంభమైన విచారణ 3:45 గంటలకు ముగిసింది. బుధవారం నుంచి నిర్మాణ సంస్థలను ప్రశ్నించేందుకు నోటిసులు జారీచేశారు. నయయుగ బుధవారం, ఎల్ అండ్ టి గురువారం, ఆఫ్కాన్ శుక్రవారం హాజరు కావాలని నోటిసులు జారీచేశారు.

## ఇక ప్రైవేట్ రాకెట్ తయారీ

>> వ్యక్తం చేశారు. హైదరాబాద్కు చెందిన సంస్థ అత్యాధునిక సాంకేతిక రంగంలో విజయం సాధించటం గర్వంగా ఉందన్నారు. తెలంగాణకు చెందిన యువకులు ప్రపంచంలోనే అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించటంతో పాటు, రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చినందుకు అభినందించారు. స్కైరూట్ కంపెనీతో ప్రభుత్వ భాగస్వామ్యం అంతరిక్ష రంగంపై తమ వ్యూహాత్మక దృష్టిని చాటిచెపుతుందని అన్నారు.

త్వరలోనే హైదరాబాద్ ప్రైవేట్ రంగ అంతరిక్ష కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం మాకు సంతోషంగా ఉందని స్కై రూట్ కో ఫౌండర్ పవన్ కుమార్ చందన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్, హైదరాబాద్ రైజింగ్ లక్ష్య సాధనలో భాగం పంచుకుంటామని అన్నారు.



## దిల్‌రాజు సహా పలువురు సినీనిర్మాతల కార్యాలయాలలో ఐటి దాడులు

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు కార్యాలయాలతో పాటు నివాసాల్లో ఐటి అ ధికారులు దాడులు నిర్వహించారు. దిల్ రాజు సహ మరికొందరు నిర్మాతల ఇళ్లు, కార్యాలయాలలోనూ ఈ సోదాలు జరిగాయి. మంగ ళవారం ఉదయం మొదలైన ఐటి దాడులు రాత్రి వరకు కొనసాగాయి. దిల్‌రాజు ఇటీవల భారీ బడ్జెట్‌లతో పలు భాషల్లో సినిమాలు నిర్మించడం తెలిసిందే. ఆయనతో పాటు పుష్ప, మైత్రీ మూవీస్ సంస్థలు కూడా భారీ బడ్జెట్ సినిమాలు రూపొందించడం విదితమే. దీనికి సంబంధించిన లెక్కల్లో తేడాలు వున్నాయని అందిన సమాచారంతో 55 బృందాలతో ఐటి అధికారులు అన్నిచోట్ల ఏకకాలంలో దాడులు నిర్వహించారు. దిల్ రాజు సినిమాలను నిర్మించడంతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా చేస్తుండడం తెలిసిందే. దీ ంతో ఆయన రియల్ ఎస్టేట్ కార్యాలయాలతో పాటు సినిమాలకు సంబంధించిన కార్యాలయాలలోనూ ఐటి అధికారులు సోదాలు చేశారు. దిల్ రాజు సతీమణి వైఘా రెడ్డిని ఐటి అధికారులు కారులో బ్యాంకుకు తీసుకువెళ్లి లాకర్లను తెరిపించి అందులో వున్న వస్తువులను పరిశీలించారు. తనిఖీల తరువాత వైఘా రెడ్డిని ఐటి అధికారులు తిరిగి ఇంటికి తీసుకువచ్చారు. సినిమాలను రూపొందించిన సమయంలో వ్యాపార లావాదేవీలు జరిగిన సమయంలో వచ్చిన లాభా లకు సంబంధించి పలువు రు నిర్మాతలు ఐటి సవ్యంగా చెల్లించడం లేదని వచ్చిన అభియోగాలతో ఐటి అధికారులు ఈ దాడులు చేసినట్లు తెలిసింది. దిల్ రాజుతో పాటు పుష్ప 2 నిర్మాత నవీన్ యర్నేని నివాసంలోనూ ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. దీంతో పాటు మ్యాంగో మూవీ మేకర్స్ కార్యాలయంలోనూ సోదాలు జరిగాయి. జూబ్లీహిల్స్, మా దాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, బంజారాహిల్స్‌లలో ఐటి అధికారుల సోదాలు జరిగాయి. సోదాల సమయంలో ఆయా సంస్థలకు చెందిన ఉద్యోగులను ఒక దగ్గర కూర్చోపెట్టారు. బయటి వ్యక్తులను లోపలికి రానివ్వలేదు. ఈ సం దర్భంగా ఆయా ప్రాంతాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా ఐటి దాడులపై నిర్మాతలు మీడియాతో మాట్లాడలేదు. ఐటి అధికారులు ఏమీ వెల్లడించలేదు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

## ఎస్సీ వర్గీకరణకు అన్నివర్గాల మద్దతు

### న్యాయమైన పోరు.. అందుకే అండ

### ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్, జనవరి 21,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ పోరాటం న్యాయమైంది కాబట్టే అన్నివర్గాల మద్దతు లభిస్తుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా రెడ్డి జాగృతి అధ్యక్షులు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సదస్సులో మందకృష్ణ మాట్లాడుతూ 30 ఏండ్ల సుదీర్ఘమైన పోరాటం న్యాయబద్ధంగా సాగినందు వల్లే నేడు ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో పాటు అగ్రకులాలు మద్దతుగా నిలుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల్లో మెజార్టీ జనాభా కలిగినా మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురవుతూ వచ్చారని, మరో వర్గం వారి జనాభా లేకున్నా రాజకీయ ఆదిపత్యం వల్ల ఎస్సీ వర్గీకరణకు అడుగడుగునా అడ్డు తగులూ అన్ని అవకాశాలు అనుభవిస్తూ వస్తున్నారన్నారు. కాని మూడు దశాబ్దాలుగా ధర్మబద్ధంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న తమ పోరాటానికి అగ్రవర్ణాలతో పాటు అన్ని వర్గాలు అండగా నిలబబడుతున్నాయని తెలిపారు. మున్ముందు బడుగు వర్గాలతో పాటు అగ్రవర్ణాల్లో ఉన్న పేదల కోసం కూడా తాను పోరాటం చేస్తామని వెల్లడించారు. రెడ్డి జాగృతి అధ్యక్షులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 7ను నెక్లెస్‌రోడ్ వేదికగా నిర్వహించే లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల కార్యక్రమానికి తమ వర్గం సంపూర్ణ మద్దతు నిస్తుందని తెలిపారు. సమావేశంలో రెడ్డి జాగృతి సహవ్యవస్థాపకులు కొట్టం మధుసూదన్ రెడ్డి, ప్రొఫెసర్ ఆరుట్ల జానకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు 2.5 లక్షల సోలార్ పంప్‌లు

### తొలి దశలో 50 వేల పంప్‌ల ఏర్పాటు

### విద్యుత్, గిరిజన, అటవీ అధికారుల సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఆర్వోఎఫ్ఆర్), అటవీ సంరక్షణ చట్టం కింద భూములను సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు సోలార్ పంప్‌సెట్లను మంజూరు చేయాలని విద్యుత్ శాఖ నిర్ణయించింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం వ్యవసాయ ఉత్పాదకతను గణనీయంగా పెంచడంతో పాటు, గిరిజన వర్గాలకు సాధికారత కల్పించడం, తెలంగాణ అంతటా స్థిరమైన ఇంధన పద్ధతులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి హైదరాబాద్‌లోని సచివాలయంలో మంగళవారం ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆర్వోఎఫ్ఆర్ కింద భూములను సాగు చేస్తున్న గిరిజన రైతులకు సోలార్ పంపులను అందించడం యొక్క సాధ్యాసాధ్యాలు, వాటి అమలుపై ఈ సమావేశంలో చర్చించారు. ఇందులో భాగంగా మొదటి దశలో గిరిజన లబ్ధిదారుల కోసం 50,000 సోలార్ పంపు సెట్లను ఏర్పాటు చేసే విషయమై దృష్టి సారించాలని నిర్ణయించింది. ఆర్వోఎఫ్ఆర్ చట్టం ప్రకారం సాగు భూమి ఆధారంగా మొత్తం సుమారు 2.5 లక్షల సోలార్ పంపులుగా అవసరం ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ప్రధానంగా కేంద్రం అమలు చేస్తున్న పిఎం కుసుమ్ పథకం కింద కాంపోనెంట్ బిలో భాగంగా 1 లక్ష సోలార్ పంప్‌సెట్లు మంజూరు కోసం కేంద్ర పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖను కోరుతూ లేఖ రాయాలని ప్రతిపాదించారు. భారత ప్రభుత్వ సబ్సిడీ నిబంధనలతో సహా పథకం యొక్క ప్రయోజనాలను గూర్చి రెడ్కో ఎండి వి అనిల వివరించారు. కాగా వాస్తవ అవసరాలను అంచనా వేయడానికి సమగ్ర ప్రాథమిక సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. బడ్జెట్ ఆమోదాల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన సమర్పించబడుతుంది, సమర్థవంతమైన ప్రణాళిక మరియు వనరుల కేటాయింపును నిర్ధారిస్తుంది. అలాగే గిరిజన సంక్షేమం, అటవీ, రెడ్కో సంయుక్తంగా ఈ పథకం అమలు ప్రక్రియను క్రమబద్ధీకరించడం, సకాలంలో ప్రాజెక్టును ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ శరత్, అటవీ శాఖ అడిషనల్ ప్రిన్సిపల్ చీఫ్ కంజర్వేటర్ సునీత, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ముషారఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంకగాంధీ 'స్త్రీ శక్తి, రాహుల్ గాంధీ 'యువ శక్తి'

### బెలగావిలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సమావేశం

### హాజరైన మల్లికార్జునఖర్గే, ప్రియాంకగాంధీ, సిద్దరామయ్య

### బెలగావికి వెళ్లిన 9 మంది తెలంగాణ మంత్రులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 21:** లోక్‌సభ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా 'స్త్రీ శక్తి'కి ప్రతినిధి అని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభివర్ణించారు. ఆమెను బ్రిటిష్ వారిపై పోరాడిన దిగ్గజాలు కిట్టూరు రాణి




చెన్నమ్మ, ఝాన్సీ రాణి లక్ష్మీ బాయ్‌లతో పోల్చారు. ఆయన రాహుల్ గాంధీని 'యువ శక్తి'కి ప్రతీకగా కొనియాడారు. కర్ణాటకలోని బెలగావిలో మంగళవారం జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏఐసిసి జాతీయ అధ్యక్షుడుమల్లికార్జున్ ఖర్గే, పార్టీ ఎంపీ ప్రియాంకగాంధీ, కర్ణాటక సిఎం సిద్దరామయ్య, డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌తో పాటు తెలంగాణ నుంచి 9 మంది మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ బెలగావిలో నిర్వహించిన ఏకైక కాంగ్రెస్ సమావేశం శతవార్షికోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని తెలియజేశారు. మహాత్మాగాంధీ 1924లో బెలగావిలో కాంగ్రెస్ పార్టీ సమావేశానికి అధ్యక్షత వహించారని ప్రస్తావించారు. కిట్టూరు రాణి చెన్నమ్మ, ఝాన్సీ రాణి తరహాలో ప్రియాంక ఎంతో దృఢచిత్తురాలు. రాజీవ్ గాంధీ హత్య అనంతరం ఆమె కుటుంబానికి స్థిరత్వం తెచ్చారని పేర్కొన్నారు. మాకు ప్రియాంకగాంధీలో స్త్రీ శక్తి, రాహుల్ గాంధీలో యువ శక్తి ఉందని పేర్కొన్నారు. ఇటీవల రాజ్యసభలో భారత రాజ్యాంగాన్ని, దాని రూప శిల్పి బిఆర్ అంబేద్కర్‌ను అవమానించినందుకు కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్‌షాకు వ్యతి రేకంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో కాంగ్రెస్ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. భారత్ కోసం జీవిం చాలని, భారత్ కోసం మరణించాలని కోరుకుం టున్నానని బెలగావిలో గాంధీజీ చేసిన ప్రముఖ ప్రకటనను ఖర్గే గుర్తు చేశారు. గాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సే హిందుత్వ సిద్ధాంతకర్త వినాయక్ దామోదర్ సావర్కార్ శిష్యుడు అని ఖర్గే పేర్కొన్నారు. గాంధీ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా గౌరవం ప్రదర్శిస్తున్నా వారు వాస్తవంగా గాడ్సేను పూజిస్తారని ఆయన ఆరోపించారు. జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్ మధ్య, గాంధీ, అంబేద్కర్ మధ్య విభేదాలు ఉన్నాయని ఆరోపిస్తూ బిజెపి ఒక నాటకం ఆడుతోందని ఖర్గే విమర్శించారు. అంబేద్కర్ ఓడిపోయేలా చేసి ఆయనను కాంగ్రెస్ అవమానించిందన్న బిజెపి ఆరోపణను ఖర్గే తోసిపుచ్చుతూ అంబేద్కర్ తన మిత్రుడు కమలా కాంత్‌కు రాసినట్లుగా పేర్కొంటున్న ఒక లేఖను జనానికి చూపారు. సావర్కార్, ఎస్ఎ డాంగే తన ఓటమికి బాధ్యులని అంబేద్కర్ ఆ లేఖలో రాశారని ఖర్గే తెలిపారు. ఎన్నికల్లో అంబేద్కర్ విజయానికి తోడ్పడింది కాంగ్రెసేనని ఖర్గే చెప్పారు. దేశంలో మసీదుల సర్వేల గురించి ఖర్గే ప్రస్తావిస్తూ, బిజెపి, ఆర్ఎస్ఎస్ మసీదుల దిగువన ఆలయాల ఆచూకీ తీస్తున్నాయని ఆరోపించారు. అది దేశ సమైక్యతకు ప్రమాదకం ామని ఖర్గే పేర్కొన్నారు. కాగా, తెలంగాణ మంత్రులు 9 మంది మంగళవారం కర్ణాటకకు వెళ్లారు. బెళగావిలో జరిగన సంవిధాన్ బచావో సమావేశంలో మంత్రులు పాల్గొన్నారు. ఈ మేరకు మంత్రులు ప్రత్యేక విమానంలో కర్ణా టకకు వెళ్లారు. బెంగుళూరుకు వెళ్లిన వారిలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమ టిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క తదితరులు ఉన్నారు.

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో నల్లగొండ జిల్లావాసి మృతి

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబాద్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన 20మంది మావోయిస్టుల్లో నల్లగొండ జిల్లాకు చెందిన పాక హనుమంతు కూడా ఉన్నారు. హను మంతుది చండూరు మండలం పుల్లెంల గ్రామం. 45యేళ్ల క్రితం డిగ్రీ చదువుతున్నప్పుడు హనుమంతు స్థానికంగా ఉన్న ఎబివిపి నాయకుడు శ్రీనివాస్‌ను హత్య చేశా డు. ఈ కేసులో హనుమంతు నిందితుడుగా ఉండగా ఆ తర్వాత ఆయన మావోయిస్టు పార్టీలోచేరి పలుదశలనుదాటి కీలకహోదాలో వున్నారు. ఆయన మృతదేహాన్ని సొంత గ్రామానికి తరలించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## అందరికీ శుభాలు కలగాలి

### దేవుని దర్శనం ఆనందం కలిగించింది

### తిరుమలలో సినీప్రముఖులు



**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ శుభాలు కలగాలని సినీనటి సంయుక్త, పూరీజగన్నాథ్ కుమారుడు ఆకాశ్‌పూరీ, గాయని మంగ్లీ, ఎమ్మెల్యే విజయశ్రీ ఆకాం క్షించారు. తిరుమల ఆలయంలో ఏర్పాట్లు బావున్నాయని, భక్తులు ప్రశాంతంగా దేవుని దర్శనం చేసుకునేలా క్యూలైన్ల నిర్వహణ అద్భుతంగా ఉందని అన్నారు. మంగళవారం ఉదయం వేర్వేరుగా వీళ్ళంతా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనంచేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నేరరహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

### మీడియా సమావేశంలో డిజిపి ద్వారకా తిరుమలరావు

**సత్యసాయి జిల్లా, జనవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మార్చడానికి శాయశక్తుల కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో డిజిపి మీడియాతో మాట్లాడారు. ఇటీవల జిల్లా పోలీసు అధికారులు విడుదల చేసిన శాంతిభద్రతలు.. నేర నివేదిక 2024 ప్రకారం జిల్లాలో అన్ని రకాల నేరాలు దాదాపు తగ్గాయన్నారు. ముఖ్యంగా సైబర్ నేరగాళ్ళ ఆట కట్టించడంతో పాటు ఆర్థిక నేరాల నియంత్రణలో జిల్లా పోలీసు అధికారుల కృషి ప్రశంసనీయమన్నారు. రోడ్డు ప్రమాదాల సంఖ్య కూడా చాలావరకు తగ్గిందన్నారు. సైబర్ నేరాలపై రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఫలితంగా బాధితులు సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడానికి ముందుకు వస్తుండడం అభినందనీయమన్నారు. ప్రతిరోజూ కోట్లాది రూపాయలు సైబర్ నేరగాళ్ల పాలు అవుతుండడం ఆందోళన కలిగిస్తోం దన్నారు. ఆన్లైన్ బ్యాంకింగ్ కార్యకలాపాలు విస్తృతంగా పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరాల సంఖ్య కూడా పెరుగుతుందన్నారు.

ప్రధానంగా పాస్ పోర్టు, ఆధార్ నంబర్లు వంటి వాటి విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. ఓటిపి చెప్పమని ఫోన్ వస్తే.. అసలు స్పందించవద్దని డీజీపీ తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక వీడియోలు, ఆడియోల రూపంలోనూ, విద్యాసంస్థల్లో, ప్రత్యేక సదస్సులు, ర్యాలీల ద్వారా అవగాహన పెంపొందిస్తున్నామన్నారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వల్ల, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకపోవడం వల్ల, రాంగ్ డైరెక్షన్, అధిక వేగం తదితర కారణాలవల్ల ఎక్కువగా జరుగుతున్నా యన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చాలా ప్రమాదకరమన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## రియల్‌ఎస్టేట్ వ్యాపారి అనుచరుడి చెంప చెళ్లుమనిపించిన ఎంపి ఈటల

### కొర్రెముల ఏకశిలానగర్ బాధితులకు మద్దతు

### బీదల పక్షాన బిజెపి పోరాడుతోంది: ఎంపి

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:** కబ్జాకు గురౌతున్న ప్లాట్ల యాజమానులకు సంఘీభావం తెలపడానికి వచ్చిన బిజెపి ఎంపి ఈటల రాజేందర్ అన్యాహంగా రియల్టర్ అనుచరుడి చెంపచెళ్లు మనిపించిన ఘటన పోచారం మున్సిపల్ కొర్రెముల రెవెన్యూ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. కొంతకాలంగా కొర్రెముల ఏకశిలానగర్ వెంచర్ ప్లాట్ల కొనుగోలుదారులు తమ ప్లాట్లు తమకే దక్కాలని ఆందోళనలు చేపడుతు న్నారు. విషయం తెలుసుకున్నా రాష్ట్ర బిజెపి నాయకుడు, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ ఏకశిలానగర్ కాలనీలో పర్యటించి బాధితులతో అన్ని విషయాలు తెలుసుకున్నారు. అనంతరం బాధితు లను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీ కార్యకర్తల సూచన మేరకు వెంచర్‌లో కొద్దిసేపు పర్యటి స్తుండగా అక్కడే తిష్టవేసిన రియల్టర్ అనుచరులు ఎదురుపడ్డారు. ఇక్కడ స్థలాలు కొనుగోలు చేసిన వారిని అడ్డుకున్న వారు వీరేనంటూ పార్టీ కార్యకర్తలు ఎంపి ఈటలకు చెప్పారు. దాంతో ఆయన ఉన్నట్టుండి.. పేదల స్థలాలు కబ్జా చేస్తారా అంటూ అందులో ఒకరి చెంప చెళ్లుమనించారు. అక్కడి నుండి తిరిగి వచ్చిన ఎంపి ఈటల బాధితులు ఆందో ళన చేపట్టిన టెంటు వద్దకు వచ్చి సాయంత్రం వరకు అక్కడే ఉండి మద్దతు తెలిపారు.

**పేద ప్రజలకు అండగా ఉంటాం: ఎంపి ఈటల**

కొర్రెముల ఏకశిలానగర్‌లో అన్యాక్రాంతమైన ప్లాట్ల యాజమానుల పక్షాన ఉండి పోరాడుతామని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. దాదాపు 40 యేళ్ల క్రితం పైసాపైసా కూడబెట్టి పేదలు, చిరుద్యోగులు ప్లాట్లను కొనుగోలు చేశారు. కొనుగోలు దారులు 2000 వేల సంవత్సరం తర్వాత ప్లాట్లకు విలువ పెరగడంతో ఇళ్లు నిర్మించుకునేందుకు వస్తే రియల్ వ్యాపారి రికార్డులు మార్చిడి


కొర్రెముల ఏకశిలానగర్ వెంచర్ వద్ద బాధితులనుద్దేశించి మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

పేదలు ఇళ్లు కట్టుకోకుండా అడ్డుపడుతున్నారు. ఇటీవల తన వద్ద వచ్చి బాధితులు అసలు విషయం చెప్పారని ఎంపి ఈటల అన్నారు. దీంతో వారికి మద్దతు తెలిపేందుకు ఇక్కడికి వచ్చానన్నారు. తాను ఎవరిని దూషించలేదని, ఎవరి పట్ల దురుసుగా ప్రవర్తించలేదన్నారు. బిజెపి నేత ఎంపి ఈటల రాజేందర్ నారపల్లిలోని ఏకశిలానగర్ వెంచర్ పర్యటన సందర్భంగా పార్టీ నియోజకవర్గ నాయకులు పెద్దఎత్తున తరలివచ్చారు.

# నేటి నుంచి జెఇఇ మెయిన్ ఫేజ్-1 పరీక్షలు

### దేశవ్యాప్తంగా 12 లక్షల మంది..

### తెలుగు రాష్ట్రాల నుంచి 1.50 లక్షల మంది హాజరు

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** దేశంలోని ట్రిపుల్ ఐటీ, ఎన్ఐటీల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ)-2025 మెయిన్ ఫేజ్-1 పరీక్షలు నేటి(బుధవారం) నుంచి ప్రారం భం కానున్నాయి. ఈ నెల 29 వరకు పేపర్-1 పరీక్షలు జరగనుండగా.. ఈ నెల 30న పేపర్-2 పరీక్ష జరగనుంది. దేశవ్యాప్తంగా నేటి నుంచి జేఈఈ మెయిన్ పరీక్షలు ఆన్‌లైన్‌లో నిర్వహించ నున్నారు. ఈ నెల 22, 23, 24, 28, 29 తేదీల్లో ఎన్ఐటీల్లో బీటెక్ సీట్ల భర్తీకి .. ఈ నెల 30న బీఆర్క్, బీ ప్లానింగ్ సీట్ల కోసం పేపర్-2 పరీక్ష జరగనుంది.

రెండు పేపర్లకు కలిపి 12 లక్షల మందికిపైగా దరఖాస్తు చేకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 1.50 లక్షల మంది హాజరవుతున్నారు. ఇప్పటి జేఈఈ మెయిన్‌కి దరఖాస్తు చేసుకున్న వారికి అడ్మిట్ కార్డులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) జారీ చేసింది. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వ హించనున్నారు. ఉదయం సెషన్‌ను 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్‌ను 3 గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహించనున్నారు.

పరీక్షలు ఆన్‌లైన్ కావడంతో రెండు రాష్ట్రాల్లోని అన్ని నగరాలతోపాటు పలు పట్టణాల్లోనూ ఎన్‌టీఏ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఏప్రిల్‌లో ఫేజ్-2 జేఈఈ మెయిన్ పరీక్షలు జరగనున్నాయి. రెండింట్లో వచ్చిన ఉత్తమ స్కోర్ ఆధారంగా ర్యాంకులు కేటాయిస్తారు. జేఈఈ మెయిన్‌లో కనీస మార్కులు సాధించిన 2.50 లక్షల మంది మే 18న జరిగే జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అవకాశం ఉంటుంది. జేఈఈ మెయిన్ ర్యాంకులతో ఎన్ఐటీలు, అడ్వాన్స్‌డ్ ర్యాంకులతో ఐఐటీల్లో సీట్లు పొందొచ్చు. దేశంలోని 31 ఎన్ఐటీల్లో గత ఏడాది సుమారు 24 వేలు అందుబాటులో ఉండగా.. 23 ఐఐటీల్లో 17,600 సీట్లు.. ట్రిపుల్ఐటీల్లో సుమారు 8,500 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## జూనియర్ లెక్చరర్ల పోస్టులను తక్షణమే భర్తీ చేయండి

### తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థకు హైకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఖాళీగా ఉంచిన జూనియర్ లైన్‌మెన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (టీఎస్‌ఎస్పీడీసీఎల్) హైకోర్టు ఆదేశించింది. ఈ పోస్టులకు సంబంధించి హైకోర్టును ఆశ్రయించిన అభ్యర్థులకు వెంటనే పోస్టులను కేటాయించాలని టీజీఎస్పీడీసీఎల్‌కి ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో త్వరలో వీరందరికీ జూనియర్ లైన్‌మెన్ పోస్టులను విద్యుత్తు పంపిణీ సంస్థ కేటాయించనుంది. కాగా 2,500 లైన్‌మెన్ పోస్టుల భర్తీ కోసం టీజీఎస్పీడీసీఎల్ 2019లో నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ పోస్టులకు గతేడాది ఏప్రిల్ 30వ తేదీన రాత పరీక్ష నిర్వహించారు.

ఆ తర్వాత విడుదలైన ఫలితాల్లో మొత్తం పోస్టుల్లో మెరిట్ అభ్యర్థులకు 5 శాతం, స్థానికులకు 95 శాతం కేటాయించారు. వీటిపై గతంలో విచారణ జరిపిన సింగిల్ బెంచ్ జడ్జి లైన్‌మెన్ పోస్టులకు రాష్ట్రపతి ఉత్తర్వులను వర్తింపజేయడం చెల్లదని తీర్పు చెప్పారు. కోర్టు ఉత్తర్వుల మేరకు కొన్ని పోస్టులు భర్తీ చేయకుండా ఖాళీగా ఉంచారు. ఆ నోటిఫికేషన్‌లోని పార్ట్ 2లో పేర్కొన్న కొన్ని నిబంధనలను కొట్టివేశారు. అయితే 5 మెరిట్, 95 స్థానికులకు కేటాయించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో 25 పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై తాజాగా జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా టీఎస్ఎస్‌పీడీసీఎల్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ లైన్‌మెన్‌లకు స్థానిక పరిస్థితులపై అవగాహన ఉండాలని జిల్లాకు చెందిన వారికి ప్రాధాన్యం ఇచ్చామన్నారు.

రాష్ట్రపతి ఉత్తర్వులు మాకు వర్తించవని, అందుకే వాటిని అమలు చేయలేదన్నారు. దీనిని దరఖాస్తుదారులు తప్పుగా అర్థం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఒకే మెరిట్ ఉన్నవారు ఇద్దరు ఉన్నప్పుడు వారిలో స్థానిక జిల్లా వాసికి ప్రాధాన్యం ఉంటుందన్న దాన్ని తప్పుగా అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. ఇక దరఖాస్తుదారుల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్ల ద్వారా పక్క జిల్లా వారికి కూడా అవకాశం లేకుండా పోయిందని, సింగిల్ జడ్జి తీర్పు సరైనదేనన్నారు.

కోర్టు పిటిషన్లు దాఖలు చేసిన సమయంలో కోర్టుకు వచ్చినవారందరికీ సరిపడా ఖాళీలు ఉంచాలని సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారన్నారు. అలా భర్తీ చేయకుండా ఉంచిన ఖాళీలను న్యాయస్థానాన్ని ఆశ్రయించిన అభ్యర్థులతో భర్తీ చేయాలని కోర్టును కోరారు. ఇందుకు అమోదం తెలిపిన కోర్టు పిటిషన్లు వేసిన అభ్యర్థులకు వెంటనే పోస్టులను కేటాయించాలని టీజీఎస్పీడీసీఎల్‌ను ఆదేశించింది.

## 'పట్టు విడిచి' 'జట్టు'లో కలసి..

### పట్టు శాఖ నుండి మావోయిజం వైపు చలపతి అడుగులు

### ఎన్‌కౌంటర్‌లో కేంద్రకమిటి సభ్యుడు చలపతి మృతి

**తవణంపల్లె, జనవరి 21 ప్రభాతవార్త:** చత్తీస్‌ఘడ్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్రకమిటి సభ్యుడు రామచంద్రారెడ్డి ప్రతాప్‌రెడ్డి అలియాస్ యామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి అలియాస్ సుధ, అలియాస్ చలపతి(62) మృతి చెందడంతో చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలంలోని మత్యం పైపల్లె గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన చలపతి స్వగ్రామం మత్యం పైపల్లె గ్రామం కావడం గమనార ్హం. ఇతని నేపథ్యం గురించి వివరాల్లోకి వెళితే... మత్యం పైపలె ్ల గ్రామానికి చెందిన సామాన్య రైతు కుటుంబానికి చెందిన రామచంద్రారెడ్డి లక్ష్మమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు. ఇందులో శివలింగారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలు మొదటి, ద్వితీయ సంతానం కాగా చలపతిరెడ్డి మూడవ సంతానం. ఇతను 10వ తరగతి వరకు బంగారుపాళ్యంలో తాతగారి ఇంట్లోనే వుంటూ అక్కడి ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం కొనసాగించారు. అనంతరం చిత్తూరులో ఇంటర్మీడియేట్‌లో సిరికల్చర్ ఒకేషనల్ కోర్సు చదివారు. అనంతరం అక్కడే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిరికల్చర్ టెక్నాలజి పూర్తి చేసి విజయనగరం జిల్లాలో ఉద్యోగంలో చేరినట్లు గ్రామస్థుల ద్వారా తెలిసింది. ఉద్యోగంలో చేరిన తొలినాళ్ళలేనే మావోయిజం పైపు మొగ్గు చూపుతూ నక్సలైట్లతో పరిచయాలు పెంచుకున్నారు. దీనితో సిరికల్చర్ ఉద్యోగంను వదిలి నక్సల్ బరి వైపు మొగ్గు చూపుతూ పూర్తిస్థాయిలో మావోయిస్టు పార్టీలో చేరిపోయారు. అనంతరం దశల వారిగా కేంద్ర కమిటి సభ్యుడు స్థాయికి ఎదిగారు. దండకారణ్యం కేంద్రంగా ఈయన మావోయిస్టు కార్యకలాపాలను సాగించినట్లు తెలుస్తోంది. నక్సలైట్‌గా మారినప్పటి నుండి ఒక్కసారి కూడా స్వగ్రామానికి రాలేదని గ్రామస్థులు, బంధువులు తెలిపారు. ఇదిలా వుండగా 2003 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అలిపిరి వద్ద జరిగిన బాంబ్ దాడి ఘటనలో చలపతి కీలక భూమిక పోషించారు. దీనితో అతనిపై ప్రభుత్వం కోటి రూపాయలు రివార్డు ప్రకటించింది. చలపతి గత కొన్నేళ్ళ క్రితం చత్తీస్‌ఘడ్ వద్ద జరిగిన పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారన్న వార్తలు వచ్చినప్పటికి అది వాస్తవం కాదని పోలీసులు తేల్చారు. ఈనేపథ్యంలో చత్తీస్‌ఘడ్-ఒరిస్సా సరిహద్దులో ప్రత్యేక పోలీసులు చేపట్టిన చర్చ్ ఆపరేషన్‌లో పోలీసుల కాల్పుల్లో 20 మంది వరకు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. ఇందులో మావోయిస్టు కేంద్ర కమిటి సభ్యుడు మత్యం పైపల్లెకు చెందిన చలపతిరెడ్డి మృతి చెందినట్లు పోలీసులు ప్రకటించడంతో మత్యం పైపల్లెతో పాటు తవణంపల్లె మండలం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈనేపథ్యంలో చలపతికి చెందిన వివరాలు సేకరించడానికి మీడియా,పోలీసులు పైపల్లె గ్రామానికి పరుగులు పెట్టారు. అయితే చలపతికి చెందిన వివరాలు ఈతరం వారికి అంతగా తెలియకపోవడంతో చలపతి సమాకాలికులు మాత్రం ఆయన గురించి సమాచారం అందించారు. ప్రస్తుతం మృతుడు చలపతి పెద్దన్న శివలింగారెడ్డి మృతి చెందడంతో ఆయన కుమారుడు ఉదయ్‌కుమార్‌రెడ్డి కుటుంబం మాత్రం గ్రామంలో నివసిస్తోంది. రెండవ సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబం మదనపల్లెలోనే స్థిరపడ్డారు. ఘటన గురించి మండలం తీవ్రస్థాయితో చర్చించుకోవడం గమనార్హం.

వార్త

కొంతమందిని అదృష్టం వరిస్తుంది. చిత్రమేమిటంటే వారెప్పుడూ అదృష్టంపై ఆధారపడేవారు కాదు.

-ఫ్రాంక్లిన్

# శిక్ష సహేతుకమేనా?


దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన అత్యాచారం, హత్యకేసులో శిక్షలు విధిస్తూ తీర్పు వెలువడింది. నిందితుడిని దోషిగా ప్రకటించిజీవిత ఖైదు శిక్ష వేస్తూ న్యాయమూర్తి తీర్పుచెప్పారు. కానీ దానికి సంబంధించిన 172పేజీల తీర్పులోన్యాయమూర్తి వ్యక్తంచేసినఅభిప్రాయాలు ఇప్పుడు చర్చనీయాంశంగా ఉన్నాయి. న్యాయమూర్తిగా ఉన్నవారికి నిందితుడుదోషా? కాదా!! అన్న సంశయాలు తలెత్తగానే తన ముందున్న సాక్ష్యాధారాలు వాస్తవలోకంలోకి తీసుకుపోతాయి. సాక్ష్యాధారాలను బట్టి నేర నిర్ధారణ జరిగిపోయింది. దోషికి జీవితకాలం జైల్లో ఉండే విధంగా సియల్దలోని అదనపు జిల్లా జడ్జి తీర్పు ప్రకటించారు.అతనికి మరణశిక్షకాకుండా జీవిత ఖైదు ప్రకటించడం,మరణశిక్ష విధించడానికిన్యాయ సూత్రాలు అనుమతించడం లేదన్న వివరణ సభ్య సమాజం రుచించడం లేదు. అతను అత్యాచారం, హత్యలో దోషి అని నిర్ద్వంద్వంగా ప్రకటిస్తూనే మరణశిక్ష విధింపునకు అవసరమైన లక్షణాలులేవని ప్రకటించడం సామాన్య ప్రజానీకానికి అంతుబట్టడం లేదు. ముద్దాయికి మానవ సమాజంలో జీవించే హక్కు లేదనే విషయాన్ని స్పష్టం చేస్తూ జీవితాంతం శిక్షజైలులో గడిపే విధించిన న్యాయస్థానం ప్రస్తుతం తమముందున్న కేసు అత్యంత అరుదైనది కాదని సరిపుచ్చుకున్నారు.కోల్‌కత్తాలో ఈ ఉదంతం జరిగినప్పుడే నిందితుడిని పట్టుకుని ఊరితీయాలని, విద్యార్థులు, డాక్టర్లు తదితర సభ్య సమాజం గొంతెత్తి అరిచింది. బాధ్యులైన వారికి శిక్షలువేయాలన్న డిమాండ్‌తో నిరసనలు, ధర్నాలు చేసారు. చెప్పాలంటే మహిళా లోకం ఆక్రందించింది.తీరా ఆ వ్యక్తిదోషిగా తేలాక అందరూ కోరినట్లుగా,భావించినట్లుగా ఉరిశిక్షవేస్తే బాగుంటుందనుకున్నారు. కానీ న్యాయవ్యవస్థలో కీలకంగాఉండేవారు సామాజిక స్థితిగతులు కాలమాన పరిస్థితులు కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందనే విషయంలో మరి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే బాగుండేది. దేశవ్యాప్తంగా ఎంతో సంచలనం సృష్టించిన ఈ కేసును కేవలం సాధారణ తీర్పుతో నీరుగార్చారని, నేర తీవ్రతను బట్టి కాక, న్యాయ నిబంధనలకు సరిపోవంటూ దోషికి మరణించే వరకూ జీవించే అవకాశం కల్పించడమే విస్మయపరిచింది. తీర్పులో క్షణికావేశంలో నేరంచేశాడని, బాధితురాలిపై అతనికి వ్యక్తిగత ద్వేషాలేమీ లేదని, నిందితుడికి నేర చరిత్ర లేదని తేల్చిపారేసారు.హత్యలు క్షణికావేశంలో జరగచ్చు. కానీ ఒంటరి మహిళపై అత్యచారానికి తెగబడడం కామోద్రేకమే. అదీగాక స్త్రీ నిర్బలత్వాన్ని ఆసరాగా చేసుకునే చులకన భావమే తప్పఏవిధంగానూ క్షణికావేశంగా అభివర్ణించలేం. ఆడవాళ్ల మీద జరిగే ఏ రకమైన అత్యాచారమైనా అదివారి బలహీనతను ఆసరాగా తీసుకునేదని ప్రతి ఒక్కరికీ తెలిసిందే.భాష్యాలు ఎన్నైనా, ఎన్ని రకాలుగానైనా చెప్పచ్చు.వారు నమ్మిన మేరకేశిక్షను విధించే వెసులుబాటు ఉండచ్చు. కాదనలేం. అందుకే కింది కోర్టు ఇచ్చేతీర్పును పై కోర్టు, అది ఇచ్చే తీర్పును ఆపై కోర్టు మార్చచ్చు.కొత్త కొత్త భావనలకు, భాష్యాలు వ్యక్తం చేయచ్చు. కానీ ప్రస్తుత తీర్పులో సమాజానికి ఎలాంటి సంకేతం ఇస్తున్నారో కూడా ఆలోచించాలి. క్షణికావేశంలో చేసిన హత్యాచారమని, ఇదేమీ అరుదైనది కాదనడంఅంటే సమాజంలో ఇలాంటివి సర్వసాధారణమైనవేనన్న అభిప్రాయం స్ఫురిస్తోంది. అత్యాచారమంటే అదొక మానసిక క్రూరత్వం. ఇక్కడ సందేహాలబ్ధికి ఆస్కారమే లేదు. సమాజ క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నేరాల విజృంభణకు, ఆస్కారమేలేని విధంగా శిక్షలు హెచ్చరికగా ఉంచాల్సిన బాధ్యత న్యాయ పాలికలపై ఉంది. గతంలో నేర చరిత్ర లేదంటే ప్రథమ తప్పు అనుకోవాలా? ప్రథమ తప్పుకు చట్టంలో ఏదైనా వెసులుబాటు ఉంటుందా? వేటికీ పొంతన లేకపోవడం విస్మయమే! మహిళా సమాజం ఏమనుకుంటుందో అర్థం చేసుకోలేని నేరస్తుడు నేరానికి పాల్పడినా,సభ్య సమాజం ఏమనుకుంటుందని ఆలోచించకుండా ఇచ్చే శిక్షలుసమాజ సంస్కరణలకు పనికి రావని తెలినా ఆమోదించాల్సిందే. పవిత్ర భారతదేశంలో స్త్రీని నిస్సహాయంగా చూసే దృష్టి నుంచి మృగాళ్ల దృష్టిని మరల్చాలంటే కఠినశిక్షలనే సభ్య సమాజం కోరుకుంటుంది. పని ప్రదేశాల్లో తమకు భద్రత కొరవడిందని బాధపడే మహిళా లోకానికి పని ప్రదేశాల్లో కమిటీలు వేసిచేతులు దులుపుకోవడం కాదు. ఊరట కలి గించాలి కూడా!ఈ కేసు విషయంలో ఆదినుంచి దర్యాప్తు లు ప్రభుత్వాల చేతులు మారిపోయి విశృంఖల రాజకీయ వాతావరణాన్ని సృష్టించాయి. నేరంజరగడమనేది సామాజిక అంశమైనా ఎందుకనో వేర్వేరుపార్టీలు పాలనాపరంగా జోక్యం చేసుకోవడంతో వివాదాస్పద పరిస్థితులు తలెత్తాయి. అవన్నీ అనివార్యంగా చోటు చేసుకున్నవే. ఆ రాష్ట్రంలోనే గత యేడాది 'పోక్సో' కేసుల్లో మరణశిక్ష పడిన దాఖలాలుండగా ప్రస్తుత కేసును అంత తీవ్రంగా ఎందుకు పరిగణించలేకపోయారనే మీమాంసపై చర్చ నడుస్తోంది. ఈతీర్పు పట్ల పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తీర్పుపై అప్పీల్‌కు సన్నహాలు చేస్తున్నారు. కానీ ఈ కేసులో నిందితుడు దోషియని స్పష్టంగా తేలాక ఈ పాటి కనికరం సబబుగానూ, సహేతుకంగానూ లేదేమో! బాధిత రాలి మరణానికి 10 లక్షలు, అత్యాచారానికి ఏడు లక్షలు లెక్కగట్టి బాధితురాలి తల్లి తండ్రులకు పరిహారం చెల్లిం చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ కోర్టు తీర్పులో ఉండగా, బాధితురాలి కుటుంబం నిరాకరించింది. ఇలాంటి వారు కోరుకున్నది దోషికి మరణశిక్ష తప్ప జీవితాంతపు కారాగారవాసం కాదు. అందుకే కోర్టు తీర్పుపై వారిలో తీవ్ర అసంతృప్తి ఉండడం మాత్రం సహేతుకమే.

ఇతరుల నుంచి నీవు ఏమి ఆశిస్తావో దానినే ఇతరులకు చేయడం నిజమైన మానవ ధర్మం.



సోక్రటీస్

ఏదైనా మంచి సాధించాలనుకున్నప్పుడు శ్రమించే భావం, విమర్శలను భరించే సహనం ఉండాలి.



షేక్ స్పియర్

# ప్రజావాక్కు



### హాస్యాన్ని అపహాస్యం చేయవద్దు

**మన తెలుగు** సినిమాలు రోజు రోజుకు మరీ దారుణంగా తయారవుతున్నాయి.కథలో దమ్ము లేకపోయినా, బూతు సంభాషణలను నమ్ముకుని సినిమాలు తీయడం అలవాటుగా మారింది. ప్రేక్షకులను థియేటర్‌కి రప్పించడానికి బూతు డైలాగులను ఎరగావాడుతున్నారు.చివరికి పిల్లల చేతకూడా బూతు సంభాషణలు పలికిస్తున్నారు. ఈ చెత్త మాటలు రాసే రచయితలు కాస్త సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని రాస్తే బాగుంటుంది.ఈఅశ్లీల,బూతు డైలాగులు సమాజంలో ఊతపదాలుగా మారడం మన దౌర్భాగ్యం. హాస్యమంటే బూతుమాటలని దర్శక, నిర్మాతల నమ్మకం అనుకుంటా.అదేహాస్యమని భావించడం ప్రేక్షకుల దౌర్భాగ్యం. దర్శకనిర్మాతలు కేవలండబ్బునే కాకుండా సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని సినిమాలు నిర్మిస్తే, పదికాలాల పాటు గుర్తుండిపోతారు.కామెడీఅంటే హాయిగా కుటుంబ సమేతంగా నవ్వుకోవాలి.హాస్యమంటే వెకిలిచేష్టలు, రెండర్థాలు, అవహేళన చేయడం కాదని, తెలుసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### యుజిసి నిబంధనలు పాటించాలి

**ఇటీవల** రాజస్థాన్‌లో యుజిసి నిబంధనలు పాటించనందుకు ఆ కోర్సులను నిషేధించారు. గానీ అసలు సరైన అనుమతే లేకుండా డిగ్రీనుండిఎన్నో కోర్సులను దూర విద్య పేరుతోకోర్సులు ఆఫర్‌చేస్తూ చివరికి ధ్రువపత్రాలు నకిలీ అనితెలిసి ఎంతో డబ్బు నష్టపోతున్నారు. మధ్యప్రదేశ్‌లో ఇలాంటివి కొన్ని ఉన్నట్లు భోగట్టా. కావున ఇటువంటి వాటికి ప్రజాప్రకటన ఇస్తే మంచిది. అభ్యర్థులు యుజిసి అనుమతి ఉన్న వాటినే ఎంచుకొని భవిష్యత్తులో జాగ్రత్తగా చూసి కోర్సులు చేయాలి.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### దావోస్‌లో పర్యటిస్తున్న తెలుగు సిఎంలు

**రాష్ట్రాల** ముఖ్యమంత్రులు, గురుశిష్యులు అయిన నారా చంద్రబాబు నాయుడు, శ్రీ రేవంత్ రెడ్డి, తమ శక్తివంచన లేకుండా కృషిచేస్తూ,తమ రాష్ట్రాల అభివృద్ధి కొరకు శ్రమిస్తున్నారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండాతెలుగు ప్రజల కొరకు వారిభవిష్యత్తు కోసంపాటుపడుతున్నతీరు హర్షణీయం. ప్రజల జీవితాలలో వెలుగులు నింపడమే వారిరువురి అభిమతంగా ఉండడం ఆనందదాయకం.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### ఎండిపోతున్న పల్లె ప్రకృతి వనాలు

**రాష్ట్రవ్యాప్తంగా** గత ప్రభుత్వం ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనాలుఏర్పాటుచేసి వివిధరకాల మొక్కలనునాటడం జరిగింది. అన్నిరకాల మొక్కలు, పండ్ల మొక్కలు నాటి వాని రక్షణ గ్రామ పంచాయతీలకు అప్పగించారు. ప్రస్తుతం అనేక గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలు నీరు పోసేవారు లేక ఎండిపోయి మందు బాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. గతంలో గ్రామంలో వున్న యువత,వృద్ధులు స్వచ్ఛమైన గాలి కోసం పల్లె ప్రకృతి వనాలకు వెళ్ళేవారు. అంతట ఎండి కళావిహీనంగా మారాయి.అధికారులు స్పందించి పల్లె ప్రకృతి వనాలకు పూర్వ వైభవం తేవాలి. ప్రతీ రోజూ వానికి నీరు పోసి ఏపుగా మొక్కలు ఎదిగేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

### విభజన హామీల మాటేమిటి?

**రాష్ట్రపర్యటనలో** కేంద్రహోంమంత్రి అమిత్‌షా, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కేంద్రం రాష్ట్రానికి ఎంతో సహాయం చేస్తున్నదని ముక్త కంఠంతో చెప్పారు! కానీ చాలా అంశాల్లో స్పష్టత లేదు! ఉదాహరణకు రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్ ఇస్తున్న రుణభారం రాష్ట్రం మీదే పడుతుంది? అలాగే గతంలో పవన్ కళ్యాణ్ విభజన చట్టంప్రకారం కేంద్రంనుంచి రావాల్సిన నిధులుపై నియమించిన నిపుణుల కమిటీ నివేదిక ప్రకారం రాష్ట్రానికి 74వేలకోట్ల రూపాయలు రావాల్సిఉంది. ఆ నిధులు ఇంతవరకు జమఅయిన సమాచారం లేదు? సదరు నిపుణులు కానీ పవన్ కళ్యాణ్ కానీ దీనిపై ప్రజలకు వాస్తవాలు చెప్పాలి!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### కొత్త కోర్సులు ఇంటర్‌లో అవసరం

**తెలంగాణ** రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ కోర్సులలో నూతన సంస్కరణలో భాగంగా 2025-2026 విద్యా సంవత్సరం నుండితెలంగాణరాష్ట్రఇంటర్మీడియట్ స్థాయిలో గురుకులాలలో కూడా సామాజిక శాస్త్రాలను ప్రారంభించాలి. సైన్స్ మ్యాస్ సబ్జెక్టులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ సామాజిక శాస్త్రాలైన ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, కామర్స్ వంటి కోర్సులను కూడా తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ స్థాయిలో ప్రవేశపెట్టాలి. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ యుజిసి ఉన్నత విద్యాస్థాయిలో డిగ్రీకోర్సులలోకూడా ఈ విద్యా సంవత్సరంనుండి నూతన కోర్సులను ప్రవేశపెట్టడానికి ఆదేశాలు జారీ చేస్తుంది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# చేనేత శంఖారావంవైపు అడుగులు

***రాజకీయాలకు అతీతంగా కలిసి పని చేయాలని తీర్మానించారు. రాష్ట్రంలోని చేనేత కులాలతో పాటు, చేనేత సంఘాలనుకూడా కలుపుకు పోవాలని నిర్ణ యించారు. రాష్ట్రంలో 45 శాసనసభ నియోజకవర్గాల్లో గెలుపుపై ప్రభావం చూపగల స్థాయిలో చేనేత కులాలు ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. అంటే, అంతమంది ఎమ్మెల్యేలను నిర్ణయించగల స్థితిలో వారుఉన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమేకాకుండా, నిరంతరం చేనేత వర్గాలు రాజకీయంగా ఎదగడానికి కృషిచేయాలని భావిస్తున్నారు. చేనేతకులాలలో ఐక్యత, బలప్రదర్శన కోసం రాష్ట్రస్థాయిలో భారీఎత్తున 'చేనేత శంఖారావం సభ' నిర్వహించాలని నిర్ణయించారు.***

**శిరందాసు నాగార్జున**

చేనేత వర్గానికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉన్నప్పటికీ, రాజకీయంగా తగిన ప్రాధాన్యత లేదు. రాష్ట్రంలో వ్యవసాయం తరువాత అత్యధిక మంది చేనేత, దాని అనుబంధ రంగాలపైనే ఆధారపడి జీవిస్తున్నారు. రాజకీయంగా బలపడటం కోసం, శాసనసభా స్థానాల్లో తమ వాటాకోసం రాష్ట్రంలోని చేనేత కులాలు ఏకమవుతున్నాయి. దేశంలో తరతరాలుగా చేనేత వృత్తిపైనే జీవించే కులాలు అనేకం ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి పద్మశాలి, దేవాంగ, జాండ్ర, పట్టుసాలి, తొగట వీరక్షత్రియ, స్వకులశాలి, కుర్ణిసెట్టి (కుర్ణి)(నెస్సి), సేనాపతులు, కైకాల, కర్ణభక్తులు, కరికాల భక్తులు, సాధనాసూరులు, బావసార క్షత్రియ, ఖత్రి, నీలి, నీలకంఠి, కోస్టి, ముదలియార్‌మొత్తం 18 చేనేత కులాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. ఇవి అత్యంత వెనుకబడిన కులాల(ఎంబీసీ) జాబితాలో ఉన్నాయి. జాతీయ స్థాయిలో చేనేత పరిశ్రమ ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం (నేషనల్ హ్యాండ్‌లూమ్‌డే) నిర్వహించాలని 2015లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇంతటి ప్రాశస్త్యం కలిగిన ఈ రంగానికి చెందిన కులాల నుంచి రాష్ట్ర శాసనసభలో ఒక్కరు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత శాసనసభలో ఆ ఒక్కరు కూడా లేరు. చేనేత కులాల మధ్య ఐక్యత లేకపోవడం, నాయకత్వం లోపమే దీనికి ప్రధాన కారణం. ఇతర కులాలు, రంగాల నుంచి శాసనసభ్యులుగా ఎన్నికవుతున్నారు. మంత్రులు అవుతున్నారు. ఆయా రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయితే, చేనేత రంగం విషయానికి వచ్చేసరికి రాష్ట్ర జనాభాలో దాదాపు 13శాతం మంది ఉన్నా, రాజకీయ పార్టీలు వారికి ప్రాధాన్యత ఇవ్వడంలేదు. రాష్ట్రంలోని 175 మంది శాసనసభ్యుల్లో చేనేత కులాల నుంచి ఒక్కరంటే ఒక్కరే ఉన్నారు. ఈ రంగానికి చెందిన వారికి మంత్రి పదవి కూడా ఇవ్వలేదు. ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 1,77,447 మంది చేనేత కార్మికులు ఉన్నారు. ప్రస్తుతం మూడు లక్షల మంది ప్రత్యక్షంగా, 8లక్షల మంది పరోక్షంగా ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. దీర్ఘకాలంగా చేనేత కులాలకు చెందిన వారికి మంత్రిపదవి ఇవ్వకపోవడం వల్ల వారి సమస్యలను ఇతర కులాలు, వృత్తులకు చెందిన మంత్రులకు చెప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. వారికి ఈ రంగం పట్ల తగినంత అవగాహన లేకపోవడం వల్ల వీరి సమస్యల పరిష్కారంపట్ల వారు ఆసక్తి చూపించే అవకాశాలు తక్కువ. చేనేత వృత్తికి సంబంధించిన నూలు, సిల్క్, రంగులు,రసాయనాలు ముడిసరుకులు వంటి వాటి ధరలు, చేనేత ఉత్పత్తులు, అమ్మకాలు, ఎగుమతులు, పన్నులు సబ్సిడీలు, ఇతర సౌకర్యాలు వంటి సమస్యలు సమగ్రంగా తెలుసుకోవడానికి వారికి సమయం ఉండదు. ఈ కారణంగా కూడా చేనేత సమస్యలు రోజురోజుకు పేరుకుపోతున్నాయి. ఆ సమస్యల పరిష్కారం దిశగా కూడా అడుగులు పడటం లేదు. అవగాహనా లోపం వల్ల నిజమైన చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు అందడంలేదు. చేనేత కార్మికులకు ఏడాదికి రూ.24వేలు ఇచ్చే పథకం ఇంట్లో చేనేత మగ్గం ఉన్నవారికే వర్తిస్తుంది. మగ్గం పట్టే ఇల్లు అద్దెకు తీసుకునే స్తోమతలేని కార్మికులు బయట షెడ్లలో నేత



నేస్తారు. జీవితాంతం షెడ్లలోనే నేతనేసే కార్మికులు వేలల్లో ఉన్నారు. వాస్తవానికి ఈ పథకం వారికి వర్తించాలి. ప్రభుత్వానికి, మంత్రులకు, అధికారులకు చేనేత కార్మికునిబతుకు చిత్రం తెలియకపోవడం ఇలా జరుగుతోంది. రాష్ట్రంలోని చేనేత కార్మికుల స్థితిగతులను, వృత్తిపరంగా వారు ఎదుర్కొనే సమస్యలను ప్రభుత్వానికి అర్థమయ్యేరీతిలో వివరించవలసి ఉంది.అందుకు చేనేత వర్గాలనుంచి, చేనేతరంగంపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తులు నేతలుగా ఎదగవలసి ఉంది. గతంలో మాచాని సోమప్ప, ప్రగడ కోటయ్య, పుచ్చల సత్యనారాయణ, కుండా రామయ్య, అగిశం వీరప్ప, దామర్ల రమాకాంతరావు, గోలి వీరాంజనేయులు వంటివారు మరణించిన తరువాత ఈ రంగం నుంచి రాజకీయంగా నాయకత్వ లోపం కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది. వారు చేనేత కార్మికుల మధ్యే తిరిగేవారు. వారికి చేనేత సమస్యలపై పూర్తి అవగాహన ఉండేది. అందువల్ల వారి హయాంలో ఈ రంగానికి ఎంతో మేలు జరిగింది. ఆ తరువాత ఈ కులాల వారు రాజకీయంగా బలహీనమవడం వల్ల చేనేత రంగానికి తీవ్ర నష్టం జరుగుతూ వస్తోంది. ఈ కులాల వారికి, కార్మికులకు న్యాయం జరగడంలేదు. చేనేత వర్గాల వారు దాదాపు 65లక్షల మంది, అంటే రాష్ట్ర జనాభాలో 12 శాతం మంది ఉన్నా ఒక్క మంత్రి పదవి కూడా లేదు. చేనేత మంత్రిత్వశాఖ ఈ వృత్తి గురించి తెలియని, మరో కులం వారు నిర్వహించడం వల్ల వారికి చేనేత సమస్యలపై అవగాహన ఉండదు. నేరుగా చేనేత రంగంతో సంబంధం ఉన్న, చేనేత వృత్తి, ఆ రంగంలోని సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నవారు శాసనసభలో, మంత్రి మండలిలో ఉండవలసిన అవసరం ఉంది. ఆ దిశగా, రాజకీయ లక్ష్యంతో ఉద్యమించాలని చేనేత కులాల వారు నిర్ణయించుకున్నారు. అందరూ ఐక్యంగా ఉండి శాసనసభ్యులను గెలిపించుకోకపోతే పరిస్థితి ఇంకా దిగజారుతుందని గ్రహించారు. ఈ నేపథ్యంలో చేనేత కుల సంఘాల పునరేకీకరణ అవసరాన్ని గుర్తించారు. గతంలో క్రియాశీలకంగా ఉన్న కొన్ని సంఘాలు వివిధ కారణాల వల్ల ప్రస్తుతం యాక్టివ్‌గా లేవు. అందువల్ల కూడా ఈ రంగానికి నష్టం జరిగింది. దాదాపు 8 ఏళ్ల క్రితం ఏర్పడిన ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతోంది. ఫెడరేషన్‌ని బలోపేతం చేయడంతోపాటు చేనేత వర్గాలు రాజకీయంగా ఎదగడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అన్ని చేనేత కులాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. చేనేత రంగానికి ప్రసిద్ధి చెందిన గుంటూరు జిల్లా మంగళగిరిలో ఇటీవల ఫెడరేషన్ ఈ18 కులాలలోని ముఖ్యులతో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో చేనేతవర్గానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నేతలు, ఆయా కులాల పెద్దలు పాల్గొన్నారు. అందరూ కలసికట్టుగా రాజకీయంగా తమకు రావలసిన వాటాను రాబట్టుకోవాలన్న నిర్ణయానికి వచ్చారు. అయితే, ఇందుకు చేనేత కులాల ఐక్యతతోపాటు యువతను ప్రోత్సహించవలసిన అవసరం ఉందని, చాలా శ్రమించవలసి ఉందని గుర్తించారు. రాజకీయాలకు అతీతంగా కలిసి పని చేయాలని తీర్మానించారు. రాష్ట్రంలోని చేనేత కులాలతో పాటు, చేనేత సంఘాలనుకూడా కలుపుకు పోవాలని నిర్ణయించారు. రాష్ట్రంలో45 శాసనసభ నియోజకవర్గాల్లో గెలుపుపై ప్రభావం చూపగల స్థాయిలో చేనేత కులాలు ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. అంటే, అంతమంది ఎమ్మెల్యేలను నిర్ణయించగల స్థితిలో వారుఉన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమేకాకుండా, నిరంతరం చేనేత వర్గాలు రాజకీయంగా ఎదగడానికి కృషిచేయాలని భావిస్తున్నారు. చేనేతకులాలలో ఐక్యత,బలప్రదర్శన కోసం రాష్ట్రస్థాయిలో భారీఎత్తున'చేనేత శంఖారావం సభ' నిర్వహించాలని నిర్ణయించారు. ●

# ట్రంప్ 2.0 అధిగమించాల్సిన సవాళ్లు!

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

డొనాల్డ్ ట్రంప్ ఈజ్ బ్యాక్ అగేన్. అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండవ సారి శ్వేతసౌధంలోకి అడుగిడి పదవీ బాధ్యతలు స్వీకరించిన వేళ పలు సవాళ్లు ఆయన పాలనకు ప్రధాన అంశాలుగా నిలువనున్నాయి. అమెరికాకు అనుకూలంగా తమ అంతర్గత సమస్యలకు పరిష్కారాలను చూపుతూనే విదేశీ సవాళ్లకు పరిష్కారాలు చూపుతారని ప్రపంచ ప్రజలు టెంపరి ట్రంప్‌ను విశ్వసిస్తున్నారు. రిపబ్లికన్ అధ్యక్షుడిగా రెండు సార్లు గెలిచిన డొనాల్డ్ ట్రంప్ 2001-09 మధ్య డెమొక్రాటిక్ పార్టీలో, 2011-12 మధ్య స్వతంత్ర అభ్యర్థిగా రాజకీయాల్లో పని చేశారు. తొలి దశలో అధ్యక్షుడిగా పలు కుంభకోణాలు, పక్షపాత ధోరిణిలు, విచారణలు, అక్రమ లైంగిక సంబంధాలు లాంటివి ఎదుర్కొని అత్యంత వివాదస్పద అధ్యక్షుడిగా 'అన్‌ప్రెసిడెంటెడ్ (తనదైన కొత్తదనం)' అని పిలువబడ్డారు. 20 జనవరి 2025 రోజున అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన డొనాల్డ్ ట్రంప్ అమెరికా ఫస్ట్, అమెరికా ది గ్రేట్ అగైన్, ఇక స్వర్ణయుగమే, మూడవ ప్రపంచ యుద్ధం వద్దు, అక్రమ వలసలపై ఉక్కుపాదం, ఉగ్రవాద సంస్థల మెడపై కత్తులు అంటూ చేసిన ప్రసంగం రానున్న రోజుల్లో నిజం కావాలి. ట్రంప్ 2.0 పాలనకు గీటురాయిగా నిలువనున్న ప్రధాన అంశాలను ప్రస్తావించే ప్రయత్నం చేద్దాం. ట్రంప్ పదవీ బాధ్యతలు తీసుకోవడానికి కొన్ని గంటల ముందే ఇజ్రాయిల్, హమాస్‌ల మధ్య గత 15నెలలుగా జరుగుతున్న యుద్ధానికి సంబంధించిన కాల్పుల విరమణ, యుద్ధ ముగింపుకు అంగీకారం కుదరడం, తొలి దశ ఒప్పందం అమలులోకి రావడం జరుగుతున్నది. గత 1059 రోజులుగా జరుగుతున్న ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర లక్షల మందిని పొట్టన పెట్టుకో గాయాల పాలు చేయడం, కనీసం పది మిలియన్ల ఉక్రెనియన్లు నిరాశ్రయులుగా మారి ఆకలిచావుల అంచున ఉన్నారు.నేడు మాస్కో, కీవ్ నగరాల మధ్య చర్చలుప్రారంభమై, రెండు దేశాల మధ్య కనీసం సుహృద్భావ వాతావరణంలో ఓ అంగీకారానికి రావడానికి ట్రంప్ చొరవ చూపాల్సి ఉంది. కాల్పులు/యుద్ధ విరమణ చర్చలను ఉక్రెయిన్ అంగీకరిస్తున్నప్పటికీ రష్యా మాత్రం ససేమిరా అంటున్నది. ఉక్రెయిన్‌కు బాసటగా నిలుస్తూనే రష్యాను ఒప్పించడం కొంత కష్టంగానే తోస్తున్నది. సమీప దేశాల నుంచిఅక్రమ వలసలను నిరోధించడానికి సరిహద్దు చుట్టు ఇనుప గోపురశైలిలో కంచెలు నిర్మిస్తామని ట్రంప్ ఇప్పటికే




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

తెలియజేయడం విన్నాం. మెక్సికో, కెనడాల నుంచి అక్రమ వలసలను, మాదకద్రవ్యాల అక్రమరాకను కట్టడి చేయడానికి కఠినచర్యలు తీసుకోవడం, బహిష్కరణ వేటు వేయడం, అనధికార వలసదారులకు కల్లెంవేయడం, కఠిన శిక్షలువిధించడం, వీరిని ఆయా దేశాలకు తిరిగి అప్పగించడం జరుగుతుందనితెలిపారు.కెనడాను అమెరికాలో ఒకరాష్ట్రంగావిలీనం చేసుకుంటామని, ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడోను ఆ రాష్ట్ర గవర్నర్‌గా నియమిస్తామని ఎగతాళికూడా చేయడంచూసాం. విదేశాల అక్రమమానవ వలసలను కచ్చితంగా నివారించడానికి చర్యలు తీసుకోనున్నారు. మేడిన్ ఇన్ అమెరికా నినాదాన్ని కార్యరూపం దాల్చడానికి విదేశీ వస్తు వులపై, ముఖ్యంగా చైనా వస్తువుల వరదలపై 10 60 శాతంవరకు పన్నులు విధిస్తామని తెలియజేశారు. అమెరికా ఫస్ట్" అనే నినాదంతో స్వదేశీ వస్తువుల ఉత్పత్తి, వాణిజ్యానికి ఊపును తీసుకురావాలని చూస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ ఓటమి సమయంలో 06 జనవరి 2021 రోజున క్యాపిటల్ భవనంపై దాడి చేసిన దాదాపు 1,000 మంది ట్రంప్ అభిమానులు లేదా అనుచరులపై పెట్టిన కేసులను తొలగించి, వారిని దేశభక్తులుగా విడుదల చేస్తామని ప్రకటించారు. ఈ ఘటనలో తీవ్రనేరాలు చేసినవారికి మాత్రం శిక్షలు పడతాయని కూడా తెలిపారు.ప్రపంచమే అగ్నిగుండం అయిపోతున్నది. భూతాపం భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నది. పారిస్ ఒప్పందానికి లోబడి కార్బన్ ఉద్గారాల వాడకాన్ని తగ్గించి విద్యుత్తు వాహనాలకు పట్టంకట్టాల్సిఉంది. అధిక కార్బన్ ఉద్గారాలకు కారణమైన అమెరికా లాంటి అభివృద్ధిచెందిన దేశాలు వాతావరణ ప్రతికూల మార్పులకు చెక్‌పెట్టడానికి నిర్దిష్ట ప్రణాళికలను అమలు చేయాల్సి ఉన్నది.అబార్షన్ సమస్యను పరిష్కరించేందుకు కృషిచేయడం, అమెరికా అభివృద్ధికి దోహదపడే రంగాలకు పన్నుల్లో రాయితీలులేదా తగ్గించడం, ఎల్‌జిబిటిక్యూ లేదా ట్రాన్స్ జెండర్ వర్గాలకు చట్టపరమైన రక్షణలు కల్పించడం,విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేయడం, సామాజిక భద్రతకు పెద్దపీట వేయటం, ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యంఇవ్వడం, గృహనిర్మాణరంగానికి ఊపిరులూదడం,సెమీకండక్టర్ చిప్‌ల తయారీకి యూఎస్ చైనా తైవాన్‌ల సహకారం పెంచుకోవడం,ఏఐక్వాంటమ్ సైన్స్ రంగాలకుప్రాధాన్యం ఇవ్వడం,ఎగిరే కార్లను ప్రవేశపెట్టడం లాంటి ఎజెండాతో ట్రంప్ పాలన ప్రారంభం కానుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ●

# మరుగున పడుతున్న మాతృభాష?

**సి.హెచ్. పద్మ**

మనిషికి చావుపుట్టుకలు సహజం - ఇది కర్మ సిద్ధాంతం. అలాగే, భాషకూ చావుపుట్టుకలు ఉంటాయా? ఇది కచ్చితంగా ఖర్మ సిద్ధాంతమే. ఇది ప్రతి తెలుగు భాషాభిమానినీ వేధించే విషయం. ఒకవేళ భాషకు కాలం చెల్లిపోవటం నిజం అయితే, అది కొన్ని భాషలకేనా లేక అన్ని భాషలకూ ఈ గతి సంభవిస్తుందా? ఈ విషయంపై లోతైన చర్చ అవసరం. ఇక మన మాతృభాషను గురించి చాలా మంది భాషావేత్తలు ప్రస్తుత సామాజికాంశాలను, జరుగుతున్న పరిణామాలను ఎన్నో కోణాల నుండి పరిశీలించి, తెలుగుభాష కొంతకాలం తరువాత మృతభాషగా పరిణమించబోతుందని హెచ్చరిస్తున్నారు. అసలు భాష మరణించటం అంటే ఏమిటి అనే దానికి సమాధానంగా ఆ భాషను మాట్లాడేవారు కానీ, నేర్చుకొనేవారు కానీ లేకపోవటంగా మనం భావించవచ్చు. భాషా వినియోగ శూన్యతకు కారణాలు ఆ భాషను మాట్లాడే ప్రాంతంలోని సామాజిక అంశాలు ప్రపంచస్థాయి గుర్తింపును సంతరించుకోలేకపోవటం, భాషను సాధికారికంగా ఉపయోగించలేకపోవటం, మన భాషలో శాస్త్ర, సాంకేతిక విషయ బోధనలు లేకపోవటం వంటి ఎన్నో విషయాలను చెపుకోవచ్చు. తెలుగు అంతరించిపోతుందేమో అని మనం ఎంతో ఆందోళన చెందుతున్నాం. కానీ ఏది అసలైన తెలుగు అని మనం భావిస్తున్నాం? ప్రస్తుతం మనం మాట్లాడేదా? మన పూర్వుల వాడకంలో ఉన్న తెలుగా? ప్రస్తుత వినియోగంలో ఉన్నదే తెలుగు అనుకొంటే, ఇప్పుడు భాషలో సహజత్వం, తెలుగుతనం తగ్గుముఖం పట్టాయని ఆందోళన చెందుతున్నాం. అసలు భాషాస్వరూపమే తన రూపురేఖలు మార్చుకొంటూపోతుందని భావిస్తున్నాం. తెలుగుభాషకు దూరం అయినవారిగా, తెలుగుతనం తెలియని తెలుగువారిగా నిలిచిపోవలసివస్తుందేమో. ఇదంతా సహజమే అయితే, నన్నయ వంటి కవిశ్రేష్ఠుడు 'గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్' అని చెప్పటం - ఇటువంటి ఎన్నో అంశాలను ఎంతో ముందుచూపుతో గ్రహించటం వలనేనా! జరుగుతున్న విషయాలను గమనిస్తే, మన భాషకు గ్రహపట్టినట్టుగా భావించటం ఎంతో సమంజసం. మన మాతృభాష మరుగునపడుతూ ఉందనీ, కొంతకాలానికి పూర్తిగా తొలిగిపోతుందనీ మధనపడుతున్న మనం భాష పునరుద్ధరణకు పూనుకోవటం తప్పనిసరి అని భావించాలి. కొన్ని దేశాలు, వాటి సొంతభాషలోనే చిన్న చదువులనుండి, ఉన్నత చదువుల వరకూ చదువుకొనే అవకాశం కలిగించటమే కాకుండా, ఆయాదేశాలలో చదువుకోసమో, ఉద్యోగాల




కోసమో వచ్చేవారికి అక్కడి భాష వచ్చితీరాలనే తీరుతో వ్యవహరించటం వలన ఇటువంటి దేశాలకు వెళ్ళాలనుకొనే వారు తప్పనిసరిగా ఆయా దేశభాషలను నేర్చుకోవలసి రావటం వల్ల, ఆ దేశాల భాషావ్యాప్తి విస్తృతంగా జరుగుతూ వస్తుంది. అలాగే, తెలుగు ప్రాంతంలో విద్యను అభ్యసించటం కోసంగానీ,ఉద్యోగ బాధ్యతలు నిర్వహించటానికి గానీ వచ్చే ఇతర ప్రాంతాలవారికీ, ఇతర దేశాలకూ తెలుగు భాష కచ్చితంగా వచ్చితీరాలని నియమం మనకు ఉన్నట్లయితే, మన తెలుగు ప్రాంతానికి పై కారణాల కోసం వచ్చే విదేశీయులు సైతం మన తెలుగుభాషను నేర్చుకొని తీరాల్సి వస్తుంది. ఇది అమలులోకి వస్తే, కచ్చితంగా మనభాష కూడా విస్తృత వ్యాప్తిని, ప్రపంచస్థాయిలో ఆధిక్యతనూ తెచ్చుకొంటుంది. ఆంగ్లభాష రాకుండా మనం విదేశాలకు వెళ్ళి చదువుకోవటం కానీ, ఉద్యోగం కానీ చేయలేం. ఆంగ్లం అంత తప్పనిసరి అయింది నేడు.మరి మన తెలుగు ప్రాంతంలో అవే కారణాలతో వచ్చేవారికి మాత్రం తెలుగు భాష రాకపోయినా, అవకాశాలు అనేకం. అంతదాకా ఎందుకు తెలుగు మాట్లాడటం, రాయటం కూడా రాని అచ్చమైన తెలుగు వీరులు కూడా పరాయిభాషల ఆసరాతో గౌరవాలను పొందుతూ ఉండటం అనేది మనం గమనిస్తున్న నిత్య దౌర్భాగ్యం. ఇటువంటి ఎన్నో అంశాలు మన తెలుగును మరుగున పడేస్తున్నామనడంలో సందేహంలేదు. కర్మ సిద్ధాంతవాదులమైన మనం తెలుగు ఇక్కడ మరణించినా ఇంకోచోట ఇంకో పేరుతో మనుగడలో ఉంటుందన్న భావంతో సర్దుకుపోతున్నామనటం అతిశయోక్తికాదు.తెలుగు ప్రాంతంలో తెలుగుభాష అంతరించిపోతే, ఏ భాష మనుగడలోఉంటుంది? పూర్వం తెలుగుభాషలో చాలా వరకు శబ్దజాలం సంస్కృత, ప్రాకృత భాషలోని పదజాలంతో విడదీయరానంతగా కలిసిపోయి, మనం మాట్లాడే తెలుగులో అవి కూడా తెలుగు పదాలేనేమో అనుకొనే విధంగా అల్లుకొని పోయాయి. అలాగే, ప్రస్తుతం వాడకంలో ఉన్న తెలుగులో హిందీ, ఉర్దూ, అరబిక్, రష్యన్, ఆంగ్లం వంటి భాషల్లోని పదజాలం విస్తృతంగా చొచ్చుకొని వచ్చింది. ఈ పరభాషా పదజాల ప్రవేశాన్ని మనం ఆపగలమా? సముజాయించు, ఫిరాయించు, రోడ్డు, కారు వగైరా వగైరా పదాలు సహజమైన తెలుగు పదాల్లాగానే వాడబడుతున్నాయి. ఇలాంటి పదజాలాలు చిక్కని తెలుగును విలీనం చేస్తున్నాయి. ఇంతకుముందు చెప్పుకొన్నట్టి తెలుగు ప్రాంతంలో మనుగడకు ఎవరికైనా మినహాయింపు లేకుండా తెలుగు తప్పనిసరి అనే నియమం అమలుల్లోకి రాగలిగితేనే తెలుగుతనం పరిపుష్ఠం అయి చాలాకాలం మనుగడనుసాగిస్తుంది. ఆదిమకాలంలోని రకరకాల చప్పుళ్ళు, అరుపులు ఒక భాషగా రూపాన్ని సంతరించుకొని, ఇన్ని భాషలుగా విడిపోయి, కొంతకాలం ఆయా భాషలు తమ స్వయం ప్రతిపత్తిని స్థిరం చేసుకొని, మరల అన్ని భాషలు ఒకే భాషగా సమ్మిళితమై పూర్వపుస్థితికి జారిపోతామేమోననే సందేహం కలగక మానదు.ప్రస్తుతం చక్కని చిక్కని తెలుగుభాషావిలీనానికి వెనుక గల కారణాలను గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ●

# 'డోజ్'కు వివేక్ రామస్వామి గుడ్‌బై

## ఆశాఖపై కోర్టుకు వెళ్లిన అమెరికా ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య



**వాషింగ్టన్, జనవరి 21:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యవర్గం తొలిసారిగా ఏర్పాటు చేసిన డోజ్ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ)కి చట్టపరమైన సవాళ్లు ఎదురయ్యాయి. ప్రమాణస్వీకారం ముగిసిన నిమిషాల్లోనే దానిపై తొలి దావా దాఖలైంది. అమెరికాలోని అతిపెద్ద ఉద్యోగ సంఘమైన ది అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్‌గవర్నమెంట్ ఎంప్లాయీస్ దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అసలు అటువంటి డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేయడాన్నే ఈ పిటిషన్‌లో సవాల్ చేశారు. అది ఫెడరల్ అడ్వైజరీ కమిటీ చట్టపరమైన నిబంధనలు పూర్తి చేయలేదని పేర్కొంది. రోజువారీ అమెరికన్ల ప్రయోజనాల కోసం పనిచేయని వారి డోజీలో సభ్యులుగా ఉన్నారని దీనిలో ఆరోపించారు. వారు ప్రభుత్వ ఏజెన్సీల వ్యయనియంత్రణలను సూచిస్తుంటాని ఆ సంఘం పేర్కొంది. వాస్తవానికి ఫెడరల్ నిబంధనల ప్రకారం కమిషన్ లేదా టాస్క్‌ఫోర్సులను ఏర్పాటుచేసి, ప్రైవేటు రంగం నుంచిసూచనలు స్వీకరించవచ్చని గుర్తు చేసింది.

**డోజ్‌కు ఉద్యోగుల కేటాయింపు:** మరోవైపు డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్స్(డోజ్)ను ఏర్పాటు చేస్తూ అధ్య క్షుడు ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను జారీ చేశారు. ప్రభుత్వ పనితీరును మెరుగుపర్చడం, ఫెడరల్ టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్‌లను ఆధునీకరించడం వంటివి దీనిలో ఉన్నాయి. దీనికి మస్క్‌ను అధ్యక్షుడిగా అధికారికంగా ప్రకటించారు. డోజ్ సభ్యులను కూడా కేటాయించేలా ఆదేశాలు జారీ చేశారు. ట్రంప్ కార్యవర్గంలో కీలకమైన డోజ్ బాధ్యతల నుంచి భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్‌రామస్వామి వైదొలిగారు. ఒహాయో రాష్ట్ర గవర్నర్ ఎన్నికల్లో పోటీ చేయడానికి వివేక్ సమాయత్తమవుతున్నట్లు సంబంధిత వర్గాలు ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే. ఒహాయో గవర్నర్ ఎన్నికలు నవంబరు 2026లో జరగ నున్నాయి. ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్షఅభ్యర్థిగా అవకాశం కోసం రామస్వామి తీవ్రంగా ప్రయత్నించి విఫలమయ్యారు.

**అధ్యక్షుడిగా తొలిరోజే నలుగురిపై వేటు**
**వెయ్యి మంది అధికారులకు ట్రంప్ హెచ్చరిక**

అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన కొన్ని గంటల్లోనే ప్రభుత్వంలోని నలుగురు సీనియర్ అధికారులపై వేటు వేశారు. మరో వెయ్యి మందిని ఉద్యోగాల నుంచి తీసివేస్తామంటూ ఆయన హెచ్చరించారు. అధ్యక్ష కార్యాలయం ప్రస్తుతం అధికారుల వడపోత పనులు చూస్తోందని ట్రూత్ సామాజిక మాధ్యమం ద్వారా ట్రంప్ వెల్లడించారు. 'అమెరికాను మళ్లీ గొప్పగా మార్చాలి. మా విధానానికి అనుగుణంగా లేనివారంతా విధుల్లో కొనసాగలేరు. అలాంటి వారిని గుర్తించే ప్రక్రియలో మా అధ్యక్ష కార్యాలయం ఉంది. మునుపటి అధ్యక్షుడి హయాంలో నియమితులైనవారిలో అలాంటి వెయ్యిమందిని తొలగిస్తాం' అని నూతన అధ్యక్షుడు పేర్కొన్నారు.

ప్రెసిడెంట్స్ కౌన్సిల్ ఆన్ స్పోర్ట్స్, ఫిట్‌నెస్ అండ్ న్యూట్రీషన్, నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అడ్వైజరీ కౌన్సిల్, ప్రెసిడెంట్ ఎక్స్‌పోర్ట్ కౌన్సిల్‌కు సంబంధించి నలుగురు సీనియర్ అధికారులను ట్రంప్ తొలగించారు. వీరితోపాటు మరో వెయ్యి మందిని తొలగిస్తామంటూ హెచ్చరించారు. అంతకుముందు.. యుఎస్ కేపిటల్‌పై దాడి చేసిన తన మద్దతుదారులకు ఉపశమనం కల్పించారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. వీటికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు కూడా జారీ చేశారు.

**నా కుమారుడు చాలా పొడగరి : ట్రంప్**

పలు కేసుల సుడిగుండాల్లో చిక్కుకొని దోషిగా తేలినా.. పట్టినపట్టు వదలకుండా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టారు. ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ట్రంప్ మాట్లాడుతూ ఈ విజయంలో తన కుమారుడు బారన్ ట్రంప్ పాత్ర కీలకమంటూ కొనియాడారు. 'నా కుమారుడు బారన్ ట్రంప్ చాలా పొడగరి. యువత ఎలా ఓటింగ్ చేస్తారో అతడికి బాగా తెలుసు. బారన్ సూచనలతో కొన్ని కార్యక్రమాలు నిర్వహించాం. యువత ఓట్లతో 36పాయింట్లు గెలిచాం' అంటూ ప్రశంసలు కురిపించారు.



ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి

# వైదొలగిన యుఎస్

## మా పూర్తి మద్దతు ఉంటుంది: చైనా కీలక ప్రకటన

**బీజింగ్, జనవరి 21:** ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) నుంచి వైదొలగాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయించిన నేపథ్యంలో చైనా కీలక ప్రకటన చేసింది. యుఎస్ఎ వైదొలగినా డబ్ల్యుహెచ్ఒకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత అనూహ్య నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. అందులో ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా వైదొలగడం కూడా ఉంది. కొవిడ్ వ్యాప్తి సమయంలో ఈ సంస్థ బాధ్యతారహిత్యంగా వ్యవహరించినందుకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో చైనా స్పందించింది.

డబ్ల్యుహెచ్ఒకు తమ మద్దతు కొనసాగుతుందని ప్రకటించింది. 'ప్రపంచ ఆరోగ్య సంస్థను మరింత బలోపేతం చేయాలి తప్ప బలహీన పరచకూడదు' అని చైనా విదేశాంగ శాఖ అధికారి ప్రతినిధి జియాకున్ పేర్కొన్నారు. డబ్ల్యుహెచ్ఒ కార్యకపాలకు చైనా సహకారం ఉంటుందన్నారు. ఆరోగ్యకర ప్రపంచం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు.

# ఇటు డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం.. అటు పుతిన్-జిన్‌పింగ్ వీడియో కాల్

## రష్యా విషయంలో స్వరం మార్చిన ట్రంప్

**మాస్కో, జనవరి 21:** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేసిన సమయంలో అంతర్జాతీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా ప్రత్యర్థి దేశాలైన చైనా, రష్యా అధినేతలు జిన్‌పింగ్-పుతిన్ ఆ సమయంలో వీడియో కాల్ మాట్లాడుకున్నారు. జిన్‌పింగ్‌ను 'డియర్ ఫ్రెండ్' అంటూ పిలిచిన పుతిన్ రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత వృద్ధి చేసుకునే దిశగా చైనా అధ్యక్షుడితో చర్చలు జరిపారు. దీనికి సంబంధించిన వీడియోను రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ విడుదల చేసింది. చైనాను అమెరికా పెద్ద పోటీదారుగా భావిస్తుండగా రష్యాను ముప్పుగా పరిగణిస్తోంది. ప్రపంచంలోని ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఈ రెండు నిరంకుశ దేశాల నుంచి సవాలు ఎదుర్కొంటున్నాయని గతంలో మాజీ అధ్యక్షుడు జో బైడెన్ విమర్శలు చేశారు. ఇప్పుడు అగ్రదేశానికి కొత్త అధ్యక్షుడు వచ్చిన వేళ జిన్‌పింగ్, పుతిన్ వీడియో కాల్ మాట్లా



డటం ప్రాధాన్యం సంతరించుకుంది.

అమెరికా 47వ అధ్యక్షుడిగా సోమవారం ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. తర్వాత రష్యా విషయంలో ట్రంప్ చేసిన అసాధారణ వ్యాఖ్యలు రిపోర్టర్లను ఆశ్చర్యపర్చాయి. ఉక్రెయిన్ యుద్ధం విషయంలో పుతిన్‌ను తీవ్రస్థాయిలో విమర్శించారు. 'ఆయన ఒప్పందం చేసుకోవాలి. సంధి కుదుర్చుకోకుండా రష్యాను నాశనం చేస్తున్నాడని అనుకొంటున్నాను. రష్యా పెద్ద చిక్కుల్లో పడనుంది' అని విలేకర్లతో వ్యాఖ్యానించారు. గతంలో పుతిన్‌ను బాగా అభిమానించిన ట్రంప్‌లో మార్పు రావడం గమనార్హం.

# గల్ఫ్‌ఆఫ్ మెక్సికో ఇకపై గల్ఫ్ ఆఫ్ అమెరికా

## మెక్సికో వ్యతిరేకిస్తున్నా ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వు




**వాషింగ్టన్, జనవరి 21:** అందరూ ఊహించినట్లే ట్రంప్ తన సొంతకాల పరంపరను ప్రారంభించారు. గల్ఫ్ ఆఫ్‌మెక్సికో పేరును గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారుస్తూ ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులు జారీచేసారు. ట్రంప్ ఈ సందర్భంలో మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యుత్తమ శక్తిమంతమైన దేశంగా ఆస్థానాన్ని అది పొందిందని అన్నారు. జనవరిలో మార్ ఎలాగో ఎస్టేట్‌లో జరిగిన సభలో పాల్గొన్నపుడు తొలిసారి ప్రస్తావించిన ట్రంప్ ఇపుడు ఏకంగా ఉత్తర్వులే జారీ చేసారు. ప్రస్తుతం ఈప్రదేశాలను మాదకద్రవ్యాలు కంట్రోల్ చేస్తున్నాయని, ఈముఠాలు అమెరికా సరిహద్దుల్లోకి చొచ్చుకువస్తున్నాయని తాము ఈ ముఠాల ఆగడాలను కట్టడిచేస్తామని ప్రకటించారు. ఆరులక్షల చదరపు మైళ్ల సముద్రాన్ని గల్ఫ్ ఆఫ్ మెక్సికోగా వ్యవహరిస్తారు. ప్రపంచంలోనే తొమ్మిదో అతిపెద్ద జలవనరు అది.తొలిసారి ఈపేరును 16వ శతాబ్దంలో స్పెయిన్‌కు చెందిన అన్వేషకులు వినియోగించారు. ఈక్రమంలో ట్రంప్ ప్రతిపాదనలను మెక్సికో తొలినుంచి వ్యతిరేకిస్తోంది. ఆదేశం అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ మాట్లాడుతూ 1607లో గల్ఫ్ ఆఫ్‌మెక్సికో పేరును వాడిన మ్యాప్‌లుచూపించారు. గతంలో కూడా అమెరికాను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా వ్యవహరించే వారన్నారు. మౌత్ ఆఫ్ రియో గ్రాండ్ అనే ప్రదేశంలో అమెరికా మెక్సికోల మధ్య సరిహద్దులు ప్రారంభం అవుతాయన్నారు. అమెరికా ఆర్థికవ్యవస్థకు ఈప్రదేశం అత్యంత కీలకమైనదని ఈ ప్రదేశంలో అమెరికాలో వినియోగించే సగానికిపైగా శుద్ధిచేసిన గ్యాస్ తయారీకేంద్రాలున్నాయి. అమెరికాలో అమలు చేసే 40శాతం మత్స్యసంపద ఇక్కడే లభిస్తుంది. ఇక గ్రీన్‌ల్యాండ్ కొనుగోలుపరంగా కూడా తమతోపాటు డెన్మార్క్ కలిసివస్తుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. ఆయన ఓవల్ ఆఫీసులో బాధ్యతలు చేపట్టిన తర్వాత మాట్లాడుతూ గ్రీన్‌ల్యాండ్ ఒక అద్భుతప్రదేశం అని అంతర్జాతీయ భద్రతకోసం ఇది అమెరికా అధీనంలో ఉండటం చాలా అవసరమన్నారు. ఈ క్రమంలో మాతో డెన్మార్క్ కలిసొస్తుందని కచ్చితంగా విశ్వసిస్తున్నట్లు ట్రంప్ అన్నారు. ఇప్పటికే ట్రంప్ బృందం ఒకపర్యాయం గ్రీన్‌ల్యాండ్‌కు వెళ్లి చర్చలు కూడా జరిపింది.

ఆర్జీకర్ వైద్యురాలి హత్యాచార కేసులో కీలక పరిణామం..

# మృతదేహంపై మహిళ డిఎన్ఎ ఆనవాళ్లు



**కోల్‌కతా, జనవరి 21:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషి సంజయ్‌రాయ్‌కి న్యాయస్థానం జీవితఖైదు విధించిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా సెంట్రల్ ఫోరెన్సిక్ లాబోరేటరీ కోర్టుకు సమర్పించిన రిపోర్టులోని విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. మృతురాలి శరీరంపై ఓ మహిళ డిఎన్ఎ లభించినట్లు అందులో పేర్కొంది. జూనియర్ వైద్యురాలి అత్యాచార ఘనటలో దోషిగా తేలిన సంజయ్‌రాయ్ డిఎన్ఎ 100 శాతం మృతురాలి శరీరంపై కనుగొన్నారు. అదేవిధంగా అతికొద్ది స్థాయిలో ఓ మహిళ డిఎన్ఎ సైతం బయటపడింది. అయితే అది పొరపాటున ఈ డిఎన్ఎతో కలిసిందా లేక సదరు మహిళ కూడా నేరంలో భాగమైందా అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. విచారణలో భాగంగా జూనియర్ వైద్యురాలి శవపరీక్ష వీడియోను పరిశీలించిన న్యాయమూర్తి పోస్టుమార్టం కోసం ఉపయోగించిన వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో స్టెరిలైజ్ చేయలేదని ఈ వీడియోను చూస్తే అర్థమవుతోంది. తగిన సదుపాయాలు లేని కారణంగా వైద్య సిబ్బంది తగిన ప్రోటోకాల్ పాటించలేదని తెలుస్తోంది. కానీ తప్పనిసరి పరిస్థితిలో వారు ఈ విధుల్ని నిర్వర్తించడం మినహా మరో మార్గం లేదు అని వ్యాఖ్యానించారు. ఈ నేరంలో మరికొందరి ప్రమేయం ఉందని జూనియర్ వైద్యురాలి తండ్రి గతంలో ఆరోపణలు చేశారు. తమ కూతురి గొంతుపై గాయాలున్నా స్వాబ్ సేకరించలేదని కేసు ఛేదించడానికి సిబిఐ ఎక్కువగా ప్రయత్నించడంలేదన్నారు. ఈ ఘటనలో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నట్లుగా డిఎన్ఎరిపోర్టులో వెల్లడైందని అధికారులుతనకు తెలిపినట్లు ఆయన వెల్లడించారు.

# ట్రంప్ కుటుంబమే వలసవాదుల మయం..

## తండ్రి హయాంనుంచే బీజాలు..ఇపుడు చట్టం వర్తిస్తుందా?



**వాషింగ్టన్, జనవరి 21:** అమెరికా 47వ అధ్యక్షుడుగా డొనాల్డ్‌ట్రంప్ బాధ్యతలు స్వీకరిస్తూనే జన్మతఃవచ్చిన పౌరసత్వంపై ఉక్కుపాదం మోపారు. శతాబ్దాల చరిత్ర ఉన్న ఈ చట్టాన్ని రద్దుచేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీచేయడంతో అసలు ట్రంప్ కుటుంబమే వలసవాదుల కుటుంబం అన్న వాదన తెరపైకి వచ్చింది. రాజకీయవేత్తలు, ప్రైవేటు వ్యక్తులు, కుంభకోణాల చరిత్ర ఉన్న ట్రంప్‌ల కుటుంబంలో ఆధునిక రాజకీయ వంశవృక్షం అన్న విమర్శలు ఎదురవుతున్నాయి. ట్రంప్‌తండ్రి ఫ్రెడ్‌ట్రంప్ 1905-1999 వరకూ జీవించారు. ఆయన జర్మన్ వలసవాదులకు జన్మించారు. బ్రాంక్స్‌లో పుట్టిన ఫ్రెడ్ నిర్మాణ రంగంనుంచి రియల్‌ఎస్టేట్ టైకూన్‌గా ఫ్రెడ్ ట్రంప్ ఆర్గనేజేషన్‌ను క్వీన్స్‌లో పెంచారు. ఫ్రెడ్‌పైన అక్రమ లాభాలు, పన్ను లమోసం, హౌసింగ్ విధానాల్లో వర్ణ వివక్ష, 1927 నాటి హౌసింగ్ చట్టాన్ని ఉల్లంఘించారన్న ఆరోపణలున్నాయి. కూ క్లక్స్ క్లాన్ మార్చిలో పాల్గొన్నారని అరెస్టులు కూడా చేసారు. ఇక ట్రంప్ తల్లిమేరి మెక్‌లాయిడ్ ట్రంప్ 1912-2000 వరకూ ఉన్నారు. ఆమె స్కాటిష్ ఇమ్మిగ్రెంట్.లూయిస్ ద్వీపంలో జన్మించారు. అమెరికాకు 1930లో వచ్చి ఇంటి పనిమనిషిగా 50 డాలర్లకు పనులుచేసేవారు. ఆ తర్వాత ఫ్రెడ్‌ను వివాహం చేసుకున్నారు. ఐదుగురు పిల్లలు జన్మించారు. మేరియాన్నే, ఫ్రెడ్ జూనియర్, ఎలిజబెత్ డొనాల్డ్, రాబర్ట్‌లు పుట్టారు. ట్రంప్ సోదరి మేరియాన్నే ట్రంప్ 1937నుంచి 2023 మధ్యలో జీవించారు. అమె ఫెడరల్ జడ్జిగా దశాబ్దాలపాటు పనిచేసారు. రీగన్, క్లింటన్‌ల హయాంలో కూడా ఉన్నారు. డొనాల్డ్ ట్రంప్‌ను వ్యతిరేకించేవారు. ఆమె సోదరి మేరిట్రంప్‌తో ప్రైవేటు చిట్‌చాట్‌లో ట్రంప్‌ను వ్యతిరేకించేవారు. ఇక ఫ్రెడ్‌కుమారుడు ఫ్రెడ్ జూనియర్ 1938 నుంచి 1981మధ్యకాలంలో పెరిగారు. కుటుంబ వ్యాపారం ముందు నిర్వహించేవారు. తాగుడుకు బానిస అయి కెరీర్ నాశనం చేసుకున్నారు. గుండెపోటుతో 42 ఏళ్లకే చనిపోయేంతవరకూ పైలట్‌గా కూడా పని చేసారు. ఫ్రెడ్‌జూనియర్‌కు ఇద్దరుపిల్లలు. మేరిట్రంప్, ఫ్రెడ్‌ట్రంప్-3, ఆ తర్వాత మేరి కుటుంబాన్ని తరచూ విమర్శిస్తూ మేరి వార్తల్లో నిలిచారు. ఇక ఫ్రెడ్‌ట్రంప్‌కు జన్మించిన ఎలిజబెత్ ట్రంప్ గ్రావు 1942లో జన్మించారు. జెపిమోర్గాన్‌లో పనిచేసారు. డాక్యుమెంటరీ నిర్మాణం జేమ్స్ గ్రావ్‌ను పెళ్లాడారు. పామ్ బీచ్‌లో ఉంటారు. వారికి పిల్లలు లేరు. ఇక ట్రంప్‌సోదరుడు రాబర్ట్‌ట్రంప్ 148 నుంచి 2020వరకూ ఉన్నారు. డొనాల్డ్‌కు విధేయుడుగా ఉండేవారు. ట్రంప్ సంస్థలోనే సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేసారు. పిల్లలు లేకపోవడంతో ఒకరిని దత్తత తీసుకున్నాడు. ఇక డొనాల్డ్ జాన్‌ట్రంప్ పరంగాచూస్తే ఆయన మొదటిభార్య ఇవానా ట్రంప్ 1949లో పెళ్లాడారు. చెక్ అమెరికా బిజినెస్ మహిళ ముగ్గురు పిల్లలున్నారు. 2022లో ఆమె చనిపోయారు. ఆమెకు డొనాల్డ్‌ట్రంప్ జూనియర్ ట్రంప్‌సంస్థలో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఇవాంక ట్రంప్ అధ్యక్షుడికి సీనియర్ సలహాదారుగా కూడాపనిచేసారు. జారేడ్ కుష్నర్‌ను పెళ్లాడారు. వారికి అరబెల్లా, జోసెఫ్, థియోడర్ అనే ముగ్గురుపిల్లలున్నారు. ఇక ఎరిక్‌ట్రంప్ ట్రంప్ సంస్థలోనే ఉపాధ్యక్షుడు. లారాట్రంప్‌ను పెళ్లాడి ఇద్దరుపిల్లలతో ఉన్నాడు. ఇక ట్రంప్ రెండోభార్య మార్లా మ్యాపిల్స్‌ను 1963లో పెళ్లాడాడు. ఆమె టెలివిజన్ పర్సనాలిటీ. ఒక కుమార్తె టిఫానీ ట్రంప్ జార్జిటౌన్ లా గ్రాడ్యుయేట్ నిరాడంబరంగానే ఉంటారు. ఇక ప్రస్తుత భార్య మెలానియా ట్రంప్ 1970లో ఆమెను వివాహమాడారు. సాల్వేనియన్ అమెరికా ప్రాంతానికి చెందిన ఆమె మాజీ మోడల్. వారికి బారన్ ట్రంప్ అనే కుమారుడున్నాడు.

# ఆసుపత్రినుంచి సైఫ్ డిశ్చార్జి

## మరో వారం రోజులపాటు విశ్రాంతి




**ముంబయి, జనవరి 21:** బాలివుడ్‌నటుడు సైఫ్ అలీఖాన్ ముంబయి లీలావతి ఆసుపత్రినుంచి డిశ్చార్జి అయ్యారు. ఆరురోజులపాటు ఆయన ఆసుపత్రిలో చికిత్సపొందినతర్వాత సమగ్ర పరీక్షలు జరిపిన వైద్యులు ఆయన్ను డిశ్చార్జి చేయవచ్చని సిఫారసులు చేసారు. భారత్‌లో అక్రమంగా ప్రవేశించిన బంగ్లాదేశీయుడు సైఫ్ అలీఖాన్ ఇంట్లోప్రవేశించి అలజడి సృష్టించిన నేపథ్యంలో ఖాన్‌కు నిందితుడికి జరిగిన పెనుగులాటలో సైఫ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్రమంలోనే నిందితుడు తన కత్తితో సైఫ్‌పై దాడిచేయడంతో 2.5 అంగుళాల కత్తిముక్క ఆయన వెన్నుభాగంలో నిలిచిపోయింది. దీనితో వెంటనే ఆయన్ను ముంబయి లీలావతికి తరలించి శస్త్రచికిత్సలుచేసి కత్తిముక్కను తొలగించారు. ఐసియులో కొన్నిరోజులు తర్వాత ప్రత్యేక వార్డులో మరికొన్నిరోజులు చికిత్సలు పొందిన తర్వాత సైఫ్‌ను మంగళవారం డిశ్చార్జిచేసారు. అయితే మరో వారం రోజులపాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. అలాగే సందర్శకులు ఎవ్వరినీ కూడా అనుమతించవద్దని పదేపదే విశ్రాంతికి భంగం కలిగించుకోవద్దని కూడా సూచించారు. సైఫ్ డిశ్చార్జి సందర్భంగా లీలావతి ఆసుపత్రి, సైఫ్ నివాసం వద్ద భారీ బందోబస్తును ఏర్పాటుచేసారు. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు షరీఫుల్ ఇస్లామ్ షెహజాద్ అనే బంగ్లాదేశీయుడిని అరెస్టుచేసారు. భారత్‌లోకి రాగానే ఆతని పేరును బిజోయ్‌దాస్‌గా మార్చుకున్నాడు. బెంగాల్‌లో మరొకరి ఆధార్‌సాయంతో సిమ్‌కార్డుకొనుగోలుచేసి వినియోగించినట్లు తెలుస్తోంది. నిందితుడిని సైఫ్ నివాసం బాంద్రా నివాసానికి తీసుకుని వచ్చి సీన్‌రిక్రియేట్‌చేసారు.

# తాలిబన్లతో అమెరికా ఒప్పందం

## ఖాన్‌మహ్మద్ విడుదలకు యుఎస్ ఓకే



**ఇస్లామాబాద్, జనవరి 21:** అమెరికాకు తాలిబన్లకు మధ్య ఖైదీల మార్పిడి ఒప్పందం కుదిరింది. అమెరికాలో ఖైదీగా ఉన్న ఆఫ్గన్ ఫైటర్ ఖాన్ మహ్మద్‌ను విడిపించుకోడానికి తమ వద్ద ఉన్న అమెరికా ఖైదీలను విడుదలచేస్తామని తాలిబన్‌ప్రభుత్వం తెలిపింది. రెండు దశాబ్దాల క్రితం అరెస్టు అయిన ఆఫ్గన్ ఫైటర్ ఖాన్ మహ్మద్ ప్రస్తుతం కాలిఫోర్నియాలోని జైలులో జీవితఖైదు శిక్షలో ఉన్నాడు. ఖాన్‌ను తమకు అప్పగిస్తే తమ వద్ద ఉన్న ఇద్దరు అమెరికా ఖైదీలను విడుదల చేస్తామని విదేశాంగశాఖ ప్రకటించింది. యుఎస్‌తో తాము జరిపిన సుదీర్ఘచర్చల అనంతరం ఈసమస్య పరిష్కారం అయినట్లు తాలిబన్ అధికారులు తెలిపారు. ఖతార్‌మధ్యవర్తిత్వంతో ఈమార్పిడి ఒప్పందం కుదిరింది. ఇరుదేశాలమధ్య సాధారణ సంబంధాలస్థాయికి రావడానికి ఈచర్యలు దోహదంచేస్తున్నట్లు తెలిపారు. అమెరికా ఖైదీల్లో ఒకరయిన ర్యాన్‌కార్బెట్ కుటుంబం మీడియాతో మాట్లాడుతూ ర్యాన్ దూరం అయిన 894 రోజులు తమ జీవితంలో అత్యంత సవాళ్లతో కూడుకున్నవన్నారు. విదేశీపర్యటనలో ఉండగా తాలిబన్లు కిడ్నాప్‌చేసారని తిరిగి ఇన్నాళ్లకు తమకు అప్పగిస్తున్నందుకు అమెరికా ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నామన్నారు.




నక్సల్స్‌లేని భారత్ దిశగా

# ఓ కీలక అడుగు

## కేంద్ర మంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, జనవరి 21:** చత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. దీనిపై తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. ఇది నక్సల్స్ లేని భారత్ దిశగా కీలక అడుగని వ్యాఖ్యానించారు. దేశంలో దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందన్నారు. ఇది నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ. మన భద్రతా బలగాలకు ఇది గొప్ప విజయం. నక్సల్స్‌లేని భారత్ దిశగా ఇది ఓ కీలక అడుగు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉంది. సిఆర్‌పిఎఫ్, ఒడిశా, చత్తీస్‌గఢ్‌కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్‌లో భాగమయ్యాయి అని అమిత్ షా స్పందించారు. చత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు జిల్లాలైనా గరియాబంద్, నౌపాడలో జనవరి 19 రాత్రి నుంచి ఈ ప్రత్యేక ఆపరేషన్ జరుగుతోంది. పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కీలక నేతలు కూడా ఉన్నారు.


# పంచాయతీ పోరుకు తుది ఓటర్ల జాబితా!



**శ్రీనగర్, జనవరి 21:** జమ్ముకాశ్మీర్ ఎన్నికల కమిషన్ పంచాయతీ ఎన్నికలకు ఓటర్ల జాబితాలను సవరించి తుదిజాబితాను ప్రకటించడంతో మొత్తం 70 లక్షల మంది అర్హులైన ఓటర్లు ఉన్నట్లు తేలింది. వీరంతా కూడా కేంద్రపాలితప్రాంత పంచాయతీ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఈనెల ఒకటవ తేదీనే తుదివిడత జాబితాను ప్రకటించేందుకువీలుగా సవరణలను ఆమోదించింది. రివిజన్‌ను గత ఏడాది నవంబరు 11వ తేదీ నుంచే ప్రారంభించారు. మొత్తం 3,41,072 మంది కొతనత ఓటర్లు వచ్చారు. వీటిలో 1,10,768మంది ఓటర్లను తొలగించారు. కొందరు మరణించడం లేదా వేరొకచోటికి బదలీకావడం వంటివి జరిగాయి. వీటితోపాటు 10,726మంది ఓటర్లు సవరణలుచేసుకోగా 31,180 మంది ఓటర్లు ఇతర పంచాయతీ హల్కాస్, వార్డులకు తరలిపోయినట్లు గుర్తించారు. తుదివిడతగా జాబితా మొత్తం 7000670 మంది ఉన్నట్లు తేలింది. వీరిలో 35,66,475మంది పురుషులు, 34,34,048 మంది మహిళలు ఉంటే 147 మందిట్రాన్స్‌జెండర్లు కూడా ఉన్నారు. జనవరి ఒకటవ తేదీనాటికి 18 ఏళ్లునిండినవారికి తుది విడత ఓటర్లజాబితాలో చేర్చారు. 2023 అక్టోబరు నవంబరునెలల్లో జరగాల్సిన ఎన్నికలు వాయిదాపడుతూ వచ్చాయి. ఒబిసి రిజర్వేషన్లపరంగా తలెత్తిన వివాదంతో వాయిదాపడ్డాయి. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు కూడా అదేవిధంగా ఉన్నాయి. 2023 అక్టోబరునవంబరునెలల్లోనే మున్సిపాలిటీల కాలపరిమితి ముగిసింది. పంచాయతీలు ఐదేళ్ల కాలపరిమితి 2024 జనవరితో ముగిసింది. ఇక బిడిసిలు కూడా ఐదేళ్ల కాలపరిమితి ముగియడంతో వాటికి సైతం ఎన్నికలు జరగలేదు. జస్టిస్ జనక్‌రాజ్ కోత్వాల్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీలో రిటైర్డ్ ఐఎఎస్ రాజ్‌కుమార్ భగత్, ఎస్‌కౌస్త్ మాజీ ప్రొఫెసర్ మొహిందర్‌సింగ్ భద్వాల్‌లు పనిచేస్తున్నారు. ఈ కమిషన్ నివేదిక ఆధారంగానే ఇపుడు ఎన్నికల రిజర్వేషన్లు కూడా పూర్తిచేస్తామని ఎన్నికల అధికారులు చెపుతున్నారు.

తుర్కియే హోటల్‌లో అగ్నిప్రమాదం

# 69 మంది మృతి, మరో 51 మందికి తీవ్రగాయాలు



**అంకారా, జనవరి 21:** వాయవ్య టుర్కియేలో మంగళవారం ఒక హోటల్ రిసార్టులో జరిగిన అగ్నిప్రమాదంలో 69 మందివరకూ చనిపోయారు. తుర్కియే అంతర్గత వ్యవహారాల మంత్రి ప్రమాదం వివరాలను వెల్లడించారు. తాళ్లసాయంతో అతిథులు అక్కడినుంచి బయటపడాలని ప్రనయత్నించారు. కిటికీలనుంచి బెడ్‌షీట్లు తాళ్ల మాదిరిగా వేలాడుతు కనిపించాయి. బయటపడేందుకు కొందరు దూకే ప్రయత్నంచేసి చనిపోయారు. అనేక మంది తుర్కియే మంత్రులు సంఘటన ప్రాంతానికి చేరుకుని రక్షణ చర్యలుప్రారంభించారు. దేశరాజధాని అంకారాకు వాయవ్యంగా 170 కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్తల్‌కాయ రిసార్టులో ఈప్రమాదం జరిగింది. అంతర్గత వ్యవహారాల మంత్రి అలీ యెర్లికాయా మాట్లాడుతూ ప్రస్తుతం 66 మంది చనిపోయారని, 51 మంది తీవ్ర గాయాలపాలయినట్లు తెలిపారు. 12 అంతస్తుల్లో నిర్మించిన గ్రాంట్ కర్తాల్‌హోటల్‌లో ఈ ప్రమాదం తెల్లవారుజామున 3.27 గంటలకు జరిగింది. హోటల్‌ను ఎక్కువశాతం కలపతోనే నిర్మించారు. మొత్తం 238 మంది అతిథులు హోటల్‌లో ఉన్నట్లు తెలిపారు. రెండువారాలపాటు స్కూళ్లకు సెలవులు రావడంతో గెస్ట్‌లు ఎక్కువమంది వచ్చినట్లు తేలింది. ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇప్పటికీ నిర్ధారణ కాలేదు. మంటలను అదుపుచేయడం ఒకదశలో అగ్నిమాపక సిబ్బందికి కూడా కష్టతరంగా మారింది. అయితే తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఇప్పటికీ ఆ కార్యక్రమం కొనసాగుతూనే ఉందని మంత్రి వెల్లడించారు.

# గేట్ల మరమ్మతుపై నిర్లక్ష్యంతో జూరాల నుంచి నీటి లీకేజి

### ఖాళీ అవుతున్న ప్రాజెక్టు

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** తెలంగాణలో కృష్ణా నదిపై ఉన్న తొలి ప్రాజెక్టు అయిన ప్రియదర్శిని జూరాల డ్యామ్ నుంచి నీరు లీక్ అవుతున్నది. ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేయించకపోవడంతో తుప్పు పట్టి, రబ్బర్‌లు ఊడిపోయాయి. దీంతో మొత్తం 12 క్రస్ట్ గేట్ల నుంచి నీరు దిగువకు పోతున్నది. ఇందులో 8 గేట్ల రోప్ దెబ్బతిన్నది. అయినప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడంతో జూరాల ప్రాజెక్టు భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జూరాల ప్రాజెక్టును 1995లో ప్రారంభించారు. 9.68 టీఎంసీల సామర్థ్యంతో దీనిని నిర్మించారు. ఇటీవల కర్ణాటకలో కురిసిన భారీ వర్షాలకు జలాశయం నిండు కుండలా ఉంది. ప్రాజెక్టు పర్యవేక్షణ చేసే ఇంజనీర్ల నిర్లక్ష్యం కారణంగా నీరువృథా అవుతోన్నది. నక్రెస్ట్ గేట్లకు సకాలంలో మరమ్మతులు చేయక పోవ డంతో తుప్పుపట్టి గేట్లకు అమర్చిన రబ్బర్లు ఊడిపోయాయి. దీంతో ఆ ప్రాతంలో నీరు లీకవుతుండటంతో క్రమంగా ప్రాజెక్టు ఖాళీ అతువున్నది. వేసవి నాటికి పరిస్థితి ఇలాగే కొనసాగితే జూరాలపై ఆధారపడిన ప్రజలకు నీటి సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నది. అందులో సుమారు మూడు టిఎంసిల సామర్థ్యంతో సిల్ట్ కూడా ఉంది.

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు అభినందనలు

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన డోనాల్డ్ ట్రంప్‌నకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ అభినందనలు తెలిపారు. సహజంగా ప్రజలచేత ఎన్నికయిన వారెవరైనా అబినందించాల్సిందేనని అన్నారు. పాలస్తీనా, ఇజ్రాయిల్ మధ్య ప్రశాంతతకు దారి తీసినందుకు స్వాగతిస్తున్నట్టు చెప్పారు. అలాగే పాలస్తీనా విధ్వంసానికి గురయిందని, ఆ దేశ పునరుద్ధరణకు కూడా సాయం చేయాల్సిన బాధ్యత అమెరికాపై ఉందన్నారు.



పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ రంగనాథ్

## హైడ్రా పోలీస్‌స్టేషన్ ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** హైడ్రా ప్రధాన కార్యాలయంలో ఉన్నటు వంటి బుద్ధభవన్ పక్కనే ఏర్పాటు చేస్తున్న పోలీసు స్టేషన్ కార్యాలయ ఏర్పాట్లను మంగళవారం కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా పోలీసు స్టేషన్లో కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష నిర్వహించి పోలీసు స్టేషన్ తరహాలోనే లోపల గదులు, కేబిన్ల నిర్మాణాలు వుండాలని తెలిపారు. స్టేషన్ అధికారుల క్యాబిన్లతోపాటు ఫిర్యాదు దారులకు కల్పించాల్సిన వసతులపై సమీ క్షించారు. అలాగే హైడ్రా పోలీసు స్టేషన్ సైన్ బోర్డులు ప్రముఖంగా కనిపించేలా చూడాలని, పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల వాహనాల పార్కింగ్ సౌకర్యం వుండేలా చూడాలని అధికారులకు సూచించారు.

## నిరుద్యోగులకు నష్టం లేకుండా స్పౌజ్ బదలీలు చేపట్టాలి

### రాష్ట్ర డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగులకు నష్టం లేకుండా స్పౌజ్ బదిలీలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. విద్యాశాఖ విడుదల చేసిన 834 మంది ఉపాద్యాయ స్పౌజ్ జాబితాలో కొన్ని జిల్లాలకి ఎక్కువ మంది ఉపాద్యాయులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి నిరుద్యోగులకు నష్టం జరగకుండా వచ్చే డీఎస్సీలో పోస్టులపై ప్రభావం చూపకుండా ఆయా జిల్లాల్లో పోస్టులు తగ్గకుండా చూడాలని ప్రభుత్వానికి విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా హన్మకొండ, కరీంనగర్, సిద్దిపేట, వరంగల్, మహబూబ్ నగర్, నిజామాబాద్, మేడ్చల్ జిల్లాలకు ఎక్కువ సంఖ్యలో స్పౌజ్ బదిలీలతో రావడం వల్ల రాబోయే డీఎస్సీపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. కాబట్టి క్లియర్ వెకెన్సీలపై ప్రభావం లేకుండా చూడాలని ప్రభుత్వానికి.. అలాగే విద్యాశాఖ అధికారులకు తెలంగాణ రాష్ట్ర డీఎడ్. బీఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి చేసింది. స్పౌజ్ బదలీల్లో భాగంగా ఉపాధ్యాయ దంపతులు దరఖాస్తు చేసుకున్న జిల్లాలకు బదిలీ చేసేందుకు ప్రభుత్వం తాజాగా జీఓలు జారీచేసిన నేపథ్యంలో.. బదలీ కాబడిన ఉపాధ్యాయుల జాబితాను పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవీ నరసింహారెడ్డి సోమవారం ఆయా డీఈఓలకు పంపారు. మొత్తం 834 మందిని బదిలీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జీవో 317 స్పౌజ్ బదిలీల్లో కొందరికి కాలేదని పిర్యాదులు వస్తున్న నేపథ్యంలో కొందరు ఉపాధ్యాయులు పాఠశాల విద్య డైరెక్టర్‌కని సంప్రదించగా .. జాబితాలో మిస్ అయిన వారు వారి అప్పీల్‌ను వెంటనే తగిన ఆధారాలతో సంబంధిత డీఈవో కార్యాలయంలో సమర్పించాలని సూచించినట్టు ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి.



ధర్నాలో నినాదాలు చేస్తున్న తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు

## ఆదివాసీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### మాజీ ఎంపీ మిడియం బాబురావు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జనవరి 21, ప్రభాతవార్త:** ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎంపి మిడియం బాబురావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ అధ్యక్షతన మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి బాబురావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న ఎస్టీ కోయ, గుత్తి కోయ వలస ఆదివాసీయులకు కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వటంలేదని, వీరంతా పుట్టుకతో ఆదివాసీలు అయినప్పటికీ ఎటువంటి ప్రభుత్వ పథకాలు వీరికి అందటం లేదన్నారు. రైతు రుణమాఫీ ఆదివాసీలకు కూడా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధర్నాకు సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ హాజరై మద్దతు తెలిపారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు

### గ్రామ సభల్లోనే అర్హుల ఎంపిక

### మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వనున్నామని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుందని మంగళ వారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. మంగళవారం నుంచే గ్రామాల్లో గ్రామ సభలు, వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి రేషన్ కార్డులు రానివారు, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయను న్నారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో అప్లికేషన్‌లు పెట్టుకోవాలని మంత్రి సూచించారు. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని... గత 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా? అని బీఆర్ఎస్‌ను ప్రశ్నించారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న రూ. 10 వేలను రూ. 12 వేలకు పెంచడం జరిగిందన్నారు. అలాగే దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు రూ. 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందని మంత్రి తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ 500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీని రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుకున్నామన్నారు. రైతులకు రూ. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని.. సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇచ్చామని.. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలతోపాటు ఈనెలలోనే మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయన్నారు.



తనిఖీలు చేస్తున్న అధికారులు

## కిడ్నీ రాకెట్ గుట్టురట్టు

### పేరుకే ఆస్పత్రి.. లోపల జరిగేదంతా దందా

**హైదరాబాద్ (హుడా కాంప్లెక్స్), జనవరి 21, ప్రభాతవార్త:** ఎలాంటి ప్రభుత్వ అను మతులు లేకుండా కిడ్నీ మార్పిడి జరుగుతోందన్న సమాచారంతో ఎల్బినగర్ ఎసిపి కృష్ణయ్య, రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఎం హెచ్ఎ గీత, సరూర్‌నగర్ పీ హెచ్‌సీ వైద్యురాలు అర్చన, జిహెచ్ఎంసి అధికారులు, సరూర్‌నగర్ పోలీసులతోపాటు సిబ్బంది సంఘటనా హాస్పిటల్‌కు చేరుకుని తనిఖీలు చేపట్టారు. అమాయకుల్ని ఆసరాగా చేసుకొని సరూర్‌నగర్ లోని అలకనంద హాస్పిటల్‌లో కిడ్నీ రాకెట్ దందా కొనసాగిస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన అమ్మా యిలకు డబ్బులు ఆశచూపి పక్క రాష్ట్రానికి సంబంధించిన డాక్టర్లు తీసుకొచ్చి ఇక్కడ ఉన్న హాస్పిటల్ వాళ్లతో కుమ్మక్కయి కిడ్నీలను విక్రయించి డబ్బులు దండుకుంటున్నారు. ఈ విషయం బయటికి వెలుగు చూడడంతో మెడికల్ ఆఫీసర్ హాస్పిటల్ వద్దకు చేరుకుని పోలీసుల సహకారంతో విచారణ చేపట్టారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నలుగురు రోగులను అంబులెన్స్‌లో గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. అయితే వైద్యులు చికిత్స మధ్యలోనే వదిలి పెట్టారు. ఈ హాస్పిటల్‌లోని వైద్యులు, సిబ్బంది అంతా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందినవారని అధికారులు తెలిపారు. భవనాన్ని సీజ్ చేశారు.

# మహిళా రైతులకు ప్రోత్సాహకం

### వెదురు సాగుతో ఆదాయం పెంపు

### తొలి విడతలో ఆరు జిల్లాల్లో విస్తరణ

### రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రధానంగా మహిళా రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గాను రాష్ట్రంలో వెదురు సాగు చేపట్టాలని తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా థర్మల్ విద్యుత్ కేంద్రాల నుంచి వెలువడే కాలుష్యం నియంత్రణకు వెదురు కలపను తప్పనిసరిగా వాడాలని ఇంధన నూతన విధానంలో రాష్ట్రాలకు కేంద్రం స్పష్టం చేసింది. ఇందుకు బొగ్గుకు బదులుగా వెదురును వాడాలని సూచించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం వెదురు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు చెట్టుకు 120 రూపాయల వరకూ రాయితీ అందిస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో వెదురు సాగును ప్రోత్సహించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో వెదురు సాగు పెంపునకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్దమయ్యారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణలో లక్షలాది ఎకరాల సాగు భూమి ఉంది. నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో వరి, మిర్చి, మొక్కజొన్న, వంటి ఆహార పంటలు సాగు చేస్తుంటారు. ఇక నీరు తక్కువగా ఉండే మెట్ట ప్రాంతాల్లో వాణిజ్య పంటలు వేస్తుంటారు.

అయితే ఎక్కువగా రైతులు సంప్రదాయ పంటల వైపే మొగ్గుతుంటారు. అటువంటి సందర్భాల్లో లాభాలు పెద్దగా ఉండవు. ఈ నేపథ్యంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ శాఖ ప్రణాళికలను రూపొందించింది. రాష్ట్రంలో వెదురు సాగును ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకుంది. జాతీయ వెదురు మిషన్ పథకం కింద రైతులకు రాయితీ ఇవ్వడంతో పాటుగా, గిరిజన ప్రాంతాల్లో మహిళా రైతులు వెదురు సాగును చేపట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా 2 లక్షల ఎకరాల్లో వెదురు సాగు చేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం కుమురంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో సుమారు 2,200 ఎకరాల్లో వెదురు పంటను సాగు చేస్తున్నారు. దీన్ని మరింత విస్తరింప చేసి, తద్వారా మహిళా రైతులకు ఆదాయాన్ని సమకూర్చేందుకు వెదురు సాగుపై అవగాహన కల్పించటంతో పాటుగా, సాగువైపు మళ్లేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. మహిళా సాధికారతలో భాగంగా తెలంగాణలోని స్వయంసహాయక సంఘాల ద్వారా 32 జిల్లాల్లో వెదురు సాగు చేపట్టేలా వారిని ప్రోత్సహించనున్నారు. వెదురు సాగుకు అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించనున్నట్లు తెలిసింది.

నర్సరీల్లో మొక్కల్ని పెంచి వాటిని రైతులకు పంపిణీ చేయనున్నారు. తొలి విడతలో కొత్తగూడెం, నాగర్‌కర్నూల్, ఆదిలాబాద్, ములుగు, భూపాలపల్లి, ఆసిఫాబాద్ జిల్లాల్లో మహిళా రైతులను ఎంపిక చేసి ఇటీవల పంట సాగుపై హైదరాబాద్‌లో శిక్షణ కూడా ఇప్పించారు. వీరికి త్వరలో మొక్కలు పంపిణీ చేయనున్నారు.

# నుమాయిష్‌ను నగరం బయట నిర్వహించండి

### సిఎం రేవంత్‌రెడ్డికి

### బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రతి ఏటా నిర్వహించే నుమాయిష్‌పై గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నగరం మధ్యలో ఈ ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం వల్ల ఎగ్జిబిషన్‌కు వచ్చే వేలాది మంది ప్రజలతో భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడుతుందని తెలిపారు. గంటల తరబడి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. గతంలో నుమాయిష్‌లో అగ్నిప్రమా దాలు జరిగిన సంఘటనలను కూడా రాజాసింగ్ గుర్తుచేశారు. ఇరుకు ప్రదేశం కావడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు నష్టం ఎక్కువగా జరిగే అవకాశం ఉందని అన్నారు. అందుకే నుమాయిష్‌ను నగరం అవతలకు మార్చాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సిటీ బయట 100–200 ఎకరాల్లో ఈ నుమాయిష్‌ను నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డిని విజ్ఞప్తి చేశారు. నుమాయిష్‌కు వచ్చేవారి నుంచి పార్కింగ్ పేరుతో అడ్డగోలుగా దోచుకుంటున్నారని రాజాసింగ్ అన్నారు. కారు పార్కింగ్‌కు రూ.150 వసూలు చేయడం సబబేనా అని ప్రశ్నించారు. నుమాయిష్ పార్కింగ్ లాట్ కేటాయింపుల్లోనూ పెద్ద కుంభకోణం ఉందని రాజాసింగ్ ఆరోపించారు. ఈ పార్కింగ్ ఛార్జీల ఖరారుకు టెండర్ పిలిచారా అని ప్రశ్నించారు. ఛార్జీలపై జిల్లా కలెక్టర్ తమను సంప్రదించలేదని స్పష్టం చేశారు. నుమాయిష్ ఎగ్జిబిషన్ కోసం వచ్చే వారి కోసం నిర్వాహకులే ఉచితంగా పార్కింగ్ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయినా ప్రభుత్వ స్థలంలో పార్కింగ్ ఫీజులు వసూలేంటని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలంలో ఫ్రీ పార్కింగ్ కల్పించాలని డిమాండ్ చేశారు.

# ముమ్మాటికీ ఇది ప్రజావ్యతిరేక పాలన

### మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 21:** ప్రజాపాలన కాదు, మీది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సోకాల్డ్ ప్రజాపాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా అర్థమైందా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న గ్రామ సభల సాక్షిగా ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఊరూరా తిరగబడుతున్న జనం, ఎక్కడిక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే కాంగ్రెస్ ఏడాది పాలన పెద్ద ఫెయిల్యూర్ అని అర్థమవుతున్నదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాల్లో, మంత్రులందరూ పక్క రాష్ట్రాల్లో బిజీగా ఉంటే ప్రజలను ఎవరు పట్టించుకోవాలె అని అడిగారు. ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణం అని పేర్కొన్నారు. పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామ సభలు నిర్వహిస్తుంటే, మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎంఎల్ఎలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. అలాంటపుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా..? అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా..? అని ప్రశ్నించారు.

**కాంగ్రెస్ నాయకుల పాపం, అధికారులకు శాపంగా మారింది**

కాంగ్రెస్ నాయకుల పాపం, అధికారులకు శాపంగా మారిందని, సమాధానం చెప్పలేని పరిస్థితి అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభలు దగా.. ఆరు గ్యారెంటీలు అమలు దగా..రుణమాఫీ చేయడం దగా..పంట బోనస్ ఇవ్వడం దగా..రైతు భరోసా అమలు దగా..రేషన్ కార్డుల జారీ దగా..ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక దగా అని మండిపడ్డారు.

# పిఎం కిసాన్ పెంచాలి

### జీరో ప్రీమియంతో పంటల బీమా

### కేంద్ర ఆర్థిక మంత్రితో రైతు ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకంలో ప్రస్తుతం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని రెట్టింపు చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు రైతు ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రితో రైతు ప్రతినిధులు సమావేశమయ్యారు. వ్యవసాయ రుణాలపై వడ్డీ రేటు తగ్గింపు, ప్రీమియం చెల్లించనవసరం లేకుండా పంటల బీమా పథకం అమలు చేయాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ రంగంలో అనేక సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో ప్రతిపాదనలపై కూలంకషంగా చర్చించారు. ప్రధానంగా పంటల సాగు పెట్టుబడి నిమిత్తం పీఎం కిసాన్ స్కీమ్‌లో ప్రస్తుతం ఇస్తున్న రూ.6 వేల నుంచి రూ.12 వేలకు పెంచే అవసరాన్ని వివరించారు.

## కెసిఆర్ కుటుంబం పాపాలకు కారణం ఈటలే

### కమీషన్లు పుట్టించిందే బిఆర్ఎస్ పార్టీ

### ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

**హైదరబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** కెసిఆర్ కుటుంబం పాపాలకు ఈటెల రాజేందర్ ఒక కారణమని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కమీషన్లు పుట్టించిందే బిఆర్ఎస్‌పార్టీ అని బిఆర్ఎస్‌హయాంలో సెక్రటేరియట్‌లో కమీషన్లకు కెరాఫ్ అడ్రస్‌గా హరీష్‌రావు ఈటెలనే ఉండేవారని ఆయన ఆపాదించారు. భూములు అన్యాక్రాంతం చేస్తున్నారని ఆనాటి ప్రభుత్వం నుంచి ఈటలను బహిష్కరించారని గుర్తుచేశారు. ఆర్థికమంత్రిగాపనిచేసిన ఈటలను బిఆర్ఎస్ ఎందుకు బహిష్కరించిందో తెలియదా అని ఆయన అన్నారు. ఈటల బ్రహ్మానందం, అమ్రేష్‌పురి మీడియా సమావేశంలో నటనా నైపుణ్యం ప్రదర్శిస్తారు అని ఆయన అన్నారు. ఈటల పలుకులు అన్ని సత్య పలుకులు అనుకొని మోసపోతాం అని ఎద్దేవా చేశారు. 2014 తరువాత, అంతకుముందు ఈటల, హరీశ్‌రావు ఆస్తులు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. మీ పాపాలు కడుగేసుకోవడానకి బిజెపిలో చేరారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్కీంల పార్టీ అని ఆయన గుర్తుచేశారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌కు గుండెపోటు



పద్మారావుగౌడ్ (ఫైల్)

**హైదరాబాద్ (సికిందరాబాద్), జనవరి 21 ప్రభాతవార్త:** సికిందరాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీస్పీకర్ తిగుళ్ల పద్మారావుగౌడ్ గుండె పోటుకు గురయ్యారు. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌కు వ్యక్తిగత పనుల కోసం పద్మారావుగౌడ్ శనివారం హైదరాబాద్ నుంచి బయల్దేరివెళ్లారు. ఆదివారం సాయంత్రం ఛాతీలో నొప్పి రావడంతో ఆయనతో ఉన్నవారు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి పద్మారావుగౌడ్‌కు స్టంట్ వేశారు. ఇప్పుడు ప్రాణాపాయం ఏమీలేదని వైద్యులు ధ్రువీకరించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మంగళవారంరాత్రి డెహ్రాడూన్ నుంచి బయలుదేరి బుధవారం తెల్లవారుజామున హైదరాబాద్ చేరుకుంటారని వివరించారు.

## ప్రజలను ఉద్యమాల్లో భాగస్వాములను చేయడమే కర్తవ్యం

### సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సిపిఎం సమరశీల పోరాటాలకు సిద్ధం కానుంది. ఈ నెల 25 నుంచి సంగారెడ్డిలో జరగనున్న పార్టీ రాష్ట్ర మహా సభల్లో ఇందుకు సంబంధించిన నిర్ణయాలను తీసుకోనున్నారు. సంగారెడ్డిలో జరగనున్న పార్టీ మహాసభల కోసం ప్రజా నాట్యమండలి రూపొందించిన పాటల సిడిని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, చుక్క రాములు, టి జ్యోతి, డిజి నరసింహారావు, ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, హైదరాబాద్ కార్యదర్శి ఎన్ మారన్న తదితరులు పాల్గన్నారు. ప్రజలను ఐక్యం చేసి ఉద్యమాల్లో భాగస్వాములను చేయడమే తమ కర్తవ్యవమని అన్నారు. పార్టీ మహాసభల్లో సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు సమాయత్తమవుతామని చెప్పారు. మహాసభల సందేశాన్ని ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో ప్రముఖులు, రచయితలు పాటలు రాశారని రాఘవులు చెప్పారు. దేశంలో, రాష్ట్రంలో ప్రమాదకరమైన రాజకీయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కుల, మతాలతో నిమిత్తం లేకుండా ప్రజలను ఐక్యం చేసి నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన ఘనచరిత్ర ఉందన్నారు. అలాంటి సంప్రదాయాన్ని తెలంగాణ ప్రజలు నిలబెట్టడానికి ముందుకు రావాలని రాఘవులు పిలుపునిచ్చారు.



ప్రజాభవన్‌కు పోటెత్తిన దరఖాస్తుదారులు

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 5,736

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 21, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 5,736 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 132దరఖాస్తులు,విద్యుత్ శాఖకు సంబంధించి 131 దరఖాస్తులు, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 43దరఖాస్తులు,ప్రవాసీ ప్రజావాణీకి సంబంధించి 1దరఖాస్తు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 5,332 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 97 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా జి.చిన్నారెడ్డి.ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్యలు పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# సచివాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, భూభారతి చట్టంపై వర్క్‌షాప్

### హాజరైన సిఎస్ శాంతికుమారి, అధికారులు రామకృష్ణారావు, రవిగుప్తా, వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 21:** తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూభారతి చట్టం, 2025పై మంగళవారం సచివాలయంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూభారతి చట్టం, 2025 వివరించేందుకే ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ భూభారతి చట్టం, 2025పై రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రెవెన్యూ పరిపాలనను క్రమబద్ధీకరించడంతోపాటు జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా సమగ్ర భూసంస్కరణలు తీసుకురావడమే ప్రభుత్వ విజన్ అని అన్నారు. ఈ చట్టం సమర్థవంతమైన వ్యవసాయ భూపరిపాలన విధానాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. మొత్తం 19 రాష్ట్రాల్లో అనుసరిస్తున్న రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి, నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తిని అనుసరించి 2024 జూలై 1న ముసాయిదా చట్టాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. ప్రజల నుండి వచ్చిన పలు సూచనలను స్వీకరించిన తరువాతే ఈ చట్టంను రూపొందించామని ఆయన తెలియజేశారు. శాసనసభ ఆమోదం పొందిన ఈ చట్టాన్ని గవర్నర్ కూడా ఆమోదించడంతో ఈ నెల 4న గెజిట్ నోటిఫికేషన్ వెలువడిందన్నారు. యూజర్ ఫ్రెండ్లీ పోర్టల్‌ను తయారు చేయడంతో పాటు అవసరమైన నియమ, నిబంధనలను రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ద్వారా రాష్ట్రాన్ని పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు ఉద్దేశించిన ముఖ్యాంశాలను వివరించారు. సోలార్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్టులు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, గ్రీన్ హైడ్రోజన్ వంటి పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభి వృద్ధికి ప్రోత్సాహకాలను అందించడం ద్వారా, రాష్ట్ర వినియోగదారులకు స్వచ్ఛమైన, విశ్వసనీయమైన, సరసమైన విద్యుత్‌ను అందించడానికి కృషి చేస్తూ, రాష్ట్రానికి ఇంధన భద్రతను నిర్ధారించడం ఈ విధానం లక్ష్యం అన్నారు.

ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, రవిగుప్తా, వికాస్‌రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు దానకిషోర్, రిజ్వీ, క్రిస్టినా జోంగ్తు, కార్యదర్శులు లోకేష్ కుమార్, యోగితా రాణా, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరీశ్, ఇతర అధికారులు వర్క్‌షాప్‌కు హాజరయ్యారు.

# తొలి పది ఫైళ్ల సంతకాలపై విమర్శల వెల్లువ



## మెఘా ఇంజినీరింగ్ రూ.15వేల కోట్ల పెట్టుబడులు

### దావోస్‌లో తెలంగాణ ప్రభుత్వంతో 3 కీలక ఒప్పందాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 21:** దావోస్‌లో తెలంగాణ ప్రభుత్వంతో మెఘా ఇంజనీరింగ్ కంపెనీ మూడు కీలక ఒప్పందాలు చేసుకుంది. రాష్ట్రంలో 2,160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్ ఏర్పాటుకు పరస్పర అవగాహన ఒప్పందం (ఎంవోయూ)పై సంతకాలు చేసింది. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో మెఘా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ లిమిటెడ్ కంపెనీ కృష్ణారెడ్డి ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ప్రాజెక్టుపై దాదాపు రూ.15 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. నిర్మాణ దశలో దాదాపు వెయ్యి మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత అదనంగా మరో 250 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అవసరమైన ఉద్యోగుల నియామకాలకు కంపెనీ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ కూడా నిర్వహిస్తుంది. ఈ చర్చల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 లక్ష్య సాధనలో పాలు పంచుకునేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు మెఘా కంపెనీ అధినేత ప్రకటించారు. దీంతో పాటు మెఘా కంపెనీ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు మరో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. తెలంగాణ అంతటా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ సిస్టమ్ ప్రాజెక్టును స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూపై సంతకాలు చేశాయి. రాష్ట్రంలో ఎంపిక చేసిన ప్రదేశాలలో100 ఎంవీహెచ్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ వ్యవస్థను ఈ కంపెనీ అభివృద్ధి చేస్తుంది. దీనికి రూ.3000 కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చింది. దీంతో రెండేండ్లలో 1000 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు, 3000 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. ఇంధన నిల్వ, గ్రిడ్ స్థిరత్వం, పీక్ లోడ్ నిర్వహణలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుంది. మెఘా కంపెనీ పర్యాటక రంగంలోనూ పెట్టుబడులకు ముందుకొచ్చింది. అనంతగిరిలో వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్నెస్ రిసార్ట్ ఏర్పాటు కు చేసేందుకు మెఘా కంపెనీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన మౌలిక సదుపాయాల సంస్థ భాగస్వామ్యంతో ఈ రిసార్ట్‌ను అభివృద్ధి చేసేందుకు రూ.1000 కోట్ల పెట్టుబడి పెడుతుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే దాదాపు రెండు వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది.

## కెజి నుంచి పిజి వరకూ ఉచిత విద్య

### పబ్లిక్‌సర్వీస్ కమిషన్ విద్యార్థులకు రూ.15వేల స్టైపెండ్

### ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి రెండో మేనిఫెస్టో



**న్యూఢిల్లీ, జనవరి 21:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ ఎన్నికల వాగ్దానాలు ఇచ్చేస్తోంది. ఎలాగైనా సరే ఈసారి ఢిల్లీపీఠాన్ని సాధిం చుకోవాలన్న లక్ష్యంతో బిజెపి ఎన్నికల వ్యూహాలు అమలుచేస్తోంది. రెండో విడతగా మళ్లీ మ్యానిఫెస్టో విడుదలచేసింది. ఈసారి పూర్తిగా విద్యారంగం పైనే దృష్టిపెట్టింది. కేజినుంచి పీజీవరకూ ప్రభుత్వ సంస్థల్లో ఉచిత విద్య, పోటీ పరీక్షలకోసం వెళ్లే ఢిల్లీయువతకు ఒకేసారి రూ.15 వేలవరకూ ఆర్థికసాయం, పోటీపరీక్షలురాసే అభ్యర్థులకు రెండుసార్లు ప్రయత్నిస్తే వారికి రెండుసార్లుప్రయాణరుసుము, దరఖాస్తురుసుము తిరిగి చెల్లింపు, ఎస్సీ విద్యార్థులకు ప్రతినెలా రూ.1000 స్టైఫండ్,మ హిలలకు ఆరునెలల వేతనంతోకూడినప్రసూతి సెలవులు ఉంటాయని ప్రకటించారు. పీఎం స్వనిధి యోజన లబ్దిదారులసంఖ్యను రెట్టింపుచేస్తామని ప్రకటించింది. ఢిల్లీలో ఆటో ట్యాక్సీ డ్రైవర్లకోసం సంక్షేమ బోర్డును ఏర్పాటుచేస్తామని, పదిలక్షల జీవితబీమా రూ.5 లక్షలప్రమాదబీమా, ఆటో, ట్యాక్సీ రాయితీ వాహనాల బీమా, ఆటోడ్రైవర్ల పిల్లలకు ఉన్నతచదువులకోసం ఉపకార వేతనాలు ఉంటాయని కేంద్ర మాజీ మంత్రి అనురాగ్‌ఠాకూర్ వెల్లడించారు.

## గ్యాంగ్‌స్టర్లను కారులోనే ఎన్‌కౌంటర్ చేసిన యుపి పోలీస్

**షామ్లీ(యుపి), జనవరి 21:** యూపిలోని షామ్లీజిల్లాలో కారులోపరారవుతున్న గ్యాంగ్‌స్టర్లను అదుపులోకి తీసుకునే క్రమంలో రెండువైపులా జరిగిన కాల్పుల్లో దుండగులు నలుగురు మరణించారు. పారిపోతున్న దుండగులను పట్టుకునేందుకు పోలీసులు వారి వెనకనే వెంబడించారు.గ్యాంగ్‌స్టర్ ముస్తఫా కగ్గా ముఠాకు చెందిన నలుగురు వ్యక్తులు కారులో వెళుతున్నట్లు మంగళవారం ఉదయం స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. దాంతో మాటువేసి ఆ దుండగులను అరెస్టుచేసేందుకు పోలీసులు యత్నించారు. అయితే పోలీసులను పసిగట్టిన దుండగులు కారులో తప్పించుకునే ప్రయత్నంచేసారు. కానీ ఎస్టీఎఫ్‌పోలీసులు వారిని సినీఫక్కీలో వెంబడించారు. షామ్లీజిల్లాలోని ఝిన్‌ఝునా ఏరియాలో వారి వాహనాన్ని చుట్టుముట్టారు. దుండగులు పోలీసులపై కాల్పులుజరపడంతో పోలీసులు వెంటనే అన్నివైపులనుంచి కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో గ్యాంగ్‌స్టర్ ముస్తఫా ముఠాకు చెందిన అర్షద్, మంజీత్,సతీష్‌తోపాటు మరో గుర్తుతెలీని వ్యక్తంచనిపోయాడు. ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. అయితే చికిత్సలో ఉండగానే చనిపోయారు. కాల్పుల్లో ఎస్టీఎఫ్ ఇన్‌స్పెక్టర్‌కు కూడా తీవ్ర గాయాలయ్యాయి.

### అధ్యక్షుడిగా తొలి సంతకాలు సైతం వివాదాస్పదమే..!

**వాషింగ్టన్, జనవరి 21:** వలసవాదుల కుటుంబనుంచే వచ్చిన రిపబ్లికన్ అభ్యర్థి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తొలిరోజే చేసిన సంతకాలు వివాదాలను రేకెత్తిస్తున్నాయి. వివాదాలు ట్రంప్‌కు కొత్తేమీ కాకపోయినా తాను అనుకున్నది చేసి చూపిస్తానన్న మొండి పట్టుదల ట్రంప్‌కు సొంతం. ఆకోవలోనే ఆయన తొలిరోజే ఆయన సంతకాలుచేసిన అత్యంత కీలకమైన పదిఫైళ్లపై విమర్శలు వస్తున్నా వాటిని అమలులోకి తీసుకువచ్చేందుకు ట్రంప్ పట్టుదలతో ఉన్నారు. వాటిలో ముఖ్యంగా అక్రమ వలసల సామూహిక కట్టడి ఒకటి, అమెరికాలో ఉన్న విదేశీయుల పిల్లలకు ఇచ్చే జన్మతహా పౌరసత్వ హక్కు చట్టాన్ని రద్దుచేసారు. శతాబ్దాలకాలంగా అమలులో ఉన్న ఈ చట్టం రద్దుచేయడం అంత సులువేమీ కాదు.రాజ్యాంగ సవరణ జరగాలి. ఎంతో సంక్లిష్టమైన ఈ చట్టం రద్దుతోట్రంప్ మరోసారి వివాదాల్లోకి చేరినట్లుస్పష్టం అవుతోంది. ఇప్పటికే డోజ్ వ్యవస్థపై అమెరికా ప్రభుత్వఉద్యోగులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. మొదటిరోజు సంతకాలుచేసిన ఫైళ్ల వివరాలను పరికిస్తే...

1. ప్రపంచ ఆరోగ్యసంస్థనుంచి వైదొలిగే ఉత్తర్వులపై సంతకాలుచేసారు. చైనాకంటేఎక్కువ నిధులు ఇస్తున్నట్లుపేర్కొంటున్న ట్రంప్ ఆమేరకు సంస్థ కార్యకలాపాలు లేవని వాదిస్తున్నారు.

2. అలాగే వర్క్‌ఫ్రంహోం విధానాలను రద్దుచేసారు. ఫెడరల్ ప్రభుత్వ ఉద్యోగులు అందరూ కూడా ఆఫీసులకు రావాలని, పూర్తికాలం పనిచేయాలన్న ఆదేశాలపై ఉత్తర్వులు జారీచేసారు. కొవిడ్‌కాలంలో వైరస్ వ్యాప్తిని నివారించేందుకు వీలుగా వర్క్‌ఫ్రంహోం ఇచ్చారు. అంతేకాకుండా ఇపుడు ఆఫీసులకు రావాలని, వర్క్‌ఫ్రంహోం అలవెన్సులు రద్దుచేస్తామని ప్రకటించారు.

3. అలాగే ప్యారిస్‌లో చేసుకున్న పర్యావరణ పరిరక్షణ ఒప్పందంనుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించే ఫైలుపైనా సంతకంచేసారు. తన తొలి హయాంలోనే ఈనిర్ణయం తీసుకున్నా బైడెన్ హయాంలో మళ్లీ అమలుకు తెచ్చారు.

4. వలసవాదులు, శరణార్థులుగా వస్తున్నవారిపై కఠిన ఆంక్షలు అమలుచేస్తున్నారు. సామూహిక అక్రమ వలసలను కట్టడిచేస్తామని చెప్పిన ట్రంప్ దక్షిణ అమెరికా సరిహద్దుల్లో అత్యవసరపరిస్థితిని ప్రకటించి ప్రత్యేక బలగాలనునియమించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేసారు. బర్త్‌రైట్ సిటిజన్‌షిప్‌పైనా సంతకం చేసారు.

5. క్యాపిటల్‌హిల్స్‌పై దాడికేసులో నిందితులుగా ఉన్న 1500 మంది తన మద్దతుదారులకు ట్రంప్ క్షమాబిక్ష ప్రసాదించే మరో ఉత్తర్వుపైనా సంతకంచేసారు. అమెరికా క్యాపిటల్‌హిల్‌పై ఆయన మద్దతుదారులు 2020 ఎన్నిక చెల్లందంటూ పార్లమెంటు భవనంలోకి ప్రవేశించి విధ్వంసం సృష్టించారు. ఆకేసులో 1500మందితోపాటు ట్రంప్ పేరును కూడా చేర్చిన సంగతి తెలిసిందే.

6. ఇక అమెరికాలో రెండేరెండు జండర్స్ అనిస్త్రీపురుషులు మాత్రమేనని చెపుతూ ట్రంప్ ఎల్జీబిటిక్యూ సమానత్వంపైనా రద్దుచేస్తూ ఉత్తర్వులు జారీచేసారు. కేవలం మహిళలు, పురుషులను మాత్రమే రెండు జండర్లుగా గుర్తిస్తామని అన్నారు.

7. దేశంలో ఇంధన ఉత్పత్తిని పెంచేందుకు నేషనల్ ఎనర్జీ ఎమర్జెన్సీ ఉత్తర్వులపైనా సంతకంచేసారు. దీనితో స్వదేశంలో డ్రిల్లింగ్ కార్యకలాపాలు పెరుగుతాయి. ప్రపంచదేశాలకు అమెరికానుంచే చమురు, గ్యాస్ ఎగుమతులు పెరుగుతాయని ఆయన అన్నారు.

8. అదేవిధంగా సోషల్‌మీడియా సంస్థ టిక్‌టాక్‌పై నిషేధం 75 రోజులపాటు నిలిపివేసారు. ఎందుకంటే సంస్థలో 50శాతం అమెరికా ఇన్వెస్టర్ల వాటాలకు అంగీకరించడంతో చైనాయాప్ యజమాని సంస్థ టిక్‌టాక్‌పై నిషేధం ఉత్తర్వులు తాత్కాలికంగా నిలిపివేసారు.

9. అధ్యక్షుడుగా సంతకం చేసిన తొలిరోజే ఆక్రమిత గాజా ప్రాంతంలో ఇజ్రాయెలీ సెటిలర్లపై ఉన్న ఆంక్షలన్నింటినీ తొలగిస్తూ ఉత్తర్వులపై సంతకంచేసారు. పాలస్తీనియన్లపైవీరంతా దాడులుచేసి వారిపై అకృత్యాలకు పాల్పడినట్లు అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. గత అధనయక్షుడు జోబైడెన్ యంత్రాంగం ఇజ్రాయెలీ సెటిలర్లపై ఆంక్షలు ప్రకటించింది.

10. ఇక మరింతముఖ్యంగా తనముందున్న అధ్యక్షుడు జోబైడెన్ ఇటీవలికాలంలో చేపట్టిన అన్ని కార్యాచరణలను నిషేధిస్తూ రూపొందించిన ఉత్తర్వులపైనా సంతకంచేసారు. వీటిలోముఖ్యంగా ట్రంప్ క్యూబాను ఉగ్రవాదంప్రోత్సహించే దేశాల జాబితానుంచి తొలగిస్తున్నట్లుప్రకటించారు. ఈ ఉత్తర్వుపైనా సంతకంచేసారు.



## స్నేహం, సౌభ్రాతృత్వాల పెంపునకు క్రీడలు దోహదం

### రాజీవ్‌గాంధీ స్మారక క్రికెట్ పోటీలను ప్రారంభించిన దీపాదాస్ మున్షీ



రాజీవ్‌గాంధీ స్మారక అండర్ 19 టీ20 లీగ్ క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభిస్తున్న దీపాదాస్‌మున్షీ, చిత్రంలో విహెచ్ తదితరులు

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** క్రీడలు స్నేహ, సౌభ్రాతృత్వాలను పెంపొందిస్తాయని, క్రీడల్లో కుల, మత, ప్రాంతాలనే భేదాభిప్రాయాలు ఉండదని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. రాజీవ్ గాంధీ 18వ స్మారక అండర్19 డే అండ్ నైట్ టీ20 లీగ్ క్రికెట్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలు అంబర్‌పేటలోని వాటర్ వర్క్స్ మైదానంలో మంగళవారం ప్రారంభ మయ్యాయి. వీటిని క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంత రావు, ఏఐసీసీ సెక్రటరీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పి.విశ్వనాథన్, తమిళనాడు ఎమ్మెల్యే జె.ఎ. హసన్. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, తెలంగాణ ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కమలాకర్‌రావు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్వర్ రావు, టీపీసీసీ ప్రధాన కార్యదదర్శులు ఆర్. లక్ష్మణ్‌యాదవ్, బొల్లు కిషన్, పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్‌తో కలిసి దీపాదాస్ మున్షీ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటుకు కృషి చేయడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభా పాటవాలను పెంపొందించు కోవడానికి ఇలాంటి పోటీలు దోహదం చేస్తాయని చెప్పారు. మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు గత18 సంవత్సరాలుగా రాజీవ్ గాంధీ పేరుతో ఈ అండర్19 టీ20 క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఏటా తాను ఇద్దరు క్రీడాకారులను ఎంపికచేసి వారికి ప్రోత్సహ మందిస్తున్నానని తెలిపారు. శ్రీలంక, యూఏఈ, మలేషియా దేశాలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి క్రికెట్ ఆటగాళ్లు ఈ పోటీలలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ ఫెడరేషన్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ శంభుల శ్రీకాంత్ గౌడ్, క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆది అవినాష్, సీపీఎఫ్ ప్రెసిడెంట్ సయ్యద్ సాదిక్ పాషా,సీఎఫ్ఎస్ఐ ప్రధాన కార్యదర్శి అమర్జిత్ కుమార్, టెక్నికల్ సెక్రటరీ రజినీకాంత్, మహేందర్ గౌడ్, షకీల్, మన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పాలిత రాష్ట్రాల్లో నమోదవుతున్న పేపర్ లీకేజీ ఘటనలు

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తీవ్రఆరోపణలు



**న్యూఢిల్లీ, జనవరి 21:** బిజెపిపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోప ణలు చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీ ఘటనలు నమోద వుతు న్నాయన్నారు. పేపర్ లీక్‌లను యువత హక్కులను కాలరాసే ఆయుధంగా కాషాయ పార్టీ మార్చు కుందని ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో నిత్యం ఇలాంటి ఘటనలు చోటుచోచేసుకుంటున్నాయి. నిరసనలు చేపట్టిన బిపిఎస్‌సి అభ్యర్థులపై పోలీసులు లాఠీ ఛార్జి చేశారు. అభ్యర్థులను కలిసినప్పుడు తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. పేపర్ లీక్ అయితే ఖచ్చితంగా అది సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతుంది. ప్రస్తుతం అభ్యర్థులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. గాంధేయ మార్గంలో నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు దాడికి యత్నించారు. బాధితులపై కేసులు పెట్టారు అని రాహుల్ గాంధీ తన యూట్యూబ్ ఛానెల్‌లో వీడియో పోస్టు పెట్టారు. 28 పరీక్షా కేంద్రాల్లో రిగ్గింగ్ జరిగినా ప్రభుత్వం ఇంకా అంగీకరించేందుకు సిద్ధంగా లేదు. ఇది కేవలం బీహార్‌కు సంబంధించిన సమస్య కాదు. యావత్ దేశానికి చెందిన సమస్య. అభ్యర్థుల నిరసనల అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతాం అని హామీ ఇచ్చారు. కాగా గతేడాది డిసెంబర్ 13న నిర్వహించిన బిపిఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. పరీక్షను రద్దు చేసి కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఢిల్లీ ఎన్నికల బరిలో మొత్తం 699 మంది పోటీ

**న్యూఢిల్లీ, జనవరి 21:** దేశరాజధాని నగరం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోలాహలం పతాకస్థాయిలో కొనసాగుతోంది. అధికార విపక్ష పార్టీల ఆరోపణలు ప్రత్యారోపణలతో రాజకీయాలు వేడెక్కాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 70 స్థానాలకుగాను 699 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు ఎన్నికల సంఘం అధికారులు మంగళవారం తెలిపారు. 2020 అసెంబ్లీ ఎన్నికలతోపోలిస్తే 672 మంది ఆనాడుపోటీచేసారు. అయితే ఈసారి పోటీచేసేవారి సంఖ్య ఎక్కువగానే ఉంది. ఢిల్లీ ఎన్నికల ముఖ్య నిర్వహణాధికారి వివరాలప్రకారం ఈసారి 981 మంది అభ్యర్థులు 1522 మంది నామినేషన్లు దాఖలుచేసారు. నామినేషన్‌పరిశీల, ఉపసంహారణ గడువు పూర్తికావడంతో బరిలోనిలిచిన అభ్యర్థులు జాబితాను మంగళవారం ప్రకటించారు. ఆప్ అధినేత మాజీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్, బిజెపి అభ్యర్థి పర్వేష్‌శర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్‌లు పోటీచేస్తున్న న్యూఢిల్లీలోనే ఎక్కువమంది పోటీలో ఉన్నారు. 23 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఆ తర్వాత జనక్‌పురిలో 16, రోహ్తాస్‌నగర్, కర్వాల్‌నగర్, లక్ష్మీనగర్‌లలో 15 మందిచొప్పున అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పటేల్‌నగర్; కస్తూర్బానగర్‌లలో అత్యల్పంగా కేవలం ఐదుగురు మాత్రమే పోటీచేస్తున్నట్లు ఎన్నికల అదికారులు తెలిపారు. మొత్తం 70 నియోజకవర్గాల్లో 38 చోట్ల 10 మ ంది కన్నా తక్కువమంది అభ్యర్థులుపోటీచేస్తున్నారు. తిలక్‌నగర్, మంగోల్‌పురి, గ్రేటర్ కైలాస్ సీట్లలో ఆరుగురు చొప్పున చాందినీచౌక్, రాజేంద్రనగర్, మాల వీయనగర్‌లలో ఏడుగురు చొప్పున అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో ఆప్ కాంగ్రెస్ మొత్తంగా అన్ని స్థానాలనుంచి పోటీ చేస్తుండగా బిజెపి 68 స్థానాలకు పోటీచేస్తోంది. రెండు సీట్లుమిత్రపక్షాలు జెడియు, ఎల్జేపీలకు కేటాయించింది. ఇక బిఎస్పీ 69 చోట్ల అభ్యర్థుల్ని పోటీలో ఉంచింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 5న జరుగుతుంది. 8న ఓట్ల లెక్కింపు చేపడతారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి నందుకుగాను 439 కేసులు నమోదుచేసారు. జనవరి ఏడునుంచి 20మధ్య ఈకేసులు నమోద య్యాయన్నారు. అక్రమ కార్యకలాపాలు, ఆయుధాలు,మద్యం మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు వీలుగా బోర్డర్ చెక్‌పాయింట్లవద్ద గట్టినిఘా ఏర్పాటుచేసారు. ఎన్నికల వేళ రూ.కోటి విలువైన 38,075 లీటర్ల మద్యం, రూ.17 కోట్ల విలువైన 104.90 కిలోల డ్రగ్స్, 1200 నిషేధిత ఇంజెక్షన్లతోపాటు రూ.3.55 కోట్లనగదు 37.39 కిలోల వెండిని సీజ్‌చేసామని తెలిపారు.




## ఇంటర్ పరీక్షలకు 1,529 పరీక్షా కేంద్రాలు!

### గత యేడాది కంటే పెరిగిన పరీక్షా కేంద్రాల సంఖ్య

### ప్రాక్టికల్ పరీక్షలకు 2,020 కేంద్రాలు ఏర్పాటు

### రెండు, మూడు రోజుల్లో జిల్లా పరీక్షల కమిటీలు

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మార్చి 5 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పరీక్షా కేంద్రాలను ఇంటర్ బోర్డు ఫైనల్ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 1529 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నటున అధికారులు తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పరీక్షా కేంద్రాలు పెరగనున్నాయి. గత ఏడాది 1472 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే థియరీ పరీక్షలకి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ప్రారంభించారు. ఇంటర్ వార్షిక పరీక్షలు మార్చి 5 నుంచి 25 వరకు జరగనున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఇక రాష్ట్రంలోని ఒకేషనల్ విద్యార్థులతోపాటు ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకి నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 3 నుంచి 23 వరకు జరగనున్నాయి. ప్రాక్టికల్ పరీక్షలకి రాష్ట్ర వ్యాప్తంగా 2020 కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు అధికారులు చెబుతున్నారు. ఇవి కూడా గత ఏడాది కంటే పెరిగాయి. గత ఏడాది సుమారు 1900 కేంద్రాల్లో ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించగా.. ఈ ఏడాది 2020 కేంద్రాల్లో ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనున్నారు. థియరీ పరీక్షలతోపాటు, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాటు చేయాల్సిన జిల్లా పరీక్షల కమిటీలు(డీఈసీ)ను రెండు, మూడు రోజుల్లో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే జిల్లాల్లో సీనియర్ ప్రిన్సిపాల్స్‌తోపాటు.. సీనియర్ మోస్ట్ జూనియర్ లెక్చరర్ల వివరాలను జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారుల(డీఐఈవో) నుంచి ఇంటర్ బోర్డు సేకరించినట్టు తెలుస్తోంది. వారి సీనియారిటీ ప్రకారం డెక్ కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలో విద్యార్థులు హాజరయ్యే పరిస్థితులనుబట్టి ముగ్గురితో.. ఐదుగురితో జిల్లా పరీక్షల కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పుడు ఏర్పాటు చేసే డెక్‌లే వార్షిక పరీక్షలు ముగిసే వరకు కొనసాగనున్నాయి. రాష్ట్రంలో సుమారు 10 లక్షల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉండగా.. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5 లక్షల మంది వరకు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కానున్నారు. ఈ ఏడాది ప్రాక్టికల్ పరీక్షలకు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు లేకుండానే పరీక్షలను కొనసాగించనున్నారు.

# లొంగిపోయే నక్సలైట్లకు ప్రత్యేక కాలనీ

### వారికి రూ. 10 వేల పింఛన్, భారీ ప్యాకేజి

### రాష్ట్ర పోలీసు విభాగం మరింత ఆధునీకరణ

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** మావోయిస్టు కార్యకలాపాలతో అట్టుడుకుతున్న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో లొంగిపోయే నక్సలైట్లకు కేంద్రం భారీ ప్యాకేజిని ప్రక టించింది. ఇదివరకెన్నడూ లేనంతగా లొంగిపోయే మావోయిస్టులకు వారిపై వున్న రివార్డులను అందించడంతో పాటు వారి కోసం ప్రత్యేకంగా ఒక కాలనీ, మూడేళ్ల పాటు నెలకు పది వేల రూపాయల ఫింఛన్, వృత్తి నైపుణ్య కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీంతో పాటు ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర పోలీసు విభాగాన్ని ఆధునీకరించడంతో పాటు తెలంగాణ తరహాలో ఆ రాష్ట్రంలోనూ గ్రే హౌండ్స్ విభాగాన్ని నెలకొల్పేందుకు కేంద్రం నిర్ణయించింది. ఇ దే సమయంలో నక్సల్స్ ప్రభావం వున్న ఇతర రాష్ట్రాలను ఆదుకునేందుకు నిర్ణయించింది.

వచ్చే ఏడాది అంటే 2023 ఏప్రిల్ నాటికి దేశంలో నక్సలైట్ల సమస్య లేకుండా చేస్తామని ప్రకటించిన కేంద్రం అందుకు అనుగుణంగా మావోయిస్టుల సమస్య ఎక్కు వగా వున్న ఛత్తీస్‌ఘడ్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించడం తెలిసిందే. ఇందులో భాగంగా ఇప్పటికే పదుల సంఖ్యలో పారా మిలటరీ దళాల బేస్ క్యాంపులను అటవీ ప్రా ంతంలో ఏర్పాటు చేయడం విదితమే. రాష్ట్ర పోలీసులతో పాటు ఐదు వేలకు పైగా సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్, ఐటిబిపి విభాగాల బలగాలు ఛత్తీస్‌ఘడ్‌లోని నక్సలైట్ల ప్ర భావం వున్న బీజాపూర్, సుకుమా, దంతేవాడ, నారాయణపూర్ జిల్లాలలో ఇప్పటికే ప్రత్యేక ఆపరేషన్లు చేబట్టడంతో అక్కడ వారంలో కనీసం రెండు భారీ ఎన్‌కౌంట ర్లు చోటుచేసుకుంటున్నాయి. ఇదే సమయంలో ఒకసారి నక్సలైట్లు అమర్చిన మందు పాతర పేలి తొమ్మిది మంది జవాన్లు బలయ్యారు. ఓవైపు నక్సలైట్ల కోట అబూ జ్మడ్‌ను స్వాధీనం చేసుకునేందుకు పోలీసులు వ్యూహాత్మకంగా ముందుకు దూసుకుపోతున్నారు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి తెలంగాణతో పాటు ఒడిషా, ఎపికి సరిహద్దులు వున్నాయి. ఛత్తీస్‌ఘడ్‌లో పోలీసు బలగాలు ముప్పేట దాడులు చేస్తున్న క్రమంలో అక్కడ వున్న మావోయిస్టులు పొరుగు రాష్ట్రాలకు రాకుండా ఆయా రాష్ట్రాల పోలీసు విభాగాలు ఇప్పటికే భద్రతను పెంచాయి. ఇటీవల ఛత్తీస్‌ఘడ్‌లోని నక్సల్స్ కోట అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు వరుసగా జరుపుతున్న ఎన్‌కౌంటర్లలో ప దుల సంఖ్యలో నక్సలైట్లు మరణిస్తుండడం సంచలనం రేపుతోంది. దంతేవాడ, నారాయణ్‌పూర్ జిల్లాల పరిధుల్లో వుండే అబూజ్‌మడ్ జిల్లాలో నక్సలైట్ల ఏరివేతకు ఆప రేషన్ కగార్ కొనసాగిస్తుండడం విదితమే. కగార్‌లో భాగంగా ఓవైపు నక్సలైట్ల ఏరివేతకు ఆపరేషన్ చేబడుతూనే మారుమూల ప్రాంతాలలో నక్సల్స్‌కు పట్టువున్న ప్రా ంతాలలో అభివృద్ధి పనులను వేగం చేయడంతో పాటు అక్కడి యువత నక్సలిజం వైపు ఆకర్షితులవ్వకుండా ఉపాధి అవకాశాలను కల్పించాలని కేంద్రం నిర్ణయించింది.

ఈ విషయమై మావోయిస్టుల అంశంపై కేంద్రానికి సలహాదారులుగా వున్న విశ్రాంత పోలీసు ఉన్నతాధికారులు చేసిన సిఫార్సుల ఆధారంగా హోం శాఖ ఈ నిర్ణయం తీసుకుందని సమాచారం. ప్రస్తుతం దేశంలో మావోయిస్టు సమస్యను ఎక్కువగా ఎదుర్కొంటున్న రాష్ట్రాలలో ఛత్తీస్‌గడ్ మొదటి స్థానంలో వుంది. ఛత్తీస్‌ఘడ్‌లో నక్సలై ట్ల సమస్య లేకుండా చేస్తే దాని ప్రభావం ఇతర రాష్ట్రాలపైనా వుంటుందని, తద్వారా అక్కడా మావోయిస్టుల సమస్యకు చెక్ పెట్టవచ్చని కేంద్రం భావిస్తోంది. నక్సలైట్ల సమస్య వరకు వస్తే మహారాష్ట్ర ద్వితీయ స్థానంలో వుంది. ఈ రెండు రాష్ట్రాలలో పలుమార్లు నక్సలైట్లు పోలీసులపై దాడులు చేసిన ఉదంతాలున్నాయి. ఇక నక్సలైట్ల కార్యకలాపాలలో ఒడిషా తృతీయ స్థానంలో వుంది. వీటి తరువాత తెలంగాణ, ఎపి, బిహార్, జార్ఖండ్, బెంగాల్, మధ్యప్రదేశ్‌లలో నక్సలైట్లు వేళ్లానుకునేందుకు ప్ర యత్నాలు చేస్తున్నారు. ఇందులో తెలంగాణ, ఎపిలో అడపాదడపా వారి కార్యకలాపాలు వెలుగు చూస్తుండడం గమనార్హం. తెలంగాణలో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్ లలో 15 నక్సలైట్లు హతమవడం విశేషం. ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్రకు సరిహద్దులుగా వున్న తెలంగాణలో మరోసారి పాగా వేసేందుకు నక్సల్స్ తరచూ ప్రయత్నాలు చే స్తూనే వున్నా గ్రే హౌండ్స్ కూంబింగ్ వల్ల సాధ్యమవడం లేదు.

ఇక ఎపిలో ఒడిషాకు సరిహద్దుగా వున్న విశాఖ ఏజెన్సీలో నక్సలైట్ల కార్యకలాపాలు గతంలో వున్నం తగా లేకున్నా చాపకింద నీరులాగా వుందని వార్తలు వస్తున్నాయి. అయితే తెలంగాణ తరహాలో ఎపి గ్రే హౌండ్స్ విభాగం కూడా పటిష్టంగా వుండడంతో ఆ రాష్ట్రంలో కూడా నక్సల్స్ పాగా వే యలేక పోతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఎపిలో నక్సలైట్లు కొన్ని హింసాత్మక చర్యలకు పాల్పడినా రెండేళ్లుగా వారి కా ర్యకలాపాలు పెద్దగా లేవని పోలీ సు గణాంకాబు చెబుతున్నాయి. అయితే తెలుగు రాష్ట్రాల్లో నక స్లైట్లు రెండేళ్ల వ్యవధిలో ఇన్‌ఫార్మర్ల పేరిట కొందరిని హత్య చేయడ ంతో పాటు పలుచోట్ల పోస్టర్లు వేస్తూ చిన్నపాటి విధ్వంసాలకు పాల్పడిన ఉదంతాలు వున్నాయి. ఈ ఘటనలు ఆయా ప్రాంతాలలో కలకలం రేపాయి. ఈ నేపథ్యంలో రానున్న 2026 ఏప్రిల్ నాటికి క్సలైట్ల ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి పనులను మరింత వేగంగా చేబట్టేందుకు కేంద్రం నిర్ణయించింది. గతంలో కూడా నక్సలైట్ల ప్రాబల్యం కలిగిన రాష్ట్రాలలో కేంద్రం భా రీగా నిధులు వెచ్చించినా ఆశించిన మేర ఫలితాలు రాలేదు. దీనిపై లోతుగా అధ్యయనం చేసిన కేంద్ర హోం శాఖ నక్సలైట్ల అంశంపై సలహాదారులుగా వున్న విశ్రాంత పోలీసు ఉన్నతాధికారులతో చర్చించి, వారి సిఫార్సులను తీసుకుంది. ఇందులో భాగంగా మొదట ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో లొ ంగిపోయే నక్సలైట్ల కోసం ప్రత్యేకంగా ఒక కాలనీని నిర్మించేందుకు నిర్ణయించింది. వీరికి మూడేళ్ల పాటు నెలకు పది వేల రూపాయల ఫింఛన్ ఇవ్వనున్నారు. వీరిపై వున్న రివార్డులను ఇచ్చేస్తారు. కేసులను ఎత్తేస్తారు. ఇదే సమయంలో లొంగిపోయిన నక్సలైట్లకు ఉపాధి అవకాశాల కోసం వృత్తి నైపుణ్య కోర్సులను ఏర్పాటు చేయ నున్నారు. వయో వృద్ధులైన నక్సలైట్లను ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నిర్ణయించింది. లొంగిపోయే మావోయిస్టుల కోసం కేంద్రం ప్రకటించిన ప్యాకేజి, ఛత్తీస్ఘఘడ్ రాష్ట్రం అందించే మరో ప్యాకేజి కారణంగా ఇప్పటి వరకు వంద మందికి పైగా నక్సలైట్లు లొంగిపోయారు.

రాబోయే రోజుల్లో మరింత మంది లొంగిపోతారేనేది చూడాల్సి వుంది. మరోవైపు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర పోలీసు విభాగాన్ని ఆధునీకరించడంతో పాటు తెలంగాణ తరహాలో ఆ రాష్ట్రంలోనూ గ్రే హౌండ్స్ వి భాగాన్ని నెలకొల్పేందుకు కేంద్రం నిర్ణయించింది.

## దక్షిణ తైవాన్‌లో భూకంపం

### రిక్టర్ స్కేలుపై 6.4గా నమోదు



**చియూయ్ కౌంటీ హాల్ (తైవాన్), జనవరి 21:** దక్షిణ తైవాన్‌ను భారీ భూకంపం వణికించింది. మంగళవారం తెల్లవారుజామున 12.17 గంటలకు ఒక్కసారిగా భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంప తీవ్రత 6.4గా నమోదయింది. చియూయ్‌కౌంటీ హాల్‌కు ఆగ్నేయంగా 38 కిలోమీటర్ల దూరంలో భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రీకృతం అయి ఉందని తైవాన్ కేంద్ర వాతావరణ శాఖ తెలిపింది. ఈ భూకంపం ధాటికి చియూయ్, తైవాన్‌నగరాల చుట్టూ స్వల్పస్థాయిలోనష్టం వాటిల్లింది. ఈ ఘటనలో 27 మందికి గాయలయ్యాయి. వారందరినీ ఆసుపత్రులకు తరలించారు. మరణాలకు సంబంధించి ఎలాంటి నిర్ధారణ లేదని, ఇప్పటివరకూ ప్రాణహాని లేదని తైవాన్ అగ్నిమాపకశాఖ ప్రకటించింది.

# 'భైరవం' టీజర్ లాంచ్ ఈవెంట్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం ఫస్ట్‌లుక్ పోస్టర్‌లు, చార్ట్ బస్టర్ ఫస్ట్ సింగిల్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. విజయ్ కనకమేడల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్‌పై డాక్టర్ జయంతిలాల్ గడా సమర్పణలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పై కెకె రాధామోహన్ నిర్మించారు. అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈరోజు ఈ మూవీ టీజర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పాత్ర తన కలలో సృష్టించిన వైలెన్స్ వివరిస్తూ, అతని యాక్షన్ ని శ్రీకృష్ణుడితో పోలుస్తూ లేడీ వాయిస్‌ఓవర్‌తో టీజర్ ప్రారంభమైంది. ఈ కథ వారాహి గుడి, ముగ్గురు స్నేహితులు బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు నారా రోహిత్ చుట్టూ సాగుతుంది. వారు ఒకరి కోసం ఒకరు ఎంతకైనా తెగిస్తారు. ప్రారంభ సన్నివేశాలు శ్రీనివాస్ పాత్ర ఇంటెన్స్ నేచర్‌ని హైలైట్ చేయగా, చివర్లో దేవుని ఆశీర్వాదం పొందుతున్నట్లుగా కనిపించడం కథలోని డివైన్ ఎలిమెంట్‌ని సూచిస్తోంది. దర్శకుడు విజయ్ కనకమేడల ఈ పవర్ ఫుల్ టీజర్ ద్వారా సినిమా లీడ్ రోల్స్ సెంటర్ కాన్ఫ్లిక్ట్‌ని పరిచయం చేస్తూ, సినిమా ప్రిమైజ్‌ని రివిల్ చేశారు. టీజర్ విజువల్‌గా అద్భుతంగా ఉంది, శ్రీ సత్య సాయి ఆర్ట్స్ నిర్మాణ విలువలు గ్రాండ్‌గా వున్నాయి. హరి కె వేదాంతం ఆకట్టుకునే కెమెరా పనితనం ఆకట్టుకుంది. సంగీత దర్శకుడు శ్రీ చరణ్ పాకాల తన ఇంటెన్స్ స్కోర్‌తో ఎక్స్‌పీరియన్స్ ని మరింత ఎలివేట్ చేశారు.



టీజర్‌లాంచ్ ఈవెంట్‌లో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీ అందరిని చాలా ఏళ్ల తర్వాత కలుసుకున్నందుకు ఆనందంగా ఉంది. ఈసారి మంచి కథా బలం ఉన్న సినిమాతో రావాలని బలంగా నిర్ణయించుకునే వస్తున్నాం. జయ జానకి నాయకకు మించి ఒక సినిమా చేయాలని నిర్మాత శ్రీధర్‌తో చెప్పాను. అలా మంచి కథ కోసం వేట మొదలైంది. అలా భైరవం లాంటి మంచి కథ దొరికింది. ఈ సినిమాకి డైరెక్టర్ విజయ్ చాలా హార్డ్ వర్క్ చేశారు.

# ఫిబ్రవరి 15న సిధ్ శ్రీరామ్ మ్యూజికల్ కాన్సర్ట్

ప్రముఖ సింగర్ సిధ్ శ్రీరామ్ హైదరాబాద్‌లో లైవ్ కాన్సర్ట్ నిర్వహించబోతోన్నాడు. ఫిబ్రవరి 15న ఈ లైవ్ మ్యూజిక్ కాన్సర్ట్‌ను మూవ్78 లైవ్ సంస్థ ప్లాన్ చేసింది. ఈ కాన్సర్ట్ విశేషాల్ని తెలియజేసేందుకు మూవ్78 లైవ్ సంస్థ సీఈవో నితిన్ కనకరాజ్, సింగర్ సిధ్ శ్రీరామ్ మీడియా ముందుకు వచ్చారు. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో సింగర్ సిధ్ శ్రీరామ్ మాట్లాడుతూ, గత పదేళ్ల నుంచి తెలుగు ఆడియెన్స్ ఎంతో ప్రేమను కురిపిస్తూనే ఉన్నారు. నాకు తెలుగులోనే ఎక్కువ మంది అభిమానులున్నారు. మూడేళ్ల క్రితం హైదరాబాద్‌లో లైవ్ కాన్సర్ట్ చేశాను. మళ్లీ ఇప్పుడు చేయబోతోన్నాం. ఈ కాన్సర్ట్‌లో నా పాటలతో పాటుగా 80, 90వ దశకంలో వచ్చిన మెలోడీ పాటల్ని కూడా పాడతాను. నేను ప్రస్తుతం తెలుగు నేర్చుకుంటున్నాను. నాకు ఓ ఏడాది టైం ఇవ్వండి తెలుగులో ఫ్లూయెంట్‌గా మాట్లాడేందుకు ప్రయత్నిస్తాను అని అన్నారు. నితిన్ కనకరాజ్




మాట్లాడుతూ, సిధ్ శ్రీరామ్‌తో మూడేళ్ల తరువాత మళ్లీ హైదరాబాద్‌లో లైవ్ కాన్సర్ట్ నిర్వహిస్తున్నాం. ఫిబ్రవరి 15న ఈ ఈవెంట్‌ను నిర్వహించబోతోన్నాం. ఈ కాన్సర్ట్ ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ కోసం, యూత్ కోసం ఏర్పాటు చేస్తున్నాం. నాకు పర్సనల్‌గా సిధ్ శ్రీరామ్ అంటే చాలా ఇష్టం. ఈ జనరేషన్‌కు సిధ్ అంటే చాలా ఇష్టం. ఈ ఈవెంట్, లైవ్ కాన్సర్ట్ అద్భుతంగా ఉండబోతోంది. గ్రూపుగా టికెట్లు బుక్ చేసుకుంటే డిస్కౌంట్ కూడా ఉంటుంది అని అన్నారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' ఆల్ టైమ్ రికార్డ్

**విక్టరీ వెంకటేష్** హోల్సమ్ ఎంటర్టైనర్ సంక్రాంతికి వస్తున్నాం బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొడుతోంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఇప్పుడు ఆల్‌టైమ్ ఇండస్ట్రీ మైల్ స్టోన్‌ని సాధించింది, 6వ రోజు తెలుగు రాష్ట్రాల్లో 12.5 కోట్ల షేర్, ప్రపంచవ్యాప్తంగా 16.12 కోట్ల షేర్ సాధించింది. తెలుగు సినిమా 6వ రోజు కలెక్షన్స్ లో సంక్రాంతికి వస్తున్నాం కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పింది, రాజమౌళి ఆర్ఆర్ఆర్ 6వ రోజు 9 కోట్ల షేర్‌ను అధిగమించింది. అలాగే సంక్రాంతికి వస్తున్నాం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల షేర్ మార్కును దాటింది. ఈ చిత్రం నార్త్ అమెరికాలో 2 మిలియన్ల మార్కును దాటడం ద్వారా ఓవర్సీస్‌లో కూడా బిగ్ రెవెన్యూ సాధిస్తోంది. పూర్తి రన్ ముగిసే సమయానికి ఇది 3 మిలియన్ల మైలురాయిని ఈజీగా దాటుతుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం ఇప్పటికే నార్త్ అమెరికాలో వెంకటేష్‌కు అత్యధికవసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఈ ప్రాంతంలో దర్శ కుడు అనిల్ రావిపూడి, నిర్మాత దిల్ రాజు ఇది కొత్తరికార్డు.





సారా అలీ ఖాన్ నయా లుక్

# 'ఐడెంటిటీ' ట్రైలర్ లాంచ్

అఖిల్ పాల్, అనాస్ ఖాన్ రచన దర్శకత్వంలో రాజు మల్లియాత్, రాయ్ సిజె నిర్మాతలుగా టోవినో థామస్, త్రిష ప్రధాన పాత్రలు పోషిస్తూ వినయ్ రాయ్, మందిర బేడి తదితరులు కీలకపాత్ర పోషిస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం ఐడెంటిటీ. మలయాళంలో విడుదలైన ఈ చిత్రం రెండు వారాలలో 50 కోట్లకు పైగా వసూలు చేసి 2025లో తొలి హిట్ సినిమాగా నిలిచింది. జేక్స్ బెజోయ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా అఖిల్ జార్జ్ సినిమాటోగ్రఫీ చేశారు. ఈ చిత్రానికి చామన్ చక్కో ఎడిటింగ్ చేశారు. ఇప్పుడు తెలుగు ప్రేక్షకులకు అత్యంత చెరువుగా మూవీ మాక్స్ శ్రీనివాస్ మామిడాల



సమర్పణలో శ్రీ వేదాక్షర మూవీస్ చింతపల్లి రామారావు కలిసి ఈ చిత్రం తెలుగు రాష్ట్రాలలో విడుదల కానుంది. ఈ నెల 24వ తేదీన తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే హైదరాబాదులో చిత్ర యూనిట్ సమక్షంలో ఈ చిత్ర తెలుగు ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మామిడాల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐడెంటిటీ చిత్ర ట్రైలర్ లంచ్ కు వచ్చిన అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు రావాలి అనే ఉద్దేశంతో తీసుకొచ్చాము. ఈ చిత్రం మలయాళంలో జనవరి 2వ తేదీన విడుదలై ఇప్పటికే 40 కోట్లకు పైగా వసూలు చేసింది. సంక్రాంతి సమయానికి ఇక్కడ సినిమాలు ఉండటంవల్ల అదే సమయంలో విడుదల చేయలేక పోయాము. అందుకే ఈనెల 24వ తేదీన విడుదల చేస్తున్నాము. ఈ చిత్రంలో మన తెలుగు వారి కొడుకుని యాక్షన్ కంటెంట్ చాలా బాగుంటుంది. ఇప్పటికే ఈ చిత్రం మలయాళంలో బాగా ప్రేక్షకుల మరణ పొందడంతో తెలుగులో కూడా ఈ చిత్రం అలాగే ఉంటుందని ఎన్నో అంచనాలు ఉన్నాయి. అనుకోని కారణాలవల్ల హీరో టోవినో థామస్, హీరోయిన్ త్రిష ఈ వేడుకకు రాలేకపోయారు. దర్శకులు ఎంతో జాగ్రత్తగా ఈ చిత్రాన్ని రూపొందించినట్లు అర్థమవుతుంది. ఈ చిత్రం కచ్చితంగా మంచి విజయం సాధిస్తుందని కోరుకుంటున్నాను. దర్శకులు ఈ కార్యక్రమానికి రావడం ఎంతో సంతోషకరంగా ఉంది అన్నారు. చింతపల్లి రామారావు మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి విచ్చేసిన మీడియా వారికి, స్నేహితులకి, సన్నిహితులకి అందరికీ పేరుపేరునా నా కృతజ్ఞతలు. ఈ నూతన సంవత్సరంలో సంచలన వసూలతో గొప్ప విజయం సాధించింది ఐడెంటిటీ సినిమా. మామిడాల శ్రీనివాసరావు గారితో కలిసి సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నాము. ఇది మలయాళ చిత్రం అయినప్పటికీ ఈ చిత్రంలో నటించిన వారు అలాగే ఈ సినిమాకు పనిచేసినవారు తెలుగునాట అందరికీ సుపరిచితులు కావడం విశేషం. ఈ చిత్రం ద్వారా దర్శకులకు తెలుగులో మంచి గుర్తింపు వస్తుందని కోరుకుంటున్నాము. జనవరి 24వ తేదీన ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులు ముందుకు రానుంది. యాక్షన్ త్రిలరైనటువంటి ఈ చిత్రం ప్రేక్షకులను కచ్చితంగా వినోదపరు స్తుందని కోరుకుంటున్నాను అన్నారు. అఖిల్ పాల్ మాట్లాడుతూ,ముందుగా మీడియా వారం దరికీ నా ధన్యవాదాలు. ఈ సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు రావడానికి సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు. ఈ సినిమా మొదలైనప్పటికి నుండి సుమారు రెండు మూడు సంవత్సరాలుగా నాతో ప్రయాణం చేస్తున్న చిత్ర కథానాయకుడు టోవినో థామస్. చిత్ర నిర్మాతలతో కలిసి ఆయన కూడా ఈ సినిమా కోసం నిలబడ్డారు.

# వచ్చే నెల 7న 'ఒక పథకం ప్రకారం'

'143', 'బంపర్ ఆఫర్' వంటి చిత్రాలతో ప్రామిసింగ్ హీరో అనిపించుకున్న సాయిరాం శంకర్ నుండి రాబోతోన్న మరో విభిన్న కథా చిత్రం 'ఒక పథకం ప్రకారం'. దర్శకుడు వినోద్ కుమార్ విజయన్ ఈ చిత్రాన్ని తన వినోద్ విహాన్ ఫిల్మ్స్ బ్యానర్‌తో పాటు గార్లపాటి రమేష్ విహారి సినిమా హౌస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌తో కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 7న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైన ఈ చిత్ర విశేషాలను తెలిపేందుకు మంగళవారం హైదరాబాద్‌లో చిత్రయూనిట్ మీడియా సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హీరో సాయిరామ్ శంకర్ మాట్లాడుతూ, ఒక పథకం ప్రకారం సినిమాలో నాది లాయర్ పాత్ర. అందుకే డైరెక్టర్, నిర్మాత, నేను ఇలా లాయర్ గెటప్‌లో వచ్చాం. ఈ సినిమాలో నా పేరు సిద్ధార్థ నీలకంఠ. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు క్రిమినల్ లాయర్‌ని. క్రిమినల్ లాయరా? లేక క్రిమినలా? జరిగిన క్రైమ్‌తో ఈ లాయర్‌కు సంబంధం ఉందా? లేదా? ఇలా ఈ సినిమా క్రైమ్ సస్పెన్స్‌తో ఇంటెన్సిటీ థ్రిల్లింగ్ ఇస్తుంది. దర్శకుడు వినోద్ విజయన్ ప్రొడ్యూస్ చేసిన ఒక సినిమా బెర్లిన్ అవార్డ్‌ను గెలుచుకుంది. 'ఒట్టాల్' అనే ఆ సినిమా నేషనల్ అవార్డును కూడా గెలుచుకుంది. నిర్మాత గార్లపాటి రమేష్ మాట్లాడుతూ, 'ఒక పథకం ప్రకారం' అనే ఒక మంచి మూవీతో ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. అందరూ ఈ సినిమాను చూసి హర్షిస్తారని ఆశిస్తున్నాం. ఈ సినిమాకు సాయి రామ్ శంకర్ ఎంతో కష్టపడ్డారు. ఇంతకుముందు సినిమాలకు ఆయన ఇంత కష్టపడ్డారో లేదో తెలియదు కానీ.. నేను ప్రాక్టికల్‌గా చూశాను. ఈ సినిమా కోసం ప్రాణం పెట్టేశారు. అలాగే వినోద్ విజయన్ ఈ సినిమాను టెక్నికల్‌గా చాలా గొప్పగా తీశారు. మూవీ చూసిన తర్వాత చాలా హ్యాపీగా అనిపించింది. ఫిబ్రవరి 7న మీ ముందుకు వస్తున్నాము. అందరూ చూసి ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. చిత్ర దర్శకుడు వినోద్ విజయన్ మాట్లాడుతూ... సాయిరామ్ శంకర్‌తో 'ఒక పథకం ప్రకారం' అనే సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా తీశాను. అందరూ ఈ సినిమా చూసి బాగా ఎంజాయ్ చేస్తారని భావిస్తున్నాను. సాయి రామ్ శంకర్ ఇందులో చాలా కొత్తగా కనిపిస్తారు. నాకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్యూ అని చెప్పుకొచ్చారు. శ్రీ లక్ష్మీ పిక్చర్స్ బాపిరాజు మాట్లాడుతూ, ఒక పథకం ప్రకారం చిత్రాన్ని





ఫిబ్రవరి 7వ తేదీన తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నాము. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో 300 థియేటర్లకు తగ్గకుండా ఈ చిత్రాన్ని ప్రదర్శించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. బయ్యర్స్ వైపు నుండి కూడా చాలా అద్భుతమైన స్పందన వస్తుంది. ఒకప్పుడు భారతీరాజా సినిమాలు ఎలా అయితే థ్రిల్ చేశాయో.. మళ్లీ ఇన్నిసంవత్సరాల తర్వాత విజయ్‌గారు అలాంటి సినిమా రెడీ చేశారు. చాలా హ్యాపీగాఉంది. 'బంపర్‌ఆఫర్' సినిమాలో సాయిరాం శంకర్ అందరినీ నవ్వించారు.

# 23న 'లైలా' విడుదల

మాస్ కా దాస్ విశ్వక్సేన్, రామ్ నారాయణ్, సాహు గారపాటి, షైన్ స్క్రీన్స్ లైలా సెకండ్ సింగిల్ ఇచ్చుకుందాం బేబీ జనవరి 23న రిలీజ్. మాస్ కా దాస్ విశ్వక్సేన్ అప్ కమింగ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ లైలా. రీసెంట్‌గా రిలీజైన టీజర్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో విశ్వక్సేన్ అమ్మాయి అబ్బాయిగా కనిపించనున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. లైలా ఫస్ట్ సింగిల్ సోనూ మోడల్ వీడియో సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ మేకర్స్ సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. సెకండ్ సింగిల్ ఇచ్చుకుందాం బేబీ జనవరి 23న రిలీజ్ కానుంది. లీడ్ పెయిర్ రొమాంటిక్ కెమిస్ట్రీని ప్రెజెంట్ చేసిన సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ చాలా ఎట్రాక్టివ్‌గా వుంది. ఆకాంక్ష శర్మ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. వాసుదేవ మూర్తి స్క్రీన్ ప్లే అందించగా, రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం సమకూర్చగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. లైలా ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.



నటీనటులు: విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మ, సాంకేతిక సిబ్బంది: బ్యానర్: షైన్ స్క్రీన్స్, నిర్మాత: సాహు గారపాటి, దర్శకత్వం: రామ్ నారాయణ్, రైటర్: వాసుదేవ మూర్తి, సంగీతం: లియోన్ జేమ్స్, సినిమా టోగ్రాఫర్: రిచర్డ్ ప్రసాద్ ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి, పీఆర్వో: వంశీశేఖర్ మార్కెటింగ్: ఫస్ట్ షో.

# 'డియర్ కృష్ణ' మూవీ బిగ్ టికెట్ రిలీజ్

పి.ఎన్.బి సినిమాస్ బ్యానర్‌పై రూపొందిన యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ డియర్ కృష్ణ చిత్రం నుంచి తాజాగా బిగ్ టికెట్ రిలీజ్ అయింది. హీరో ఆది నటిస్తున్న శాంబల చిత్రం సెట్‌కు డియర్ కృష్ణ మూవీ టీమ్ వెళ్లింది. ఆది సాయికుమార్ చేతుల మీదుగా బిగ్ టికెట్‌ను విడుదల చేశారు. అక్షయ్ హీరోగా, ప్రేమలు చిత్రంతో తెలుగు వారికి దగ్గరైన బ్యూటీ మమిత బైజు, మరో బ్యూటీ ఐశ్వర్య హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం నుంచి విడుదలైన ట్రైలర్ సోషల్ మీడియాలో దూసుకెళ్తుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్ కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రం జనవరి 24న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రంగం సిద్ధం అవడంతో మూవీ యూనిట్ హీరో ఆదితో బిగ్ టికెట్ ను రిలీజ్ చేశారు. ఈ చిత్రాన్ని చూసే ప్రేక్షకులకు ఓ శుభవార్త కూడా అందించారు చిత్ర నిర్మాత పి.ఎన్. బలరామ్. మొదటి 100 టికెట్ల బుకింగ్‌లో ఒక టికెట్ ను డిపింగ్ పద్ధతి ద్వారా ఎంపిక చేసి ఆ టికెట్ దారుడికి రూ.10000 క్యాష్ బ్యాక్ కింద, శ్రీ కృష్ణుడి బహుమతిగా అందించనున్నట్లు రచయిత నిర్మాత పి.ఎన్. బలరామ్ తెలిపారు. ఇదే పద్ధతిని మొదటి వారం రోజుల పాటు కొనసాగించనున్నట్లు చెప్పారు. యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంపై మంచి అంచనాలు ఉన్నాయి. శ్రీ కృష్ణుడికి, కృష్ణ భక్తుడికి మధ్య జరిగిన ఒక మిరాకిల్ సంఘటనను ను ప్రేరణగా తీసుకొని ఈ చిత్రాన్ని రూపొందించారు. పీఎన్ బలరామ్ రచయిత, నిర్మాతగా, దినేష్ బాబు డైలాగ్స్, స్క్రీన్ ప్లే మరియు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అన్ని పనులు ముగించుకొని జనవరి 24న ఘనంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉంది. సోషల్ మీడియాలో దూసుకెళ్తున్న డియర్ కృష్ణ ట్రైలర్ సినిమాపై మంచి అంచనాలను రేకెత్తిస్తోంది. ఇలాంటి సినిమాలను కచ్చితంగా ఆదరించాలనే ఉద్దేశంతో ప్రేక్షకులు సైతం సినిమాకు మద్దతుగా నిలవడం సంతోషించాల్సిన విషయం. జనవరి 24న విడుదలయ్యే ఈ సినిమా కోసం సర్వత్రా ఆసక్తినెలకొంది. చిత్రం: డియర్ కృష్ణ, నటీనటులు: అక్షయ్, మమిత బైజు, ఐశ్వర్య రచయిత, నిర్మాత: పి.ఎన్. బలరామ్ డైలాగ్స్, స్క్రీన్ ప్లే, డైరెక్షన్: దినేష్ బాబు సినిమాటోగ్రఫీ: దినేష్ బాబు, ఎడిటర్: రాజీవ్ రామచంద్రన్ సంగీతం: హరి ప్రసాద్ లిరిక్స్: గిరిపట్ల.




# డీగ్లామర్ పాత్రలో లత రెడ్డి

ఒకే ఒక్క సినిమాతో సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. ఆ మూవీలో కనిపించింది కాసేపు అయినప్పటికీ ఈ అమ్మడు ఫాలోయింగ్ అమాంతం పెరిగింది. డీగ్లామర్ పాత్రలో కనిపించిన ఈ బ్యూటీ.. నెట్టింట మాత్రం గ్లామర్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. ఇంతకీ ఆమెను గుర్తుపట్టారా..? జూనియర్ ఎన్టీఆర్ సినిమాలో కీలకపాత్ర పోషించింది. ఆ అమ్మాయి మరెవరో కాదు.. దేవర సినిమాలో అందరి దృష్టిని ఆకర్షించిన బ్యూటీ లత రెడ్డి. కొరటాల శివ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఆ అమ్మాయి మరెవరోకాదు.. దేవర సినిమాలో అందరి దృష్టిని ఆకర్షించిన బ్యూటీ లత రెడ్డి. కొరటాల శివ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. దేవర చిత్రంలో ఈ అమ్మడు కనిపించింది కొంత సేపే అయిన తన అందం, నటనతో ఆకట్టుకుంది. బైరాగా నటించిన సైఫ్ కొడుకుతో కనిపిస్తుంది ఈ బ్యూటీ. ఆమె అందం, అభినయంతో ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది. తెలుగులో చిరంజీవి వాల్తేరు వీరయ్య సినిమాతోపాటు మరికొన్ని చిత్రాల్లో నటించింది. కానీ అంతగా గుర్తింపు రాలేదు. గతేడాది వచ్చిన దేవర సినిమాతో ఈ బ్యూటీ ఫాలోయింగ్ అమాంతం పెరిగిపోయింది. తెలుగులో చిరంజీవి వాల్తేరు వీరయ్య సినిమాతోపాటు మరికొన్ని చిత్రాల్లో నటించింది. కానీ అంతగా గుర్తింపు రాలేదు. గతేడాది వచ్చిన దేవర సినిమాతో ఈ బ్యూటీ ఫాలోయింగ్ అమాంతం పెరిగిపోయింది.



# ఎలక్ట్రానిక్ వ్యర్థాలు రీ'సైక్లింగ్'



దేశవ్యాప్తంగా నగరాల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పెరుగు తున్నాయి. వాటిలో రీసైక్లింగ్' వెళ్తున్నవి మాత్రం చాలా తక్కువ. ఇదీ పర్యావరణానికి చేటే ఒప్పందం అవగాహన కల్పిస్తోంది దియా లోకా, సేవలకు గుర్తుగా డయానా అవార్డుకు ఎంపికైంది. హైదరాబాద్, చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్లో ప్లస్ 2 చదువుతోంది. 2021లో (14 ఏళ్ల వయసులో) ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఇవ్యర్థాలు) కట్టడి కోసం 'రీ సైకిల్' సంస్థను స్థాపించింది. దీని ద్వారా ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ, రీసైక్లింగ్‌కి పంపడమే కాదు... దేశంలో అనేక పాఠశాలలు, కాలనీల్లో అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి. తన ప్రాజెక్టుల గురించి అంతర్జాతీయ సదస్సులోనూ వివరించింది. ఇప్పటివరకు 10వేల కేజీల ఇవ్యర్థాలను సేకరించింది. విద్యార్థులు సహా దాదాపు 9 వేలమందికి వీటిపై అవగాహన కల్పించింది. తన కృషికి గుర్తింపుగా డయానా అవార్డుకు ఎంపికైంది. ఇసైకిల్ కృషిని గుర్తించి, డయానా అవార్డుకి ఎంపిక చేయడం ఆనందంగా ఉంది. ఈ సంస్థను కలిసి ప్రారంభించా. హైదరాబాద్ మహానగరంలో ఈవ్యర్థాలు ఏటా పెరుగు తున్నా... రీసైక్లింగ్‌కు వెళ్తుంది 40 శాతమే. విద్యాసంస్థలు, కార్యాలయాలు, కమ్యూనిటీల్లో ప్రత్యక్షంగా, సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఢిల్లీ, రాజస్థాన్, ఇతర రాష్ట్రాల్లోనూ చేస్తున్నాం. రీసాయిక్ లింగ్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని వినియోగించా. దేశంలో 100 క్యాంపస్ల విద్యార్థులు మా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. రాజస్థాన్‌లో ఇటీవలే ఓ యాప్, వెబ్‌సైట్ ప్రారం భించాం. న్యూయార్క్ మ్యూజియంలో నా ప్రాజెక్టును ప్రదర్శించి నందుకు 2022లో అంతర్జాతీయ అవార్డు లభించింది. ఐరాస సదస్సులోనూ పాల్గొన్నాను. ఐఐటీహెచ్‌లో ఇంటర్న్‌షిప్ పూర్తి చేశా. మా స్కూల్లో నేను ఎన్విరాన్మెంట్ హెడ్ కూడాఖి అంటోంది 17ఏళ్ల అమ్మాయి. బ్రిటన్ యువరాణి డయానా జ్ఞాపకార్థం.. 'దూరదృష్టి సామాజిక ప్రభావం.. ఇతరులకు స్ఫూర్తిగా నిలవడం.. యువ నాయ కత్వం.. సేవ' అనే 5 అంశాల్లో ఈ అవార్డుకు ఎంపిక చేస్తారు. సామాజిక సేవా విభాగంలో ఎంపికైంది. ◻

# డాక్టర్ కెరీర్‌ని వదిలి రెస్క్యూ డైవర్‌గా..



తండ్రి పేరు మోసిన వ్యాపారి.. కొన్ని వేల కోట్ల సంపదకు వారసు రాలు, ఇలా డబ్బులో పుట్టి పెరిగిన వారికి కష్టాలేముంటాయి అనుకుంటారు చాలామంది. కానీ ఎంత డబ్బున్నా మనసైన కెరీర్‌లోనే అసలైన సంతోషం, సంతృప్తి దాగున్నాయంట. జెబా మోపెన్ వృత్తిరీత్యా డాక్టర్ అయిన ఆమెకు ఒకానొక సమయంలో ఈ కెరీర్ సంతోషాన్నివ్వలేదు. అందుకే దీన్ని వదిలేసి తనకు నచ్చిన డ్రైవింగ్ తన కెరీర్ ఎంచుకుందామె. రెస్క్యూ డ్రైవర్‌గా సర్టిఫికేషన్ పొందిన ఆమె.. ఇటు డ్రైవింగ్ పోటీల్లో పాల్గొని పతకాలు గెలవడమే కాదు.. అటు ఔత్సాహికులకు ఫ్రీడ్రైవింగ్‌లో శిక్షణ కూడా ఇస్తోంది. డబ్బు, హోదా, హోదా, వారసత్వం.. అన్నీ పక్కన పెట్టి ఓ సాధారణ అమ్మాయిలా తన అభిరుచిని నెరవేర్చుకుంటూనే.. ఎంతో మందిని ఈ దిశగా ప్రోత్సహిస్తున్న జెబా స్ఫూర్తిదాయక ప్రయాణం! బిలియనీర్ల పిల్లలు తమ కుటుంబ వ్యాపారాల్లోకి రావడం చూస్తుంటాం.. మరికొందరు తమకు నచ్చిన రంగాన్ని ఎంచు కొని దూసుకుపోతుంటారు. డాక్టర్ జబెన్ రెండో కోవకు చెందుతుంది. మన దేశానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ అజాద్ మోపెన్ చిన్న కూతురు ఆమె యూఏ ఈ ప్రధాన కార్యాలయంలో ఉన్న "Aster DM Healthcare" సంస్థను స్థాపించిన ఆయన సంపద రూ. 26,134 కోట్లకు పైమాటే ఇలా ఆరోగ్యరంగంలో తిరుగులేని వ్యాపారవేత్తగా రాణిస్తోన్న తన తండ్రిని చిన్నతనం నుంచి చూస్తూ పెరిగిన జెబా.. తానూ వైద్య విద్యను అభ్యసించాలని, డాక్టర్‌గా పేదలకు సేవ చేయాలనే ఆశయం తోనే కాలేజీ చదువు పూర్తికాగానే.. పైచదువుల కోసం యూఎస్ వెళ్లిందామె. పెన్సిల్వేనియా యూనివర్సిటీ నుంచి బయోమెడికల్ సైన్సెస్‌లో డిగ్రీ (ప్రిమెడికల్ స్టడీస్) పూర్తి చేసింది."నన్నే నా స్ఫూర్తి ప్రదాత. ఓ వ్యాపారవేత్తగా, డాక్టర్‌గా ప్రజలకు ఆయన అందిస్తోన్న సేవల్ని చూస్తూ పెరిగిన నేను ఎంతో ప్రేరణ పొందాను. అందుకే నాన్న బాటలోనే నడవాలనుకున్నా. కెరీర్, వ్యక్తిగత విషయాల్లో నా తల్లిదండ్రులు నాకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. అంటోన్న జెబా.. కర్ణాటకలోని 'మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్' నుంచి ఎంబీబీఎస్. పూర్తిచేసింది. వైద్య విద్య పూర్తయ్యాక ఏడాది పాటు వైద్యురాలుగా ప్రాక్టీస్ చేసిన జెబా.. తాను ఇష్టపడి ఈ కెరీర్‌ని ఎంచుకోవాలంటే ఏదో వెలితిగా, అసంతృప్తిగా ఫీలయ్యేది. దాంతో ఇది తనకు తగినది కాదని భావించిన ఆమె.. వైద్య వృత్తిని వదిలి తన తండ్రి వ్యాపారంలో చేరింది. ఈస్టర్నే తమ సంస్థ ప్రారంభించిన 'ఆవలంటీర్స్ ప్రోగ్రామ్'కు హెడ్‌గా వ్యవహరించిందామె. ఇందులో భాగంగానే పేదలకు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం, వైద్య పరిశోధన లకు ఊతమివ్వడం, ప్రత్యేక అవసరాలున్న వారికి ఉపాధి మార్గాలు చూపించడం.. ఇతర సామాజిక అంశాలపై దృష్టి పెట్టింది. ఇలా ఆమె చేసిన ప్రయత్నం ప్రపంచ వ్యాప్తంగా కొన్ని లక్షల మందిని ప్రభావితం చేసింది. అయితే ఏటా రెండుసార్లు మాల్దీవుల టూర్కి వెళ్లొచ్చే జె.. అక్కడి సముద్రపు అందాలకు ముగ్ధురాలైంది. ఇలా వెళ్లిన ప్రతిసారీ స్కూబా డైవింగ్ చేసేదామె. డైవింగ్ చేస్తున్నంత సేపూ నా మనసుకెంతో హాయిగా అనిపించేది. ఇది సాహసమే అయినా మళ్లీ మళ్లీ చేయాలన్న ఉత్సాహం కలిగేది. ఈ విధంగా సముద్రపు జీవులు, సముద్ర గర్భంలోని అందాలను చూస్తూ నన్ను నేనే మైమరచిపోయేదాన్ని. ఇన్నాళ్లు నేను వెతుకుతోన్న ప్రపంచం ఇదేనేమో అన్న భావన కలుగుతోంది. ఈ ఆలోచనలే స్కూబా డైవింగ్ కెరీర్‌గా ఎంచుకునేలా చేశాయ్..అంటోంది.

ఇలా తన అభిరుచినే కెరీర్‌గా మార్చుకోవాలనుకున్న ఈ డాక్టరమ్మ... అప్పటిదాకా తాను పాలుపంచుకున్న తన తండ్రి వ్యాపారం నుంచి బయటికొచ్చేసి.. స్కూబా పై పూర్తి దృష్టి సారించింది. ఏ విద్య అయినా గమనిస్తే అబ్బేది కాదు..



అందులో శిక్షణ తీసుకోవాలి.. నిరంతర సాధన చేయాలి.. తలా కూడా ఇదే చేసింది. మొదట స్కూబా డైవింగ్‌లో ప్రావీణ్యం సంపాదించిన తర్వాత రెస్క్యూ డైవింగ్‌లో శిక్షణ పొంది సర్టిఫికేషన్ సంపాదిం చింది.'నాది చాలా సున్నితమైన మనస్తత్వం. చుట్టూ ఉన్న వాళ్లు అసడలో ఉంటే అలా చూస్తూ ఊరుకోలేదు. అందుకే సముద్రంలో పమాదాలకు అవసరమైన వారిని రక్షించడానికే రెస్క్యూ వైవింగ్‌లో శిక్షణ తీసుకున్నా.. సర్టిఫికేషన్ కూడా సంపాదించా.. ఆపై ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మహిళా డ్రైవర్ ఓషన్ రామ్‌తో కలిసి ఓసారి మాల్దీవుల్లో ఉన్న మారుమూల ప్రాంతమిది. ఈ చోటు టైగర్ పెట్టింది పేరు. ఆ మంలో భాగంగా తొలిసారి కలిసి చేశా. నీటిలోకి దూకగానే ముందుగా కాస్త భయమే సింది. కానీ సముద్రగర్భంలో ఉన్న ప్రశాంతత, సౌందర్యం మరెక్కడా లేదనిపించింది. దాంతో సముద్రం, జలచర జీవులపై మరింత ప్రేమ పెరిగింది. ఇక డైవింగ్‌లో మాస్టర్ ట్రైనింగ్ కోర్సు పూర్తయ్యాక ఓ డ్రైవింగ్ సంస్థలో చేరాను, ఈ కోరికనే ఔత్సాహికుల్ని డ్రైవింగ్ ట్రిప్స్‌కి తీసుకెళ్లడం, సముద్ర జలచరాల పరిరక్షణ గురించి అవగాహన కల్పించడం.. ఇలా నా ప్రతి అడుగూ మధురానుభూతులను పంచింది.. అంటోంది జెబా.

**జాతీయ రికార్డు!** ప్రస్తుత అసిస్టెంట్ ఇన్‌స్ట్రాక్టర్ కోర్సు అయిన 'ఎఐడిఎ 4 సర్టిఫికేషన్'ను కూడా సంపాదించిన ఈ డైవింగ్ బ్యూటీ.. ఎంతోమంది ఔత్సాహికులకు ఫ్రీడైవింగ్ (శ్వాస ఉపకరణాలు లేకుండా ఊపిరి బిగబట్టి డ్రైవింగ్ చేయడం)లో శిక్షణ పొందుతోంది. అంతేకాదు.. పలు డ్రైవింగ్ పోటీల్లో పాల్గొంటూ పతకాలు కూడా కొల్లగొడుతోంది 2023లో దుబాయ్‌లో జరిగిన 'ఎఐడిఎ కప్ ఫ్రీడైవింగ్ ఛాంపియన్‌షిప్‌లో పోటీ పడ్డ జె.. 1.10 నిమిషాల్లో 30 మీటర్ల ఫ్రీడైవింగ్ చేసి జాతీయ రికార్డును సొంతం చేసుకుంది. తన అభిరుచినే కెరీర్ మలచుకొని ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతున్న జెద. ఒకానొక సమయంలో 'సోరియాటిక్ ఆర్థ్రైటిస్' అనే ఆటోఇమ్యూన్ సమస్య బారిన పడింది. ఆ సమయంలో తనపై ఏ మందులూ ప్రభావం చూపలేదు. ◻

# తోబుట్టువులే తోడు నీడగా..

నాటి ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో.. ఒక్కో ఇంట్లో పదిమంది దాకా పిల్లలు కనిపించేవారు. అంతమంది ఉన్నా.. అన్యోన్యంగా కలిసి మెలిసి ఆడుకునేవారు. నేటికాలంలో ఇంట్లో ఇద్దరే ఉన్నా.. చీటికి మాటికి గొడవలు పడుతున్నారు. రాజీకి రాలేకపోతున్నారు. ఇందుకు పెద్దలపర్యవేక్షణ లేకపోవడం ఒక కారణమైతే.. తల్లిదండ్రుల తీరికలేని జీవనశైలి మరో కారణమని మానసిక నిపుణులు



చెబుతున్నారు. ఇలాగే కొనసాగితే, వయసుతోపాటే వారిమధ్య దూరం కూడా పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా జరగకూడదంటే.. చిన్నప్పుడే తోబుట్టువుల మధ్య ప్రేమ, అనురాగాలను పెంచేందుకు తల్లిదండ్రులుచొరవ చూపాలని సూచిస్తున్నారు.

**పక్షపాతం పనికిరాదు.....** పిల్లల విషయంలో పక్షపాతం ఏమాత్రం పనికిరాదు. తోబుట్టువులు అన్నాక.. గొడవలు సాధారణమే! అలాంటి సమయాల్లో ఇద్దరి సమస్యలనూ పూర్తిగా వినాలి. ఒకరివైపే వకాల్తా పుచ్చుకొని.. వారు చెప్పిందే విని తుది నిర్ణయం తీసుకోవద్దు. ఇలా చేయడం వల్ల ఎదుటివారు మానసిక క్షోభకు గురవుతారు. తోటివారిపై విద్వేషం పెంచుకుంటారు. అలాకాకుండా ఉండాలంటే.. ఇద్దర్నీ కూర్చోబెట్టి మాట్లాడాలి. ఇద్దరి వివరణలూ విని.. అన్ని రకాలుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. అప్పుడే పిల్లల మధ్య నైతిక సంబంధాలు మెరుగు పడుతాయి. స్నేహపూర్వక వాతావరణం అలవడుతుంది.

**పోలికలతో పోటీనే.....** పిల్లల్ని ఒకరితో మరొకరిని ఎట్టి పరిస్థితుల్లోనూ పోల్చ వద్దు.'అక్కను చూసి నేర్చుకో!' అనో.. 'అన్నను చూసి బుద్ధి తెచ్చుకో!' అనో అస్సలు అనొద్దు. అలా పోలిక పెడితే.. వారి మధ్య పోటీ పెడు తున్నట్టే! ఒకరిని పొగడటం.. మరొకరిని తిట్టడం.. పిల్లల మానసిక స్థితిపై ప్రభావం చూపుతుంది. వారిలో ఒకరిపై ఒకరికి తెలియ కుండానే కోపతా పాలు పెరుగు తాయి. దీంతో.. ఇద్దరి మధ్యా తరచుగా తగువులూ అవుతుంటాయి.

**బంధం బలపడేలా.....** పిల్లల మధ్య విద్వేషాలు రగిలితే.. పెద్దయ్యాక కూడా కొనసాగే అవకాశం ఉంటుంది. అందుకే, బాల్యంలోనే వారిలో విద్వేషాలను తొలగించాలి. వారి మధ్య స్నేహపూర్వక వాతావరణం కల్పించాలి. వారితో ఇద్దరూ కలిసి ఆడే సరదా ఆటలను ఆడించాలి. ఫన్నీ టాస్కులు అప్పగించి.. ఇద్దరూ కలిసి చేసేలా ప్రోత్సహించాలి. దీనివల్ల ఒకరి గురించి మరొకరు పూర్తిగా తెలుసు కుంటారు. ఒకరికొకరు సాయం చేసుకోవడం.. బొమ్మలను పంచుకోవడం, పరస్పరం సంతోషంగా ఉండటం.. పిల్లల మధ్య బంధాన్ని బలపరుస్తుంది. ఇష్టాయిష్టాలను గౌరవించేలా.. ఒక్కొక్కరి మనస్తత్వం ఒక్కోలా ఉంటుంది. ఎవరికివారే ప్రత్యేకంగా, విభిన్నంగా ఉంటారు. వారి అలవాట్లను, అభిరుచులను తోబుట్టువులతో పంచుకునేలా ప్రోత్సహించాలి. ఒకరిలో ఉన్న విభిన్న లక్షణాలను మరొకరు గౌరవించేలా, ఇష్టపడేలా చూడాలి. అలాగే, ఒకరి నొకరు ఎలా ప్రేమించు కోవాలో పిల్లలకు నేర్పించాలి. ఇద్దరూ ఐకమత్యంగా ఉండాలని.. కలిసి ఉంటే కలిగే ప్రయోజనాలను వివరించాలి. ◻

## తాజాగా చూడముచ్చటగా..

ఒక్కోసారి ఉదయాన్నే కూర చేయడానికి సమయం ఉండదనుకుంటే రాత్రిపూటే కూరగాయలు తరుగుతాం. వాటిని విడివిడిగా డబ్బాల్లో పెడితే ఫ్రిజ్‌లో సర్దడం కష్టమవుతుంది. అందుకు పరిష్కారంగా స్టోరేజ్ బాక్స్‌లు కొనుక్కున్నామంటే ఉల్లి, టొమాటో, బంగాళదుంప, కొత్తిమీర.. ఇలా ఒక్కోదాన్ని ఒక్కో అరలో భద్రం చేయొచ్చు. అలాగే ఫ్రైడ్ రైస్, బిర్యానీలకు అవసరమయ్యే లవంగాలు, యాలకులు, జాజికాయ, జాపత్రి, దాల్చినచెక్క, మిరియాలు, స్టార్‌మొగ్గ వంటి మసాలా దినుసులను ఈ కంటెయినర్‌లో అమర్చుకుంటే అందుబాటులో ఉండటమే కాదు చూడముచ్చటగానూ ఉంటుంది. అన్నిటినీ మించి పురుగు పట్టకుండా తాజాగా ఉంటాయి.



# సౌందర్య పోషణ కొత్తగా..

సౌందర్య పరిరక్షణ.. ఇదో నిరంతర ప్రక్రియ. మారుతున్న జీవనశైలి, చర్మ అవసరాలకు అనుగుణంగా.. ఆయా చర్మతత్వాలకు నప్పే బ్యూటీ ఉత్పత్తులెన్నో పుట్టుకొస్తున్నాయి. సౌందర్య చికిత్సలో కొత్త





ట్రెండ్స్ పాపులరవు తున్నాయి. అలా ఈ ఏడాది కొన్ని బ్యూటీ ట్రెండ్స్ రాజ్యమేలను న్నాయని అంచనా వేస్తున్నారు సౌందర్య నిపుణులు. అన్ని రంగాల్లో కీలకంగా మారిన కృత్రిమ మేధ ఇకపై బ్యూటీ రంగా శాసించనుందని అంటున్నారు. మరి, అతివల అందాన్ని ద్విగుణీకృతం చేసేందుకు ఈ ఏడాది ఏయే బ్యూటీ ట్రెండ్స్ సిద్ధంగా ఉన్నాయో తెలుసుకుందాంరండి..



**విదేశీ సౌందర్యం!** వయసుతో పాటు అందాన్నీ పెంచుకుంటూ పోతారు కొన్ని దేశాలకు చెందిన మగువలు. జపాన్, కొరియా, ఈజిప్ట్.. వంటి దేశాలకు చెందిన అమ్మాయిలు ఇదే కోవకు చెందుతారు. మరి, వీళ్ల అందానికి కారణమేంటి? అని విశ్లేషిస్తే, ప్రాచీన కాలం నుంచి వారు పాటిస్తున్న సహజసిద్ధమైన సౌందర్య చిట్కాలే అంటున్నారు అక్కడి నిపుణులు. ఇప్పటికే వీరు పాటించే బ్యూటీ టిప్స్.. అప్పుడప్పుడూ సోషల్ మీడియాలో వైరల్ గా మారడం చూస్తాం. అయితే ఈ ఏడాది ఈ తరహా విదేశీ సౌందర్యం మరింత ఆదరణ పెరగడానికి నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఉన్న సహజత్వమే ఇందుకు కారణమ! ఆరోగ్యం విషయంలోనే కాదు.. సౌందర్య పరంగానూ సహజసిద్ధమైన ఉత్పత్తులకే ప్రాధాన్యమిస్తోన్న ఈ రోజుల్లో.. ఇటు స్వదేశీ, అటు విదేశీ న్యాచురల్ టిప్స్ పాటించే అమ్మాయిల సంఖ్య రెట్టింపు కానుంది! ఈ తరం అమ్మాయిల అభిరుచుల్ని దృష్టిలో పెట్టుకునే.. ఆయా విదేశీ సౌందర్యోత్పత్తులు సైతం ఎక్కువ మొత్తంలో ఆన్‌లైన్ మార్కెట్లలో సందడి చేయనున్నాయట.

తేమే ప్రధానం!.. చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా, నవయవ్వనంగా కనిపించాలంటే తేమ స్థాయులు తగ్గకుండా చూసుకోవాలి. ఇందుకు తీసుకునే ఆహారమే కాదు.. కొన్ని రకాల పదార్థాలతో తయారుచేసిన క్రీముల్నీ రోజూ రాసుకోవాలి. వయసు పెరిగినా వృద్ధాప్య ఛాయలు దరిచేరకుండా యవ్వనంగా మెరిసిపోవాలనుకుంటోన్న ఈతరం మహిళలు.. ఇకపై తమ అందం కోసం ఇలాంటి క్రీముల వాడకం మరింతగా పెంచే ఆస్కారం ఉందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా సెరమైడ్, హైఅల్యురోనిక్ ఆమ్లం.. వంటి పదార్థాలు చర్మంలో తేమను ఎక్కువసేపు నిలిపి ఉంచుతాయ! అందుకే వీటితో తయారుచేసిన క్రీములు, సీరమ్స్కు ఈ ఏడాది ఆదరణ పెరగనున్నట్లు చెబుతున్నారు. ఇక సున్నితమైన చర్మతత్వం ఉన్న వారు, మొటిమలతో ఇబ్బంది పడుతున్న వారు.. ప్రొబయోటిక్స్ తో తయారుచేసిన సౌందర్యోత్పత్తుల్ని వాడడం వల్ల.. వీటిలోని మంచి బ్యాక్టీరియా చర్మానికి మేలు చేసే అవకాశాలు ఎక్కు వంటున్నారు. అందుకే వీటినీ చాలామంది మహిళలు ఈ ఏడాది తమ బ్యూటీ కిట్లో చేర్చుకోవడానికి ఆసక్తి చూపుతారని చెబుతున్నారు. ◻

## భయమొద్దు.. జాగ్రత్తపడదాం

మచ్చ మనపై చెరగని ముద్ర వేసింది. అందుకే కొత్త వైరస్ దేశంలోకి ప్రవేశించి నప్పుడే చాలా మంది భయపడు తున్నారు. ఈ హెచ్‌ఎంపీవీ వైరస్ వల్ల ప్రమాదం లేదని వైద్యులు చెబుతున్నారు. అయినా దానికి దూరంగా ఉండటమే మేలని కోరుకుంటున్నారా? అయితే ఈ చిట్కాలు పాటిస్తే సరి.



✦ జలుబు, దగ్గు ఉన్నవారికి కాస్త దూరంగా ఉండండి మీకే ఉంటే తుమ్ము, దగ్గు వస్తున్నప్పుడు కర్చీఫ్ లేదా చేతిని అడ్డుపెట్టు కోండి. తరవాత సబ్బు లేదా శానిటైజర్ చేతులను తప్పక శుభ్రం చేసుకోవాలి. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలకు వెళ్లకపోతే మంచిది. పిల్లలని చేతులు శుభ్రం చేసుకోమనండి. తరచూ ముఖం, కళ్ళు, ముక్కు తాకకుండా చూసుకోండి ఆడే కనిపించే బహిరంగ ప్రదేశాల్లో ఏవేవో వస్తువులను తాకుతారు. అలాంటివి చేయొద్దనండి. అలాగే ఇంటి శుభ్రతకే ప్రాధాన్యమివ్వాలి. నేల, తలుపు గడియలు, టేబుల్, పిల్లల బొమ్మలు సహా నిరవధికంగా శుభ్రం చేయాలి. ✦ ఇది పిల్లలు, పెద్దవాళ్లపైనే ఎక్కువగా ప్రభావం చూపుతోంది. కాబట్టి, రోగనిరోధకత పెంచే ఆహారాన్ని ఎక్కువగా ఇవ్వాలి. తాజాకూరగాయలు, పండ్లతోపాటు వేడిగా ఆహారాన్ని అందిస్తే మేలు. జ్వరం, జలుబు, దగ్గు స్థిర కనిపిస్తే వైద్యులను సంప్రదిస్తే సరిపోతుంది. ◻

కరివేపాకు.. కూరలో పడితే నేచురల్ ఫ్లేవర్ వస్తుంది. సాంబారులో వేస్తే.. అదిరిపోతుంది. పొడిగా చేసుకుంటే.. పడిపడి తినేయొచ్చు. ఆయుర్వేదంలోనూ కరివేపాకు విశేషంగా వాడుతుంటారు. ఎన్నో అనారోగ్య సమస్యలకు ఇది చెక్ పెడుతుంది. ఆరోగ్యాన్ని అందించడం మాత్రమే కాదు.. అందాన్ని రెట్టింపు చేయడంలోనూ కరివేపాకు ఎంతో సాయపడుతుంది. కరివేపాకులోని యాంటి ఆక్సిడెంట్లు, యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఫంగల్ లక్షణాలు.. మచ్చల్లేని, కాంతిమంతమైన చర్మాన్ని అందిస్తాయి. మెరుస్తున్న చర్మం సొంతం కావాలంటే.. కరివేపాకు ఫేస్‌ప్యాక్స్ ట్రై చేయొచ్చు.

## దీంతో అందం, ఆరోగ్యం..



కరివేపాకులను నీటిలో ఉడకబెట్టి.. చల్లారాక మిక్సీలో వేసి పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమానికి ఒక టేబుల్ స్పూన్ తేనె కలిపి.. ముఖం, మెడ, చేతులపై రాసుకోవాలి. 15 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే.. ముఖంపై మచ్చలు, మొటిమలు తగ్గుతాయి.కరివేపాకు నీటితోనూ ముఖ సౌందర్యాన్ని మెరుగు పరుచుకోవచ్చు. కొన్ని కరివేపాకులను నీటిలో ఉడక బెట్టాలి. చల్లారాక.. ఆ నీటితో తరచూ ముఖాన్ని కడుక్కుంటే.. ఫేస్ రోజంతా ఫ్రెష్‌గా ఉంటుంది. ఈ నీటిని టోనర్‌గానూ ఉపయోగించవచ్చు. కరివేపాకును ఉడకబెట్టి.. పేస్ట్‌లా చేసుకోవాలి. అందులో రెండుమూడు చుక్కల నిమ్మరసం వేసి ఫేస్‌ప్యాక్‌లా వేసుకోవాలి. బాగా ఆరిపోయిన తర్వాత కడిగేసుకుంటే.. చర్మం నిగారిస్తుంది. వారానికి రెండుసార్లు ఇలా చేస్తే.. ముఖవర్చస్సు పెరుగుతుంది. జుట్టు రాలడం తగ్గాలన్నా.. వెంట్రుకలు ఒత్తుగా పెరగాలన్నా కరివేపాకును ఆశ్రయించాల్సిందే! ఇందులోని ఔషధ గుణాలు.. జుట్టు సంరక్షణలో కీలకంగా పనిచేస్తాయి. కరివేపాకును ఎండబెట్టి, పొడిచేసి.. మామూలు కొబ్బరినూనెలో కలుపుకోవాలి. ఈ నూనెను వారానికి రెండుసార్లు కుదుళ్లకు బాగా పట్టిస్తే.. జుట్టు సమస్యలు దూరం అవుతాయి. ◻

# సఖ్యభక్తి



దేవుడిచ్చిన వరం స్నేహం. కాలం గడిచేకొద్దీ గాఢత పెరుగు తుంది. మన బలహీనతలను గుర్తుచేసి, వాటికి లొంగకుండా నిలబెడుతుంది. పెను సమస్యలను చిన్నవిగా మార్చే శక్తి దానికుంది. కష్టసుఖాల్లో వెన్నంటి నడిపిస్తుంది. మనలో మంచిని ప్రశంసలతో పెంచుతూ, చెడును విమర్శలతో అరికడుతుంది. దుర్యోధన, కర్ణుల స్నేహం అవసరార్థంగా ప్రారంభమైంది. అర్జునుడికి పోటీగా కర్ణుణ్ణి చేరదీశాడు దుర్యోధనుడు. విజయం సాధిస్తాడని చివరి వరకూ ధీమాగా ఉన్నాడు. దుర్యోధనుడు చెడు దోవలో నడుస్తున్నాడని తెలిసి.. స్నేహధర్మానికి కట్టుబడి ప్రాణత్యాగం చేశాడు కర్ణుడు. పాండవులతో సఖ్యంగా ఉండమని కన్నతల్లి కుంతి ఎంత నచ్చ జెప్పబోయినా వినలేదు. రామాయణంలో రామ, సుగ్రీవుల స్నేహం పవిత్రమైంది. సుగ్రీవుడి అర్ధాంగిని అపహరించి, ధర్మం చేస్తున్న వాలిని చంపి సుగ్రీవుణ్ణి రాజును చేశాడు. అంజనేయుడి ద్వారా సీత జాడ తెలియజేసి స్నేహధర్మం పాటించాడు సుగ్రీవుడు. ధర్మానికి మరో రూపమైన రాముడు స్నేహాన్ని పాటించి ఆదర్శమూర్తిగా నిలిచాడు. కృష్ణార్జునుల మధ్య స్నేహంతో కూడిన భక్తి ఉంది. భగవంతుడికి భక్తుడు స్నేహితుడి వంటివాడే భక్తుడు దేవుణ్ణి ఆర్తిగా మిత్రుణ్ణి పిలిచినట్లు పిలుస్తాడు. తన బాధలు, ఆనందాలు.. ప్రతి దేవుడికి స్నేహితుడిలా చెబుతాడు. కోపం వచ్చినా, కోరికలు తీరకపోయినా.. దూషిస్తూ కూడా భగవంతుడికి మొరపెట్టు కుంటాడు. ఆనందాన్ని పారవశ్యంతో వ్యక్తం చేస్తే సఖ్యభక్తి అంటారు. నవవిధ భక్తి మార్గాల్లో ఇదొకటి, అన్నమయ్య, రామదాసుల కీర్తనల్లో భగవంతుడితో స్నేహమాధుర్యం కనిపిస్తుంది. భక్తుడు భగవంతుని ఆర్చుకునే సమయంలో భక్తిలో రమించడంలోనూ అదే భావం కనిపిస్తుంది. అలా సఖ్యభక్తితో తనలో ఉన్న ఆత్మస్వరూపం గుర్తిస్తాడు భక్తుడు. తుదకు ఆత్మసాక్షాత్కారం పొంది ఆయనను చేరతాడు. ◻

ఆధ్యాత్మికం

# మధు మేహంతో జాగ్రత్త..



ప్రపంచంలో వేగంగా విస్తరిస్తున్న వ్యాధుల్లో.. మధు మేహం ముందు వరుసలో ఉన్నది. వయసు, లింగభేదం లేకుండా ఈ వ్యాధి అందర్నీ ఇబ్బంది పెడుతున్నది. అయితే.. గర్భిణుల్లో షుగర్ వ్యాధి చాపకింద నీరులా వ్యాపిస్తున్నదని ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జెస్టేషనల్ డయాబెటిస్.. తల్లితోపాటు బిడ్డకూ హాని కలిగిస్తుందని హెచ్చరిస్తున్నారు. తగు జాగ్రత్తలు తీసు కుంటే.. ఆరోగ్యవంతమైన, పండంటి బిడ్డలకు జన్మనివ్వొచ్చని చెబుతున్నారు. సాధారణ మహిళలతో పోలిస్తే.. గర్భిణుల్లో ఇన్సులిన్‌కు ప్రతికూల హార్మోన్లు (కార్టిసోల్), మాయకు సంబంధించిన హార్మోన్లు ఎక్కువగా విడుదల అవుతా యట. ఫలితంగా ఇన్సులిన్ సామర్థం తగ్గి.. రక్తంలో గ్లూకోజ్ స్థాయులు పెరుగుతాయట. దీనిని నిర్లక్ష్యం చేస్తే.. తల్లికి ఇబ్బంది కలగడంతోపాటు పిండం ఎదుగుదల మీదా ప్రభా వం చూపుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. డయాబెటిస్ ముదిరితే.. పిండం అవయవాల తయారీ మందగిస్తుందనీ, పుట్టిన తర్వాత గుండె, ఊపిరి తిత్తుల జబ్బులు వచ్చే ప్రమాదం ఉంటుందనీ చెబుతున్నారు. దీనినుంచి బయట పడాలంటే.. జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని, ఆహారం విషయంలో నియమాలు పాటించాలని సూచిస్తున్నారు. ఎప్పటికప్పుడు రక్తంలో గ్లూకోజ్ మోతాదును పరీక్షించుకుంటూ.. వైద్యుల సలహామేరకు మందులు వాడాలని అంటున్నారు. ◻

ఆట

# 10 బంతుల్లోనే ఖేల్ ఖతం

## అండర్ 19 మహిళల టి20 వరల్డ్ కప్‌లో.. సమోవా మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా సంచలనం

**ఢిల్లీ:** అండర్ 19 మహిళల టీ20 ప్రపంచ కప్-2025లో సంచలనం నమోదైంది. దక్షిణాఫ్రికా జట్టు 10 అంటే 10 బంతుల్లోనే మ్యాచ్ ముగించేసింది. ఇన్నింగ్స్ బ్రేక్‌కు వెళ్లొచ్చేలోగా ఖేల్ ఖతమైంది. గ్రూప్ సిలో భాగంగా సమోవా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సమోవా 9.1 ఓవర్లలో 16 పరుగులకే కుప్పకూలింది. సమోవా ఇన్నింగ్స్‌లో ఏకంగా ఐదుగురు డకౌట్లు కాగా, నాలుగు ఒకట్లు (1), రెండు మూడులు (3 పరుగులు) నమోదయ్యాయి. ఎక్స్‌ట్రాల రూపంలో వచ్చిన 6 పరుగులే సమోవా తరఫున అత్యధిక స్కోర్గా ఉంది. సమోవా బ్యాటర్లు చేసిన పరుగుల కంటే సఫారీ బౌలర్లు తీసిన వికెట్లే అంకెల్లో టాప్‌గా ఉన్నాయి. ఎన్‌తబిసెంగ్ నిని 3 వికెట్లు, ఫేకొలింగ్, కేలా రేనెకె, శేషిని నాయుడు తలో 2 వికెట్లు తీశారు. అనంతరం దక్షిణాఫ్రికా ఓపెనర్లు



ఇద్దరే పలువురు ప్రేక్షకులు బ్రేక్‌కు వెళ్లొచ్చే లోగా 10 బంతుల్లో 17 పరుగులు చేసి 10 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందించారు. ఓపెనర్లు సిమోన్ లారెన్స్ (6 పరుగులు, నాటౌట్), జెమ్మా బోతా (6 పరుగులు, నాటౌట్) 1.4 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించారు.

# స్వియాటెక్ జోరు..



ఢిల్లీ: ఆస్ట్రేలియా ఓపెన్‌లో పోలండ్ భామ ఇగా స్వియాటెక్ జోరు కొనసాగిస్తోంది. ప్రత్యర్థికి ఒక్క సెట్ కాదు కదా కనీసం ఒక్క గేమ్ కూడా గెలవనీయకుండా ఆడుతున్న ఆమె ప్రిక్వార్టర్స్‌లోనూ అదే దూకుడును ప్రదర్శించింది. మెల్‌బోర్న్‌లో జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో రెండో సీడ్ స్వియాటెక్ 6-0, 6-1తో జర్మనీకి చెందిన ఎవా లిస్‌ని మట్టి కరిపించింది. 59 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించిన ఈ పోలండ్ ప్లేయర్, వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ వరుస సెట్లలో ఇరుకున పెట్టి ప్రత్యర్థిని చిత్తు చేసి మ్యాచ్‌లను సొంతం చేసుకోవడం విశేషం. గత రెండు మ్యాచ్‌లలోనూ ఆమె రదుకాను, స్రమ్కోవాలపైనా 6-0 తేడాతో సెట్‌లను గెలుచుకున్న విషయం విదితమే. మరో మ్యాచ్‌లో కజకిస్థాన్‌కు చెందిన ఆరో సీడ్ ఎలీనా రిబాకినా 3-6, 6-1, 3-6తో యూఎస్‌కు చెందిన మాడిసన్ చేతిలో ఓడింది. ఇక స్వితోలినా, నవ్రో క్వార్టర్స్ చేరారు. కాగా, పురుషుల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్ సిన్నర్ క్వార్టర్స్ చేరాడు. నాలుగో రౌండ్‌లో ఈ ఇటలీ కుర్రాడు 6-3, 3-6, 6-3, 6-2తో డెన్మార్క్‌కు చెందిన హోల్గర్ రూణెతో పోరాడి గెలిచాడు. సుమారు మూడున్నర గంటల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో రెండో గేమ్ గెలిచినప్పటికీ రూణె ఆ జోరు కొనసాగించక చతికిలపడ్డాడు. 8వ సీడ్ అలెక్స్ డి మినార్, బెన్ షెల్టన్, లొరెంజొ సొనెగొ క్వార్టర్స్‌కు అర్హత సాధించారు.

# ఆసిస్‌దే మహిళల టి20 సిరీస్

## ఇంగ్లండ్‌పై 57 పరుగుల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** మహిళల యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా తిరిగి సొంతం చేసుకుంది. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఇంగ్లంతో జరిగిన తొలి మ్యాచ్‌లో ఆసిస్ 57 పరుగుల తేడాతో గెలుపొం దింది. ఈ గెలుపుతో ఆసీస్ మరో రెండు టీ20లు, ఓ టెస్ట్ మ్యాచ్ మిగిలి ఉండగానే 8-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. టీ20లోనూ ఆసీస్ విజయం సాధించింది. తద్వారా ఒక్కో గెలుపునకు రెండు పాయింట్లు చొప్పున ఆస్ట్రేలియా ఖాతాలో 8 పాయింట్లు చేరాయి. ఈ సిరీస్ లో ఇంకా రెండు టీ20లు, ఓ టెస్ట్ మ్యాచ్ మిగిలి ఉన్నాయి. ఈ మ్యాచ్‌లన్నీ గెలిచినా ఇంగ్లండ్ కనీసం సిరీస్‌ను సమం కూడా చేసుకోలేదు. తదుపరి మ్యాచ్‌లన్నీ గెలిస్తే ఇంగ్లండ్ ఖాతాలో 6 పాయింట్లు మాత్రమే ఉంటాయి. ఇక తొలి టీ20 విషయానికొస్తే తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 198 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ బెత్ మూనీ (51 బంతుల్లో 75 పరుగులు, 11 ఫోర్లు) మెరుపు అర్ధ సెంచరీతో సత్తా చాటింది. మరో ఓపెనర్ జార్జియా వాల్ (21), ఫోబ్ లిచ్ఫీల్డ్ (25), కెప్టెన్ తహిల మెక్గ్రాత్ (26) ఓ



మోస్తరు స్కోర్లు చేశారు. స్టార్ ప్లేయర్ ఎల్లిస్ పెర్రీ (7), అన్నాబెల్ సదర్ల్యాండ్ (3) తక్కువ స్కోర్లకే పెవిలియన్‌కు చేరగా, గ్రేస్ హ్యారిస్ 8 బంతుల్లో 14, జార్జియా వేర్హామ్ 10 బంతుల్లో 11 (నాటౌట్) పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో సోఫీ ఎక్లెస్టోన్, లారెన్ బెల్ తలో 2 వికెట్లు పడగొట్టగా, ఫ్రేయా కెంప్, చార్లీ డీన్ చెరో వికెట్ దక్కించుకున్నారు. 199 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్, ఆసీస్ బౌలర్లు మూకుమ్మడిగా దాడిచేయడంతో 16 ఓవర్లలో 141 పరు గులకే టపా కట్టేసింది.

ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో సోఫీ డంక్లీ (59) ఒక్కరే హాఫ్ సెంచరీతో రాణించగా, మిగతా వారంతాదా రుణంగా విఫలమయ్యారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ లో ఏకంగా నలుగురు డకౌట్లయ్యారు. నాట్ సీవ ర్ బ్రంట్ (20), కెప్టెన్ హీథర్ నైట్ (18), ఆమీజోన్స్ (12), సోఫీఎక్లెస్టోన్ (13), ఫ్రేయా కెంప్ (11 నాటౌట్) రెండంకెల స్కోర్లు చేశారు. ఆసీస్ బౌలర్లలో జార్జియా వేర్హామ్ 3 వికెట్లు పడగొట్ట గా, అలానా కింగ్ 2, మెగాన్ షట్, కిమ్ గార్త్, సదర్ల్యాండ్, తహిల మెక్గ్రాత్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. ఈ సిరీస్‌లో రెండో టీ20 ఈ నెల 23న కాన్‌బెర్రాలో జరుగనుంది.



# ముగ్గురు స్టార్లు ఔట్

## ఇంగ్లండ్‌తో తొలి టి20 మ్యాచ్.. లిస్టులో షాకింగ్ ప్లేయర్

**ఢిల్లీ:** ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు సిద్ధమైంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో ఈ నెల 22 నుంచి బరిలోకి దిగనుంది. ఈ క్రమంలో తొలి టీ20 ఐ ప్లేయింగ్ 11 నుంచి ముగ్గురు ఆటగాళ్లు తప్పుకోనున్నారు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా వంటి ఆటగాళ్ల ఆడటం ఖాయం. అయితే, జట్టులో చోటు దక్కించుకోలేని కొందరు ఆటగాళ్లు ఉన్నారు. ఇటు వంటి పరిస్థితిలో, ఈ ఆటగాళ్లు నిరాశను ఎదుర్కోవలసి ఉంటుంది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్ లో కనిపించని ముగ్గురు ఆటగాళ్లలో రవి బిష్ణోయ్, ధృవ్ జురెల్, హర్షిత్ రాణా ఉన్నారు. ఇంగ్లండ్‌తో జరిగే తొలి టీ20 మ్యాచ్‌లో రవి బిష్ణోయ్ ఆడడం కూడా కష్టమే. అక్షర్ పటేల్‌ను జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమించారు. కాబట్టి, అతను ఆడటం ఖాయం. రెండో స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తికి చోటు దక్కవచ్చు. దక్షి ణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో అతను చాలా బాగా బౌలింగ్ చేసి ఫామ్‌లో ఉండడమే ఇందుకు కారణం. ఇటువంటి పరిస్థితిలో, అతనికి ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు కల్పించవచ్చు. రవి బిష్ణోయ్‌ను బెంచ్‌కే పరిమితం కావచ్చు. అలాగే టీ20 సిరీస్‌కి భారత జట్టులో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్ కూడా ఎంపికయ్యాడు. అయితే, తొలి టీ20 మ్యాచ్‌లో ఆడలేకపోవచ్చు.

సంజూ శాంసన్ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆడటం ఖాయం. అతను వికెట్ కీపింగ్ బాధ్యతను కూడా నిర్వహించ గలడు. భారత్‌లో రింకు సింగ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ వంటి ఆటగాళ్లు కూడా ఉన్నారు. అందుకే ధృవ్ జురెల్ ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. ఇటువంటి పరిస్థితిలో అతను మొదటి టీ20 నుంచి తొలగించబడవచ్చు. ఇక ఇంగ్లండ్‌తో జరిగే ఈ సిరీస్‌కి భారత జట్టులో ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఎంపికయ్యాడు. అతను ఆడటం కష్టంగా ఉంది. అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ షమీ కూడా జట్టులోకి ఎంపిక కావడమే ఇందుకు కారణం. ఈ ఆటగాళ్లు కూడా ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాల్సి ఉంది. ఇటువంటి పరిస్థితిలో, హర్షిత్ రాణా ప్లేయింగ్ ఎలెవన్ నుంచి సిట్ అవుట్ చేయాల్సి ఉంటుంది. తొలి టీ20లో ఆడడం అతనికి కష్టమే. ఈ ముగ్గురూ బెంచ్‌కే పరిమితం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# భారత్ రెండో విజయం

## మలేసియాపై 10 వికెట్ల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** ఐసీసీ అండర్ 19 మహిళల టీ20 ప్రపంచ కప్-2025లో భారత్ రెండో విజయం సాధించింది. మలేషియాతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 10 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మలేషియాను భారత బౌలర్లు 14.3 ఓవర్లలో 31 పరుగులకే కుప్పకూల్చారు. భారత స్పిన్నర్ వైష్ణవి శర్మ హ్యాట్రిక్ సహా 5 వికెట్లతో (4-1-5-5) చెలరేగింది. మరో స్పిన్నర్ ఆయుషి శుక్లా (3.3-1-8-3) 3 వికెట్లు తీసింది. వీజే జోషిత్ (2-1-5-1) 1 వికెట్ పడగొట్టింది. మలేసియా ఇన్నింగ్స్‌లో ఒక్కరు కూడా రెండంకెల స్కోర్ చేయలేకపోయారు. ఎక్స్‌ట్రాల రూపంలో లభించిన 11 పరుగులే ఆ జట్టు తరఫున అత్యధికం. 4గురు బ్యాటర్లు డకౌట్ కాగా, ఇద్దరు 5 పరుగులు, ఇద్దరు 3 పరుగులు, ఒకరు 2 పరుగులు, ఇద్దరు ఒక్క పరుగు చేశారు. అనంతరం అతి స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత్ కేవలం 17 బంతుల్లోనే ఆట ముగించేసింది. ఓపెనర్లు గొంగడి త్రిష, జి కమలిని కళ్లు మూసి తెరిచేలోగా ఖేల్ ఖతం చేశారు. త్రిష పూనకాలు



వచ్చినట్లు ఊగిపోయి 12 బంతుల్లో 5 బౌండరీల సాయంతో 27 పరుగులు చేసింది. కమలిని 5 బంతుల్లో బౌండరీ సాయంతో 4 పరుగులు చేసింది.

ఈ గెలుపుతో భారత్ గ్రూప్ ఏలో తిరుగులేని రన్ రేట్‌తో (+9.148) పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి ఎగబాకింది. గ్రూప్ ఏలో భారత్ సహా శ్రీలంక (2 మ్యాచ్‌ల్లో 2 విజయాలతో రెండో స్థానం), వెస్టిండీస్ (2 మ్యాచ్‌ల్లో 2 పరాజయాలతో మూడో స్థానం), మలేషియా (2 మ్యాచ్‌ల్లో 2 పరాజయాలతో నాలుగో స్థానం) జట్లు ఉన్నాయి కాగా, భారత్ తమ తొలి గ్రూప్ మ్యాచ్‌లో వెస్టిండీస్ తిరుగులేని విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లోనూ భారత బౌలర్లు చెలరేగి వెస్టిండీస్‌ను 44 పరుగులకే కుప్పకూల్చారు. అనంతరం టీమిండియా వికెట్ మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. ప్రత్య ప్ర ర్థినిర్దేశించిన 45 పరుగులలక్ష్యాన్ని భారత్ 4.2 ఓవర్లలనేఛేదించింది. గొంగడిత్రిష 4 పరుగులకేఔటైనా.. కమలిని (16 నాటౌట్), సనికా ఛల్కే (18 నాటౌట్) భారత్నుగెలుపు తీరాలు దాటించారు. అంతకుముందు భారత బౌలర్లు పరుణిక సిసోడియా (2.2073), ఆయూషి శుక్లా (416 2), వీజేజోషిత్ (2052) విజృంభించడంతో వెస్టిం డీస్ 44 పరుగులకే ఆలౌటైంది.

# రూ.7 లక్షల కోట్లు హాంఫట్!

**ముంబై, జనవరి 21:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పొరుగు దేశాలైన మెక్సికో, కెనడా దేశాలపై ట్రేడ్ టారిఫ్‌లు విధిస్తామని ప్రకటించడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీనికి తోడు రిలయన్స్ ఇండస్ట్రీస్, జొమాటో వంటి బ్లూచిప్ షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ ఓ దశలో 1300 పాయింట్ల మేర నష్టపోగా, నిఫ్టీ సైతం 23వేల స్థాయిని కోల్పోయింది. ఆఖర్లో సూచీలు కాస్త కోలుకున్నాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.7 లక్షల కోట్ల మేర క్షీణించి రూ.424 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 77,261.72 పాయింట్ల వద్ద స్వల్ప లాభాలలో చూసింది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 75,641.87 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి పాయింట్ల 1235 పాయింట్ల నష్టంతో 75,838.36 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 320 పాయింట్ల నష్టంతో 23,024.65 వద్ద స్థిరపడిం ది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.58గా ఉంది. అల్ట్రా టెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఐటీసీ, హిందు స్థాన్ యూనిలీవర్ షేర్లు మిన హాయించబడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నా లజీస్, ఐటీసీ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. జొమాటో, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 79 డాలర్లు ట్రేడవగా, బంగారం ఔన్సు 2732.20 డాలర్ల వద్ద కొనసాగింది. అమెరికా అధ్యక్షురాలు పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పొరుగు దేశాలైన కెనడా, మెక్సికోపై 25 శాతం సుంకాలు విధిస్తారు. భారత్ సహా ఇతర దేశాలపైనా సుంకాలు విధిగా గతంలో వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారోనన్న ఆందోళనలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బ తీశాయి.



త్రైమాసిక ఫలితాలతో నిరాశ పరిచిన జొమాటో ఓ దశలో 11 శాతం మేర నష్టపోయింది. దీనికి తోడు అధిక వెయిటేజీ కలిగి స్టాక్స్ అయిన ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్, హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్, ఎస్బీఐ వంటి షేర్లలో అమ్మకాలతో సూచీలు భారీగా పతనమయ్యాయి. అమెరికాలో డాలరు, బాండ్ ఈల్డ్స్ పెరుగుతుండడంతో దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. జనవరి నెలలోనే దాదాపు రూ.50వేల కోట్ల మేర అమ్మకాలు జరిపారు. మార్కెట్ల పతనానికి ఇదీ ఓ కారణంగా నిలిచింది.

# జొమాటో, స్విగ్గీ షేర్ల పతనం


**ముంబై, జనవరి 21:** ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లు అయిన జొమాటో, స్విగ్గీ షేర్లు మంగళరవారం భారీగా పతనమయ్యాయి. ఫలితాల నేపథ్యం లో జొమాటో షేర్లు అమ్మకాలు ఒత్తిడి ఎదుర్కోగా, దాని ప్రభావం అటు స్విగ్గీపైనా పడింది. దీంతో రెండు కంపెనీల షేర్లు మంగళవారం నష్టాల్లో ట్రేడయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి గానూ జొమాటో ఏకీకృత నికర లాభం రూ.59 కోట్లుగా పేర్కొంది. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే లాభం 57.2 శాతం నష్టపోయింది. తన క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ బ్లింకిట్ త్వరితగతిన పూర్తి చేసేందుకు, దూకుడుగా స్టోర్ల విస్తరణ చేపట్టడంతో లాభం తగ్గిందని జొమాటో వివరణ ఇచ్చింది. స్టోర్ విస్తరణ కోసం పెట్టుబడుల్ని వేగవంతం చేయడంవల్ల సమీప కాలంలో నష్టాలు నమోదు కావచ్చని తెలిపింది. ఫలితాల అనంతరం బ్రోకరేజీ సంస్థలు అంచనాలను తగ్గించాయి. దీంతో కంపెనీ షేర్లు 11శాతం మేర కుంగాయి. క్విక్ కామర్స్ విభాగంలో పోటీ పెరుగుతున్న వేళ, బలహీన త్రైమాసిక ఫలితాలను ప్రకటించడం కూడా షేర్లలో అమ్మకాల




ఒత్తిడికి కారణమైంది. స్విగ్గీ షేర్లు కూడా ట్రేడింగ్ సెషన్‌లో 10 శాతానికిపైగా కుంగాయి. గత నాలుగు ట్రేడింగ్ సెషన్లలో లాభాల్లో ట్రేడయిన షేర్లు మంగళవారం భారీగా పతనమయ్యాయి. గతేడాది స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయిన తర్వాత ఒక్క రోజులోనే షేర్లు పెద్ద ఎత్తున పతనమయ్యాయి. జొమాటో త్రైమాసిక ఫలితాలు బలహీనంగా నమోదవడం కూడా స్విగ్గీషేర్లపై ప్రభావం చూపింది. దీంతో షేర్లు 8 వారాల కనిష్టమైన రూ.427కు చేరింది.

# ప్రపంచ బిలియనీర్ల సంపద రూ.1275 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, జనవరి 21:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ల సంపద పెరుగుదల వేగంగా పెరుగుతూనేఉంది. గతయేడాదితో పోలిస్తే మూడు రెట్లు పెరిగింది. 1990నుంచి పేదల సంఖ్య మాత్రం తగ్గలేదు. అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతున్న ఆర్థిక అస మానతలపై దృష్టిని ఆకర్షించే ఈ సమాచారం ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ తాజా నివేదికలో పేర్కొంది. ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు సంపన్నులపై అధిక పన్నులు విధించాలని కూడా ఈ నివేదిక లో పేర్కొంది. నివేదిక శీర్షిక టేకర్స్, నాట్ మేకర్స్ ప్రపం చంలోని చాలా మంది సంపన్నులు కష్టపడి సంపాదించినది కాదని, గుత్తాధిపత్యం, క్రోనీ కనెక్షన్‌ల ద్వారా కోట్లాది రూపాయల ను కూడబెట్టుకున్నారని సూచిస్తుంది. ఒక్క 2024న సంవత్సరంలోనే కుబేరుల సంపద 2లక్షల కోట్ల డాలర్లు పెరిగినట్లు పేర్కొంది. మొత్తంగా ప్రపం చంలోని కుబేరుల సంపద 15 లక్షల కోట్ల డాలర్లు ఉన్నట్లు తెలిపింది. ఆసియా ఖండంలో బిలియనీర్ల సంపద 299 బిలియన్‌డాలర్లు అంటే రూ.25.42 లక్షల కోట్లకు చేరినట్లు టేకర్స్ నాట్ మేకర్స్ రిపోర్టు వెల్లడిం చింది. వచ్చే దశాబ్ద కాలం లో కనీసం అయిదు గురు లక్షల కోట్లుగా అవతరించ వచ్చని అంచనా వేసింది. 2024లో కొత్తగా 204 మంది బిలియనీర్లుగా మారారని, అందులో 41 మంది ఆసియా నుంచే ఉన్నట్లు నివేదిక పేర్కొంది. 2023లో నార్త్ వరల్డ్‌కు సౌత్ వరల్డ్ నుంచి గంటకు 30 మిలియన్ డాలర్ల సంపద వెళ్లినట్లు తెలిపింది. 60శాతం మంది బిలియనీర్ల సంపద వారసత్వం, గుత్తాధి పత్యం ద్వారానే వచ్చినట్లు వెల్లడించింది.



20-39 యేళ్లలో వెయ్యి మందికిపైగా బిలియనీర్లు రూ.442 లక్షల కోట్ల సంపద తమ వారసులకు అందించవచ్చని తెలిపింది. ప్రపంచబ్యాంకు డేటానుఉటంకిస్తూ ఆక్స్‌ఫామ్, 1990 నుంచి రోజుకు 6.85 డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్న పేదల సంఖ్యలో గణనీయమైన మార్పు లేదని పేర్కొంది. 2023లో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి గ్లోబల్‌నార్త్ దేశాలలో నివసి స్తున్న ప్రపంచంలోని అత్యంతసంపన్నులైన ఒకశాతంమంది ప్రపం చ ఆర్థిక వ్యవస్థ ద్వారా గ్లోబల్ సౌత్‌లోని పేద, అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి ప్రతి గంటకు రూ.255 కోట్లు తీసుకుంటున్నారని గుర్తుచేశారు.

# భారత్‌లో మొదటి సోలార్ 'ఇవి'

**పుణె, జనవరి 21:** పుణెకు చెందిన వైవ్ మొబిలిటీ భారతదేశపు మొట్టమొదటి సౌరశక్తితో నడిచే ఎలక్ట్రిక్ వాహనం వైవే ఈవాను భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025లో ఆవిష్కరించింది. రూ.3.25 లక్షల ధర కలిగిన వైవే ఈవా సోలార్ టెక్నాలజీతో ఇవి మార్కెట్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకు రానుందని కంపెనీ వర్గాలు తెలిపాయి. వైవే ఈవా పైకప్పుపై సోలార్ ప్యానెల్స్ అమర్చారు. ఇది రోజుకు 10 కిలోమీటర్ల పరిధిని పెంచుతుంది. ఈ ఫీచర్ సాంప్రదాయ ఛార్జింగ్ అవస రాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఈ వాహనం ప్రత్యేకమైన బ్యాటరీ రెంటల్ ప్లాన్‌ను అందిస్తుంది. ఇందుకోసం కిలో మీటరుకు రూ.2 సబ్ స్క్రిప్షన్ ఖర్చు అవుతుంది. ఇది మూడే వేరియంట్లలో లభిస్తుంది. నోవా, స్టెల్లా, వెగా వేరియంట్లు ఉన్నాయి. ఎంచుకున్న బ్యాటరీ ప్యాక్‌ను బట్టి ధరలు రూ.3.25 లక్షల నుంచి రూ.5.99 లక్షల వరకు ఉంటాయి. వైవే ఈవా గరిష్ఠంగా గంటలకు 70 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. కేవలం 5 సెకన్లలో 0 నుంచి 40 కిలోమీటర్ల వేగాన్ని చేరుకుంది. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 250 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని కంపెనీ వెల్లడించింది.



# వాణిజ్యం

# ట్రంప్ రాకతో చైనా స్టాక్ మార్కెట్ల ర్యాలీ

**చైనా, జనవరి 21:** ట్రంప్ తీసుకుంటున్న దూకుడు వాణిజ్య నిర్ణయాలు ఒకపక్క ప్రపంచ మార్కెట్లను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రధానంగా భారతీయ స్టాక్ మార్కెట్లు తీవ్రంగా ప్రభావితం అయ్యాయి. గీతదాటితే ఇండియాపై కూడా సుంకాల విషయంలో తగ్గేదే లే అని ట్రంప్ తేల్చి చెప్పటం వ్యాపార వర్గాలను, ఇన్వెస్టర్లను ఆందోళకు గురిచేస్తోంది. ఈ క్రమంలో భారతీయ బెంచ్ మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు కుప్పకూలటంతో పాటు స్మాల్ అండ్ మిడ్ క్యాప్ సూచీలు కూడా భారీగా నష్టాలను చూస్తున్నాయి. బ్యాంకింగ్, ఐటీ రంగాలకు చెందిన లిస్టెడ్ కంపెనీలు రక్తపాతాన్ని చూస్తు న్నాయి. కానీ.. మరో పక్క చైనాస్టాక్ మార్కెట్లు మాత్రం ట్రంప్ ప్రకటనలతో భారీగా దూసుకుపోతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ మొదటి రోజు నుంచి సుంకాలను పెంచిన తరువాత, చైనీస్ ఆస్తుల్లో ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడి దారులు ఉపశమనం పొందారు. అయితే ప్రపంచ మార్కెట్లు మాత్రం భారీ ఒత్తిడికి లోనవటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ముందుకు సాగుతున్నారు. ఫిబ్రవరి 1, 2025 నాటికి మెక్సికో, కెనడాలపై 25 శాతం చొప్పున సుంకాలు విధిస్తామని తొలిరోజే ట్రంప్ బెదిరించారు. ఈ క్రమంలో తన ప్రత్యర్థిక అయిన చైనాపై తక్షణం ఎలాంటి ప్రకటన చేయకపోవటంతో చైనా స్టాక్ మార్కెట్లు బుల్ జోరును కొనసాగిస్తు న్నాయి. అలాగే చైనాపై అదనపు సుంకాల విషయంలో అడిగిన ప్రశ్నలకు ట్రంప్ సమాధానం చెప్పకుండా దాట వేయటం చూస్తే ఇప్పట్లో చైనాపై ప్రత్యక్ష ప్రభా వం ఉండకపోవచ్చని నిపుణులు అభిప్రాయపడు తున్నారు. ఈ క్రమంలో హాంగ్‌సెంగ్ చైనా ఎంటర్‌ప్రైజెస్ ఇండెక్స్ 1.3శాతం పెరుగుదలను



చూసింది. ఈ పరిణామాలతో ఆసియా మార్కెట్లలో అత్యధికంగా చైనీస్ స్టాక్స్ లాభపడ్డాయి. చాలా కాలంగా ట్రంప్ హిట్ లిస్టులో చైనా కూడా సుంకాల పెంపుకు గురవుతుందనే ఊహాగానాలకు తెరపడటంతో ప్రస్తుతం రిలీఫ్ ర్యాలీ కొనసాగుతోందని నిపుణులు చెబుతున్నారు.

# కేంద్ర బడ్జెట్‌పైనే ఆశలు

**ముంబై, జనవరి 21:** పరిశ్రమలు బాగుంటే అనేకమందికి ఉపాధి కూడా దొరుకుతుంది. ఈనేపథ్యం లో వైద్య పరికరాలు, ఎలక్ట్రానిక్స్, పాదరక్షలకు సంబంధించిన ముడి పదార్థాలపై కస్టమ్స్ సుంకాల ను తగ్గించాలని ఆయారంగాల ప్రముఖులు కోరుతున్నా రు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి ఒకటో తేదీన 2025-26 కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. దీనిలో అందించే మినహాయింపుల కోసం ఎదురు చేస్తూనే.. కొన్నిరాయితీలను ప్రభుత్వం నుంచి పరిశ్రమల యాజమానులు కోరుకుంటున్నారు. ముఖ్యంగా ముడిసరుకులపై కస్టమ్స్ సుంకం తగ్గింపు కోసం ఆయారంగాలు ఎదురుచూస్తున్నా రు. ఎలక్ట్రానిక్స్, ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తులు, ఔషధాలలో వాడే ముడిపదార్థాలపై కొన్నిసుంకాలను తగ్గించాలనే డిమాండ్ వినిపిస్తోంది. తయారీపరంగా తమకు ఈ ప్రోత్సాహం ఇవ్వాలని ఈ పరిశ్రమలు కోరుతున్నాయి. ముఖ్యంగా ముడి సరుకులపై ట్యాక్సులు తగ్గితే తమకు ప్రయోజ నంగా ఉంటాయని చెబుతున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే రేట్ల హేతుబద్ధీకరణ, నిర్వహణ ను సులభతరం చేయడం అనేవి కస్టమ్స్ రంగం నుంచి కీలక మైన డిమాండ్లుగా ఉన్నాయి. వివిధ సంస్థలు తమ ఉత్ప త్తులకు కావాల్సిన ముడి పదార్థాలను దిగుమతి చేసు కుంటాయి. ఈ సమయంలో వాటి నుంచి ప్రభుత్వం కొంత పన్ను వసూలు చేస్తుంది. దాన్నే కస్టమ్స్ ట్యాక్స్ అంటా రు. దిగుమతి చేసుకున్న వస్తువుల విలువ, మూలం, వర్గీకరణ ఆధారంగా వీటిని నిర్ణయిస్తారు. ముడిసరుకులపై కస్టమ్స్ సుంకం తగ్గిస్తే ఆయా పరిశ్రమలకు ప్రోత్సాహకంగా ఉంటుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలాగే దేశీయ తయారీకి మద్దతు లభిస్తుందని, మేక్ ఇన్ ఇండియా లక్ష్యాన్ని మరితం ముందుకు తీసుకువెళ్లే అవకాశం కలుగుతుం దన్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.